Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు


Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 71 Issue No : 71 | మంగళవారం Tuesday | ఫిబ్రవరి 10, 2026 10 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

» అమిత్ షా, నిర్మాలా సీతారామన్ సహా పలువురు కేంద్ర మంత్రులను కలవనున్న సీఎం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సాయంత్రం 7 గంటలకు ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా నేడు ఐదుగురు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు కలవనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతారు.


⏭ వివరాలు 2లో..



## చీ..చీ..ఇవేమి రాజకీయాలు..?

### శ్రీవారిని కూడా చెండాలం చేస్తున్నారా..చేయబోతున్నారా.. చేసేసేరా....!

- శ్రీనివాసుడి ప్రతిష్ఠ దిగజార్చుతున్నారా..దిగజార్చేసారా..ఇంకా దిగజార్చబోతున్నారా..
- ఏడుకొండల వాడికే ఎన్ని ఆగచాట్లు వచ్చేనే.. » కల్తీ నెయ్యి కథకు ముగింపు లేదా ..
- రాజకీయాలు కోసం కారుకూతలేల » తిరుమల లడ్డు పై ఇన్ని తప్పుడు పనులు చేయాలా..
- చేసిన వారు..చేయించిన వారు అంతా మీరేగా.. » ఎవరు సుద్దాపూస... మరెవరూ పనికిరాని వారు..
- జెండాలు వేరు అజెండాలు అంతా అటు ఇటే గా.. » ఆ పార్టీ వారు ఈ పార్టీలో పెద్ద పదవుల్లో ఉన్నారుగా..
- పార్టీలు మారినంత మాత్రాన చేసిన పాపాలు పోతాయా.. » లోపం మీదా మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజలదా..
- ప్రజల మెప్పుకోసం ఇన్ని తప్పుడు పనులు చేయాలా... » శృతిమించిన పైశాచికత్వంతో పాడు కూతలు కూయడం...
- కూతలు కూసారని కొంపలు తగలబెట్టడం.. » కల్తీ మాటలు, కల్తీ పనులకు కులాల కుంపట్లు తేవడం
- కారు కూతలు కూయడం ,కొంపలు తగలబెట్టమని ఏ కులం చెప్పింది
- ఓట్ల కోసం కులాల కుంపట్లు.. » అధికారం కోసం దేవుడినే బజారు కీడ్చడం..
- అయితే బలుపు మాటలు లేదంటే బ్ కులపు మాటలు.. » ఎవడు నేర్పాడు రా అయ్యా ఈ నీచ రాజకీయాలు..
- ఉచ్ఛము నీచము లేని ఉత్తుత్తి ఊక దంపుడు ఉపన్యాసాలేల..
- అధికారం శాశ్వితం అన్నది కాదుగా.. » ప్రజామార్పు రాకపోతే ప్రజాస్వామ్యానికి పరాకాష్ట తప్పదా..
- ఓ నీతి నేతల్లారా మీ అవినీతికి అంతమే లేదా.. » ఏడుకొండల వాడా ఏమిటయ్యా ఈ కర్మ





(రామమోహన్ రెడ్డి)

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ
జీవచ్ఛవాన్ని మారదు లోకం మారదు
కాలం దేవుడు దిగిరానీ ఎవ్వరు
ఏమైపోనీ మారదు లోకం మారదు కాలం
గాలివాటు గమనానికి కాలిబాట దేనికి
గొర్రెదాటు మందకి నీ జ్ఞానబోధ దేనికి ఏ చరిత్ర
నేర్చుకుంది పచ్చని పాఠం ఏ క్షణాన మార్చుకుంది చిచ్చుల మార్గం రామబాణమార్పిందా
రావణ కాష్టం కృష్ణ గీత ఆపిందా నిత్య కురుక్షేత్రం నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని మారదు లోకం మారదు కాలం పాతరాతి గుహలు
పాలరాతి గృహాలైన అడవి నీతి మారిందా ఎన్ని యుగాలైనా వేట అదే వేటు అదే నాటి కథే
అంతా నట్టడవులు నడివీధికి నడిచొస్తే వింతా బలవంతులె బ్రతకాలనే సూక్తి మరవకుండ
శతాబ్దాలు చదవలేద ఈ అరణ్య కాండ నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని మారదు లోకం మారదు కాలం
దేవుడు దిగిరానీ ఎవ్వరు ఏమైపోనీ మారదు లోకం మారదు కాలం"

2 - పేజీలో..



## ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

» వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు


ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా సోడమ్ మండలం అమ్మగారిపల్లి, పుట్టవారిపల్లి గ్రామాల్లో గుర్తించిన ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా (పక్షి ఫ్లూ) కేసులపై ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

- మిగతా 2లో..

## కాలం చెల్లిన చట్టాలను మార్చుకుందాం

- ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా పాలన
- అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి
- సంక్షేమంతోనే అసమానతలు తగ్గుతాయి
- గత ప్రభుత్వంలో హెలీప్యాడ్ కోసం భూమి ఇవ్వలేదని 22ఏలో పెట్టేశారు
- ప్రపంచంతో పోటీ పడాలంటే... ప్రపంచస్థాయి ప్రమాణాలు ఉండాల్సిందే
- టెక్నాలజీతో అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రణాళికలు
- సమిష్టి కృషితో లాభాల బాటలో విశాఖ స్టీల్ ప్లాంట్
- మంత్రుల, కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు







ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందినట్టుగా భావించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని... వాటిని నిబద్ధత తో క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుందన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదవ బ్లాకులో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది.

2 - పేజీలో..

## లోక్‌సభ స్పీకర్‌కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ..!

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు ప్రతిపక్షాలు యత్నిస్తున్నాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఇండియా బ్లాక్ ఈ అంశంపై చర్చించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రవేశపెట్టిన ధన్యవాద తీర్మానంపై చర్చ సమయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని స్పీకర్ మాట్లాడేందుకు అనుమతించకపోవడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. బడ్జెట్ సెషన్ మొదటి వారంలో స్పీకర్ ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపిలను సస్పెండ్ చేసిన సంగతి



తెలిసిందే. వారిలో ఏడుగురు కాంగ్రెస్ ఎంపిలు ఉన్నారు. ఇండియా-భారత్ వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. కానీ స్పీకర్ సభను వాయిదా వేస్తూ చర్చను దాటవేస్తున్నారు.

## అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు.. అయినా జైలుకే!

- సీఎంపై వ్యాఖ్యల కేసులో అంబటి రాంబాబుకు బెయిల్
- విడుదలవుతున్న సమయంలోనే మరో కేసు తెరపైకి
- పోలీసులతో దురుసు ప్రవర్తన కేసులో 14 రోజుల రిమాండ్
- ఈ నెల 22 వరకు అంబటికి జ్యుడీషియల్ కస్టడీ
- తిరిగి రాజమహేంద్రవరం జైలుకే అంబటి



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఒక కేసులో ఊరట లభించినా, ఆయన జైలు నుంచి ఇప్పట్లో విడుదలయ్యే అవకాశం కనిపించడం లేదు. సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కేసులో గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టు ఇవాళ ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వస్తారని అంతా భావించారు.

2 - పేజీలో..

## ప్రతి రూపాయి ప్రజలకే చెందాలి



### రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులున్నా అధిగమించి ముందుకు వెళ్తున్నాం

» నిర్ణయాల అమలు, పనుల పూర్తి విషయంలో అలసత్వం వద్దు
» క్షేత్ర స్థాయిలో ఇంకా కొన్ని లోపాలు కనిపిస్తున్నాయి » ఉదాసీనత వీడండి..
పారదర్శకతే మా విధానం » ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : 'కూటమి ప్రభుత్వం ప్రజలకు పారదర్శకమైన పాలన, అభివృద్ధి, సంక్షేమం అందించేందుకు నిబద్ధతతో పని చేస్తోంది.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అనుభవం మార్గదర్శకాలుగా ముందుకు వెళ్తున్నాం. దీనికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాల్సిన అవసరం ఉంద'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. నాలుగు గోడల మధ్య మంత్రులు, ఉన్నతాధికారులు తీసుకునే ప్రజోపయోగ నిర్ణయాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అర్థవంతంగా అందాలంటే అంతా సమష్టిగా పనిచేయాలని సూచించారు. సోమవారం సచివాలయంలో మంత్రులు, శాఖల కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజీపడటం లేదు. కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు చేసే ప్రతి రూపాయి విలువైనదే. పెట్టే ఖర్చు, దానివల్ల అందే ప్రయోజనం ప్రజలకు ఉపయోగపడేలా క్షేత్రస్థాయి సిబ్బంది పని చేయాలి.

- మిగతా 2లో..

ప్రజాభూమి


# సంపాదకీయం

## తిరుమలలో సొంత డెయిరీపై ఆలోచించాలి !



తిరుమల పవిత్రతను కాపాడేందుకు తీసుకునే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుంది. ఎందుకంటే దాదపు ఏడాదిన్నరగా తిరుమల లడ్డూ కల్తీ చుట్టూనే రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో సిట్ దర్యాప్తు సాగుతోంది. ప్రత్యేక విచారణలు చేపట్టారు. మరో ఏకసభ్య కమిటీ వేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇక తిరుమల పవిత్రత దెబ్బతినకుండా, రాజకీయాలకు తావు లేకుండా కఠిన చర్యలకు అసవరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దృష్టి పెడితే మంచిది. తిరుమలలో తీసుకునే నిర్ణయాలను ఇప్పుడు ఎవ్వరూ ప్రశ్నించరు. భక్తులకు వసతి పెంచడం, సౌకర్యాలు పెంచడం, శీఘ్రగతిన దర్శనాలు కల్పించడంలో ప్రధాన నిర్ణయాలు జరగాలి. తిరుమలలో సామాన్యులకు సత్వర దర్శనం అన్నది కలగా మారింది. విఐపిల తాకిడి పెరుగుతోంది. స్వామిని దర్శించుకున్న వారే ఇంకా దర్శించుకుంటున్నారు. అలాగే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం జరగాల్సి ఉంది. లడ్డూలను తాటాకు బుట్టల్లో సరఫరా చేస్తామని గతంలో ప్రకటించినా అమల్లోకి రాలేదు. మంచినీటి సమస్యలు రాకుండా చూడాలి. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటుపై ఆలోచన చేయడం లేదు. ఇకపోతే తెలంగాణ నేతల సిఫార్సులపై వివక్ష ఇంకా కొనసాగుతోంది. ఈ వివక్ష తొలగిపోవాలి. తెలంగాణ నేతలను చిన్నచూపు చూడడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాంతా ప్రజలను అవమానపరుస్తోంది. తిరుమల కొండల్లో పచ్చదనం పెంచాల్సి ఉంది. అడువుల్లో సామాజిక వనాలు పెరగాలి. ఇవన్నీ వదిలేసి ఇంకా కల్తీ నెయ్యి వ్యవహారంతో టిడిపి కూటమి ఒకవైపు, వైకాపా నేతలు మరో వైపు అన్నట్లుగా విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం సరికాదు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో సాగుతున్న రాజకీయ ఘటనలు దిగజారుతున్న రాజకీయ విలువలకు పరాకాష్టగా మారాయి. తిరుపతి లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు జోక్యంతో సిబిఐ ఏర్పాటు చేసిన సిట్ నివేదిక బహిరంగ పరచకుండానే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ స్వంత వ్యాఖ్యానాలతో రాజకీయంగా లబ్ది పొందే చర్యలకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కొవ్వు అంటూ అధికార కూటమి చేసిన ప్రచారానికి ప్రాయశ్చితంగా యజ్ఞాలు, యాగాలు, పూజలకు వైసిపి నాయకులు తెరతీసారు. దీనికి పోటీగా లడ్డు కల్తీ చేసిన వైసిపి నేతలంటూ అనేక జిల్లాల్లో పేరు, ఊరు లేని బ్యానర్లు వెలిశాయి. పరస్పర విమర్శలతో మొదలై, హద్దులు దాటిన వ్యక్తిగత విమర్శలకు చేరి, దాడులకు, గృహ దహనాల వరకు ఆ వివాదం విస్తరించింది. తిరుపతి లడ్డు కోట్ల మంది ప్రజల విశ్వాసంతో ముడిపడిన సున్నితమైన అంశం. తమ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రసాదం పవిత్రంగా వుండాలని కోరుకుంటారు. అలాంటి లడ్డూలో ఆవు కొవ్వు, ఇతర జంతువుల కొవ్వుల లాంటివి కలిశాయని ముఖ్యమంత్రి చెప్పడంతో తక్షణం నిజానిజాలు తేల్చి దోషులకు శిక్ష వేసివుంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూ మతానికి అపచారం జరిగిందంటూ కనకదుర్గమ్మ గుడి మెట్లు కడిగారు. ఇలా కాకుండా నిజాలు నిగ్గుతేల్చి దోషులను కోర్టు ముందు నిలబెట్టి ఉంటే బాగుండేది. అన్నింటికి మించి తిరుమల శ్రీవారు కోట్లకు పడగలెత్తారు. ఆయనకు వందలాది గోవులు కూడా ఉన్నాయి. నిజానికి చిత్తశుద్ది ఉంటే గోశాలలను విస్తరించి, సొంత డెయిరీ ఏర్పాటు చేసివుంటే పేచీ వచ్చేది కాదు. గోశాలలను పెంచి, డెయిరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్యా కొంత తీరుతుంది. నెయ్యి కల్తీ సమస్య ఉత్పన్నం కాదు. కల్తీ తీవ్రమైన ఆరోపణ కాబట్టి సంబంధిత అధికార సంస్థల ద్వారా నేరాన్ని నిరూపించి నిందితులకు శిక్షపడేలా చేయడం ప్రభుత్వ బాధ్యత. అందుకోసం నియమించిన సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. నివేదికలో ఏముందో ప్రకటించకుండానే మరో కమిటీ వేయడంలో అర్థం లేదు. నిజానికి కల్తీ నెయ్యి వ్యవహారం తిరుమల ప్రతిష్టను దెబ్బ తీసేందుకు జరిగిన కుట్ర అనడంలో సందేహం లేదు. హిందూ మతంపై దాడి అని అనడంలోనూ సందేహం లేదు. గతంలో జరిగిన రామతీర్థం, అంతర్వేది, దుర్గ గుడి విగ్రహాల విధ్వంసం, రథాలు కాలిపోవడం లాంటి విషయాలను ప్రస్తావించి ఇదంతా హిందూ మతాన్ని దెబ్బతీసి నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్ర అని పవన్ కళ్యాణ్ ఇప్పటికే ఆరోపించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల చర్యలు అంతిమంగా తమ రాజకీయ పబ్బం గడుపుకునేలా తయారయ్యాయి. ఈ సమస్యలనే ఇక ఇంతటితో ముగించాలి. తిరుమల శ్రీవారికి అవసరమైన ఆవునెయ్యిని

పొందేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. తిరుమలలో డెయిరీ ఏర్పాటు చేస్తే మరీమంచిది. శాశ్వతంగా సమస్యకు పరిష్కారం దక్కగలదు. వేలకోట్లు వృథా చేసే బదులు శ్రీవారికి అవసరమైన నెయ్యి, పాలు, వెన్న, మీగడలను పొందేందుకు ఇదే సరైన సమయం. డబ్బులకు కొదవ లేదు. గోవులకు కొదవ లేదు. చంద్రబాబు హెరిటేజ్ నడిపిన అనుభవంతో తిరులమ శ్రీవారి కోసం ఓ మంచి డెయినీ ఏర్పాటు చేస్తే మంచిది. సుగంధ ద్రవ్యాలను కూడా కొండపై పండించే అవకాశలను పరిశీలించాలి. పూదోటలను విస్తరించాలి. ఆ దిశగా కూటమి నేతలు ఆలోచనలు చేయాలి. సమర్థులైన అధికారులు, బోర్డు ఛైర్మన్, సభ్యులు, ఉన్నప్పడే ఇది సాధ్యం అవుతుంది. రాజకీయ తాబేదార్లకు బోర్డును అప్పగించినంతకాలం ఇది ఇది సాధ్యం కాదు. ఇకపోతే తిరుమల కల్తీ వ్యవహారాన్ని కోర్టుల తుది తీర్పుకు వదిలేయాలి. అప్పటి వరకు రాజకీయ విమర్శలకు దిగకపోవడం మంచిది.

# చీ..చీ..ఇవేమి రాజకీయాలు...?

మొదటి పేజీ తరువాయి

అని సిరివెన్నెల సీతారామశాస్త్రి నాడు ఎందుకు ఇంత చక్కని పాటని ఆలపించారో తెలిస్తే నేటి ప్రజలు విలపించకతప్పదు మరి.కేవలము రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప ఇంకొకటి ఎక్కడ ఉందని ప్రశ్నించే గొంతు లేక పోవడమే నేటి ఈ ప్రజలు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పక తప్పడం లేదు.అధికారం శాశ్వితమైనది కాదని తెలిసి కూడా తామే ప్రజలనే పాలించే శాశ్విత ప్రభువులమన్న అనాలోచిత నిర్ణయాలతో నిస్సిగ్గుగా నీతి లేని పనులు చేస్తున్నారు నేటి రాజకీయ నేతలు. ప్రజలు ప్రజాస్వామ్యమని చెప్పుకోవడానికి తప్ప ప్రజా ప్రయోజనాల కోసం ఈ పాలించే ప్రభువులు అది ఏ పార్టీ అయిన సరే ఫలానా పని చేశామని చెప్పుకోవడానికి బదులు పనికిమాలిన పనులు చేసారని వీరంటే మీరే చేసారని వారంటూ పూటకో కొత్త పుంతలు తొక్కుతూ పూటగడుపు గోవడం పరిపాటిగా మార్చుకుంటున్నారు. ఇక్కడ ప్రధానంగా చర్చకు దారితీస్తున్న పరిస్థితులు గమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏడుకొండల పై వెలసిన శ్రీనివాసుడంటే ప్రపంచంలో ఉన్న హిందువులకే కాక విదేశీయులు సైతం ఎంతో పరమ పవిత్రంగా ఆరాధిస్తారు. కొన్ని వందల కోట్ల మంది భక్తాదులుశ్రీవారి దర్శన భాగ్యం కోసం స్వామి ప్రసాదాల కోసం ఎంతో ఆతృతతో ఏసురుచుస్తూ ఉంటారు.శ్రీవారికి మొక్కులు కూడా కోట్ల విలువైన ధన వస్తు కనక రూపేణా చెల్లించడం సర్వసాధారణం.అంతటి పవిత్రత ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం సన్నిధిలో కూడా ఈ సభ్య సమాజం క్షమించని పాపాలు చేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఏడుకొండలెందుకు రెండు కొండలు చాలు అన్నట్లు ఆనాటి వ్యవహారం ఈనాటి సంఘటన తో కలిపి అధికార పక్షం ఆరోపణలు చేస్తుండగా అందుకు ప్రతీకారంగా అలా చేసింది మీరంటే మీరే నంటూ ప్రత్యారాపోణ లు గుప్పిస్తున్నారు ప్రతిపక్ష పార్టీలు. అయితే ఈ ఆరోపణలు ప్రత్యారో పణలు శృతిమించి దాడి ఎదురు దాడికి ఇరు పార్టీలు అవలంభిస్తున్న విధానాలు అల్లర్లు ఆందోళనలు అంతకు మించి చేస్తున్న అఘాయిత్యాలు చూస్తుంటే ఈ రాష్ట్రం ఏటువెళ్తుందో నన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అట్టడుగు ప్రజలు. అలా చేస్తున్న నేపథ్యంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని సీబీఐ ఆధ్వర్యంలో ని సిట్ అధికారులు నివేదికను నెల్లూరు ఏసీబీ కోర్టు కు సమర్పించడం జరిగింది.కోర్టు కు సమర్పించిన నివేదిక అన్నది అత్యంత రహస్యం అయినప్పటికీ ఇరు రాజకీయ పార్టీల నాయకులు చేస్తున్న అకృత్యాలు చూస్తుంటే తూ..వీరేమి రాజకీయ నాయకులురా అయ్యా అన్న ఆవేదన వెళ్ళబుచ్చు తున్నారు అలనాటి రాజకీయ కురువృద్ధులు. కుర్చీల కోసం కాట్లాడు కుంటూ చివరికి ఏడుకొండల వాడిని కూడా ఎగతాళి చేసే విదంగా బజారు పాలు చేస్తున్నారన్న చర్చ అన్ని ప్రాంతాల్లో నడుస్తుంది. ఇక్కడ ప్రధానంగా ఆలోచన చేయాల్సిన విషయం ఏమిటంటే అధికార ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న రాజకీయ వికృత క్రీడల్లో అధికారులు బలిపీఠం పై కూర్చుంటున్నారు. నాయకుల పీఠం కోసం ఐఏఎస్ లు ఐపీఎస్ లు బలిపశువులు గా మారి పోతున్నారన్నది అక్షర సత్యం గా పరిగనించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్పష్టమవుతోంది. అలా ఎందుకు అనాల్సి వస్తుందయా అంటే ఎస్ గత ప్రభుత్వం లో టిటిడి ఈవో గా అనిల్ సింఘాల్ ఈ ప్రభుత్వం మళ్ళీ నియమించింది. నేడు అర్ధరాత్రి ఆకస్మికంగా బదిలీ వేటు వేసింది. ఇక ఆనాటి ప్రభుత్వం లో కొనుగోలు కమిటీ లో ఉన్న ఇరువురు నేతలు వారి అజెండా కోసం జెండాలు మార్చగానే పెద్ద పెద్ద హోదాలు కల్పించారు.ఇటువంటి నేపథ్యంలో ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడన్న చందాన గుడిని గుడిలో ఉన్న లింగాన్ని సైతం దోచుకోవడానికి ఏమాత్రమూ వెనుకాడని అత్యంత దుర్మార్గపు వ్యవస్థ మన హిందూ ఆలయాల్లో పనిచేసే ఉద్యోగులు ఉండటమన్నది జగమెరిగిన సత్యం. దేవాదాయ ధర్మాదాయ శాఖా అంటేనే అంతులేని అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందనేది నిత్య సత్యమై వెలుగొందుతూ ఉంది.దానికి తోడు రాజకీయం అంటే దిగజారి పోయిన నేటి పరిస్థితుల్లో ఎవరు ఎవరిని నిందించాలన్న ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. ఇలాంటి దౌర్భాగ్యపు పరిస్థితుల నుంచి ఇప్పటికయిన శ్రీవారిని మరింత రోడ్డున పడేసే పనికి స్వస్తి పలికి మంచి సంస్కరణల వైపు అడుగులు వేసి అణగారిన ప్రజల జీవన ప్రమాణాలకోసం అభివృద్ధి ప్రణాళికలు వేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.


# ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

NIHSAD, భోపాల్ ప్రయోగశాల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా భారత ప్రభుత్వ పశుసంవర్ధక ఒ డెయిరీయింగ్ శాఖ (DAHD) ద్వారా ఫిబ్రవరి 8న వ్యాధి నిర్ధారణ జరిగినట్లు ఆయన వెల్లడించారు. నిర్ధారణ వెలువడిన వెంటనే ప్రభావిత ప్రాంతాల్లో రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ (RRTs) ను మోహరించి, నిర్ణీత ప్రామాణిక కార్యాచరణ విధానాల (SOPs) ప్రకారం కట్టుదిట్టమైన కల్లింగ్ (తొలగింపు) చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రక్రియ జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో పశుసంవర్ధక, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో సమర్థవంతంగా కొనసాగుతున్నట్లు స్పష్టం చేశారు. వ్యాధి మరింత వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రభావిత ప్రాంతాల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లో కూడా పర్యవేక్షణను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. చిత్తూరు జిల్లా కర్వేటినగరం మండలంలో పక్షుల అకస్మాత్తు మరణాల సమాచారం మేరకు క్షేత్రస్థాయిలో పశువైద్య బృందాలు పరిశీలనలు నిర్వహించి, నమూనాలను పరీక్షల కోసం చీ×నూూణ, భోపాల్‌కు పంపినట్లు చెప్పారు. సంబంధిత రైతులకు అవసరమైన బయోసెక్యూరిటీ, ముందస్తు జాగ్రత్త చర్యలపై స్పష్టమైన



సూచనలు అందించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఆదివారం రెండు పొలాలలో కల్లింగ్ ప్రక్రియ పూర్తయిందని మంత్రి తెలిపారు. ఈ రెండు ప్రాంతాల్లో భారత ప్రభుత్వం ద్వారా వ్యాధి నిర్ధారణ జరిగినట్లు వెల్లడించారు. సోడమ్ మండలం నుంచి ఒకటి, కర్వేటినగరం మండలం నుంచి మరో ఒకటి చొప్పున మొత్తం రెండు అదనపు నమూనాలను పరీక్షల కోసం NIHSAD, భోపాల్ ప్రయోగశాలకు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయా నమూనాల పరీక్షా ఫలితాల కోసం అధికారులు వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు ఆదివారం కర్వేటినగరం ప్రాంతంలోని పొలాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, సిబ్బందికి మరియు రైతులకు వ్యాధి నియంత్రణకు సంబంధించి పాటించాల్సిన ప్రోటోకాల్‌లు, బయోసెక్యూరిటీ చర్యలపై స్పష్టమైన మార్గనిర్దేశం చేశారని మంత్రి తెలిపారు.

ప్రజలు ఎలాంటి భయం లేదా అపోహలకు లోనవ్వాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా అనేది పక్షులకు మాత్రమే సంబంధించిన వ్యాధి అని, సరైన విధంగా వండిన కోడి మాంసం మరియు గుడ్ల వినియోగం పూర్తిగా సురక్షితమని స్పష్టం చేశారు. ప్రభుత్వం అవసరమైన అన్ని నివారణ, నియంత్రణ చర్యలను పటిష్టంగా అమలు చేస్తోందని తెలిపారు. కోడి పెంపకదారులు బయోసెక్యూరిటీ చర్యలను కఠినంగా పాటించాలని, పక్షుల్లో ఏవైనా అసాధారణ మరణాలు గమనించిన వెంటనే సమీప పశువైద్య అధికారులకు తక్షణమే సమాచారం అందించాలని మంత్రి సూచించారు. వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించేందుకు కోడి పెంపకదారులు, సాధారణ ప్రజలు పశుసంవర్ధక శాఖకు పూర్తి సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు.



## ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌లతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు, వివిధ పథకాలు, కార్యక్రమాలకు నిధుల కేటాయింపుపై కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి చర్చిస్తారు. భేటీల అనంతరం సాయంత్రం 5 గంటలకు అమరావతికి తిరుగుప్రయాణం కానున్నారు..

## అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు.. అయినా జైలుకే!

అయితే, ఆయన బెయిల్‌పై విడుదలవుతున్న సమయంలోనే పట్టాభిపురం పోలీసులు మరో కేసులో రంగప్రవేశం చేశారు. గతంలో పోలీసులతో దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై నమోదైన కేసులో పీటీ వారెంట్‌పై అంబటిని స్పెషల్ జ్యుడీషియల్ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం, ఆయనకు 14 రోజుల పాటు అంటే ఈ నెల 22 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సీఎంపై వ్యాఖ్యల కేసులో ఈ నెల 1న అరెస్టయిన అంబటి, అప్పటి నుంచి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఒక కేసులో బెయిల్ వచ్చినా, మరో కేసులో రిమాండ్ పడటంతో పోలీసులు ఆయన్ను తిరిగి రాజమహేంద్రవరం జైలుకు తరలించారు. కాగా, అంబటి రాంబాబుపై రాష్ట్రవ్యాప్తంగా సుమారు 36 కేసులు నమోదైనట్లు సమాచారం.



# ప్రతి రూపాయి ప్రజలకే చెందాలి

ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి.



**రూ.వేల కోట్ల పనులను మొదలుపెట్టాం**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కల్పన మీద దృష్టిపెట్టాం. దీనిలో భాగంగా మొదటి విడత పల్లె పండుగ కార్యక్రమం కింద రూ.2,500 కోట్లు, పల్లె పండుగ 2.0 కింద రూ.5,700 కోట్లు ఖర్చు చేశాం. గిరిజన ప్రాంతాల్లో సౌకర్యాలను మెరుగుపర్చే కార్యక్రమం 'అడవి తల్లి బాట' పథకం కింద రూ.1005 కోట్లను వెచ్చించాం. దీంతోపాటు సాస్కీ నిధులు రూ.2,123 వేల కోట్లతో నియోజక వర్గాల్లో ప్రాధాన్యతను బట్టి పనులు చేస్తున్నాం. మొత్తంగా రూ.11,328 కోట్లతో చేస్తున్న పనులను నిత్యం పర్యవేక్షిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ.28 వేల కోట్ల పనులకు అనుమతులు లభిస్తే, దానిలో రూ.10 వేల కోట్ల పనులను ప్రారంభించాం. ఇక అటవీ శాఖ పరిధిలో రూ.200 కోట్లతో నగరవనాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇంకా అనేక పనులను పారదర్శకంగా క్రమపద్ధతిలో, ప్రాధాన్యతలను అనసరించి చేస్తున్నాం. అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులతో పనులను క్రమపద్ధతిలో చేస్తున్నాం. మొదలుపెట్టిన పనులను ఓ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి. నిర్దేశిత సమయంలో పనులను పూర్తి చేయడం అవసరం. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలు, పనుల పూర్తి విషయంలో క్షేత్రస్థాయిలో కొన్ని ఇబ్బందులు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. కొన్ని ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రభుత్వం అప్పగించిన పనిని నిబద్ధతతో నిజాయతీగా పూర్తి చేయండి. ప్రభుత్వ నిర్ణయాల అమలు, పనులు జరుగుతున్న తీరు విషయంలో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తే కొన్ని లోపాలు కనిపిస్తున్నాయి. దీనిని అధిగమించాలి. ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బందికి పనుల పూర్తి విషయంలో దిశానిర్దేశం చేయాలి. నిర్ణయాలను అమలు చేసే బృహత్తర బాధ్యతలు క్షేత్రస్థాయి సిబ్బంది మీదనే ఉన్నాయి. దాన్ని సరైన రీతితో నిర్వర్తించండి. ప్రభుత్వం మీకు తగిన విధంగా సహకరిస్తుంది" అన్నారు.

# కాలం చెల్లిన చట్టాలను మార్చుకుందాం

ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలపై చర్చించారు.

2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఇక రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగంపై సమావేశంలో ప్రస్తావించారు. నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూయర్ విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను నెల వారీగా సమీక్షించుకోవాలి, క్షేత్రస్థాయిలో పనుల్ని బేరీజు వేసుకోవాలి. ప్రతీ నెలా 2 సార్లు కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ ద్వారా ప్రాజెక్టులకు ఆమోదం ఇస్తున్నాం. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇంఛార్జ్ మంత్రులు కూడా అదే వేగంతో పనులు జరిగేలా చూడాలి. గత 19 నెలల్లో ఏపీలో చేపట్టిన కార్యక్రమాలు, టెక్నాలజీ సహా ఏఐ అప్లికేషన్ల వినియోగం ఎలా జరుగుతుందో అంచనా వేసుకోవాలి. ప్రతీ మూడు నెలలకోసారి ప్రభుత్వ ప్రగతి... పనుల పురోగతిపై బేరీజు వేస్తున్నాం. ఇలా ఎప్పటికప్పుడు బేరీజు వేసుకోవడంతో నిర్దేశించుకున్న లక్ష్యాలను ఏమేరకు చేరుకున్నామన్నదానిపై స్పష్టతతో ఉంటున్నాం. గడచిన 19 నెలల్లో అగాధం, అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం. వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టగలిగాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్ల తల్లుల ఖాతాల్లో వేశాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మొబిలిటి పెరిగింది... 4.29 కోట్ల మేర ఉచిత ప్రయాణాలు ఇప్పటి వరకూ జరిగాయి. ప్రస్తుతం ఉన్న బస్సులతోనే ఆక్యుపెన్సీ పెరిగింది. అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 6,310 కోట్ల ఆర్థిక సహకారం అందించాం. రాయలసీమలో హార్టి కల్చర్ హబ్, కోస్తాలో ఆక్వా కల్చర్ పెంచేలా చర్యలు చేపట్టాం. రైతు ఆత్మహత్యలనేవి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం... ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే... వాటిని అధ్యయనం చేసి రైతులను ఆదుకుంటున్నాం. దీపం 2.0 ద్వారా 4 విడతల్లో 3.64 కోట్ల గ్యాస్ సిలెండర్లు ఇప్పటి వరకూ ఇచ్చాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా రూ.58 వేల కోట్ల మేర ఆర్థిక చేయూత అందించాం. సంక్షేమ పథకాలు అవసరమా...? అనే చర్చ సరికాదు... పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు అవసరమే"అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

**వివాదాలు సృష్టించారు...22ఏలో పెట్టేశారు**

"రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి అన్నార్తుల ఆకలి తీరుస్తున్నాం. పేదవాడికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం రద్దు చేసింది. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా డ్రైవర్లకు మేలు చేస్తున్నాం. రూ.1,100 కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా రైతులను ఆదుకుంటున్నాం. ధాన్యం కొనుగోళ్లకు కూడా రూ.10 వేల కోట్ల మేర 48 గంటల్లోనే చెల్లింపులు చేశాం. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఇస్తున్నాం. తాడేపల్లి ప్యాలెస్ వద్ద హెలిపాడ్ కోసం ఓ ప్రైవేటు భూమిని అక్రమంగా 22 ఏలో పెట్టేశారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఈ తరహాలో అధికారం దుర్వినియోగం చేశారు. ఇది ఒక్క తాడేపల్లిలోనే కాదు రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో చోటు చేసుకుంది. భూవివాదాలు లేకుండా... పకడ్బందీగా సర్వే ప్రక్రియ చేపడుతున్నాం. క్యూఆర్ కోడ్ సహా ఇతర భద్రతా ఫీచర్లతో పాస్ పుస్తకాలను అందిస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టులకు ఇప్పటి వరకూ రూ.24 వేల కోట్లు ఖర్చు చేశాం. క్వాంటం వ్యాలీకి ఇటీవలే శంకుస్థాపన చేసి అమరావతిని క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంగా మారుస్తున్నాం. విశాఖలో గూగుల్‌తో పాటు ఇతర సంస్థలు కూడా డేటా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాయి. మొత్తం 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లు రాబోతున్నాయి. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీకి కూడా కార్యాచరణ మొదలైంది. విద్యుత్ రంగంలో ట్రూ అప్ నుంచి ట్రూడౌన్ చేసే పరిస్థితికి వచ్చాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేశాం. 5757 మంది కానిస్టేబుళ్ల నియామకం కూడా పూర్తి చేశాం... వారి స్టైఫండ్ రూ.4500 నుంచి రూ రూ.12,500కు పెంచాం. మార్చిలోగా రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను క్లియర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**రూ.4వేల కోట్లతో రహదారులు కళ కళ**

"రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేశాం..మరో రూ.3 వేల కోట్లు ఖర్చు చేసి రోడ్లను నిర్మిస్తున్నాం. పల్లె పండుగ ద్వారా రూ.4 వేల కోట్లు ఖర్చు పెట్టి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. జీ రామ్ జీ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు పెడుతున్నాం. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. జల్ జీవన్ మిషన్ పథకాన్ని గతంలో అస్తవ్యస్తం చేశారు. దాన్ని సరిదిద్ది రూ.25 వేల కోట్లతో ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు ఇస్తాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతున్నాం, స్కూల్ కిట్లు పంపిణీ చేశాం. ఈసారి 9.88 గ్రోత్ రేట్ సాధించాం. త్వరలోనే డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలి. తలసరి ఆదాయం పెరిగేలా నిర్దుష్టమైన ప్రమాణాలను పెట్టుకున్నాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ కేర్ నిర్వహించాలని నిర్ణయించాం. యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రూ.440 కోట్లతో కట్టిన డయాఫ్రమ్ వాల్ ను గత పాలకులు ధ్వంసం చేశారు. ఇప్పుడు అదనంగా రూ.1000 కోట్ల మేర దాని నిర్మాణానికి ఖర్చు అవుతోంది. అమరావతి రాజధానిని శ్మశానమని, ఎడారని అన్నారు. వచ్చే మూడేళ్లలో మోస్ట్ లివబుల్ సిటిగా మారుస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారం అందించటంతో విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో పడింది. అంతా టీమ్ స్పిరిట్ తో పని చేయాలి. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఇచ్చే విధంగా ముందుకు వెళ్లాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు పాలనలో రావాలని అందరినీ కోరుతున్నాను. అవుట్ డేటెడ్, అవసరం లేని చట్టాలను సమీక్షించుకుని ముందుకు వెళ్దాం. మెరుగైన ఫలితాలు సాధించడానికి లక్ష్యాలు నిర్దేశించుకుని అంతా కలిసి పని చేద్దాం. 2026-27లో అనుకున్న లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ ఉండాలి."

**ఉదాసీనత వీడి పని చేయాలి : ఉప ముఖ్యమంత్రి**

రాష్ట్రాభివృద్ధి కోసం నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేస్తున్న పథకాలపై సమీక్షించుకుంటున్నట్టు చెప్పారు. పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా పెద్ద ఎత్తున కోట్లాది రూపాయల విలువైన పనులు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. ఇవన్నీ ప్రజలకు అందుబాటులోకి రావాలని... ఈ సేవలన్నీ ప్రజలకు చేరేలా అధికారులు పని చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. నగర వనాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అటవీశాఖ ద్వారా చేపడుతున్నామని వెల్లడించారు. తక్కువ ఆర్థిక వనరులతోనే రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రప్రభుత్వానికి పూర్తిగా సహకారం అందిస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఉదాసీనత లేకుండా పని చేయాలని... దీనిని అధిగమించేలా మన కార్యాచరణ ఉండాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ గ్యాప్స్ సవరించుకుని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో అమలు అవుతున్న కార్యక్రమాల్ని పర్యవేక్షించాలని డిప్యూటీ సీఎం కోరారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
మంగళవారం, ఫిబ్రవరి 10, 2026



# సజావుగా ఏపీపీఎస్సీ పరీక్షలు- అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా సమగ్ర ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీ ఎస్సీ).. నాలుగు నోటిఫికేషన్లకు సంబంధించి నిర్వహిస్తున్న పరీక్షలు సజావుగా జరుగుతున్నాయ ని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.సోమవారం కలెక్టర్ లక్ష్మీశ .. నగరంలోని సీవీఆర్ బాలికల నగరపా లక సంస్థ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. అభ్యర్థులు ప్రశాంత వాతావ రణంలో పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లా డు తూ అటవీ, ఎండోమెంట్ శాఖలకు సంబం ధించి వివిధ ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తోందని, ఇవి ఈ నెల 13వ తేదీ వరకు జరుగుతాయన్నారు. విజయవాడ, పరి సర ప్రాంతాల్లోని 15 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయని.. సీటింగ్ అరేంజ్‌మెంట్, ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా ఇలా వివిధ అంశాల్లో ఎక్కడా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. లైజనింగ్, చీఫ్ సూప రింటెండెంట్లతో పాటు సమన్వయ శాఖల అధికారులు సమష్టి కృషితో పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు ఆదేశాలిచ్చామని, ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నా మని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, పూర్తి భద్రత మధ్య పరీక్షలు రాసేలా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.




# రాజధాని పనులకు గ్రీన్ ఛానల్‌లో గ్రావెల్!

**- సరఫరాకు ఎక్కడా అడ్డంకులు లేకుండా కృషి**
**- సింగిల్ విండో కింద ఎన్‌వోసీలు, లీజు దరఖాస్తుల పరిష్కారం**
**- సమస్యలు ఏవైనా ఉంటే తక్షణ పరిష్కారానికి కృషిచేస్తున్నాం**
**- ముఖ్యమంత్రికి వివరించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:న
వ్య రాజధాని అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో అత్యాధునిక, పర్యావరణ హిత మౌలిక వసతుల పనులకు అవసరమైన గ్రావెల్‌ను గ్రీన్ ఛానల్ ద్వారా సరఫరాకు సమన్వయ శాఖల అధికారులతో కలిసి కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారికి వివరించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల మూడో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు కలెక్టర్ లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబుతో కలిసి కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి వర్చువల్‌గా హాజరయ్యారు. సదస్సులో జరిగిన చర్చ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ గౌరవ ముఖ్యమంత్రికి గ్రావెల్, మెటీరియల్ సరఫరాకు ఎక్కడా ఎలాంటి అడ్డంకులు లేకుండా జిల్లాలో తీసుకుంటున్న చర్యలను వివరించారు.

రహదారులు, ఇతర నిర్మాణ పనులకు అవసరమైన గ్రావెల్ వంటి వాటికి కొరత లేకుండా చూస్తున్నామని.. ఇటీవల జిల్లాస్థాయి ప్రత్యేక కమిటీ సమావేశం కూడా నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత లీజులను సమీక్షించుకుంటూ కొత్తవాటి క్వారీ లీజుల దరఖాస్తులను వీలైనంత త్వరగా సింగిల్ విండో ద్వారా పరిష్కరించేందుకు చొరవ చూపుతున్నట్లు తెలిపారు. మైన్స్, అటవీ, పర్యావరణ శాఖ అధికారులతో కూడిన బృందాలు జాయింట్ ఇన్‌స్పెక్షన్ ప్రక్రియను చేపడుతున్నాయని వివరించారు. ప్రభుత్వ విధానాలు, చట్టాలు, పర్యావరణ నిబంధనలను పూర్తిగా పాటిస్తూ గ్రావెల్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తామని, ఈ అంశాన్ని జిల్లా స్థాయిలో అత్యంత ముఖ్యమైన కార్యాచరణగా పరిగణించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

## రైజ్‌తో గ్రామీణ మహిళలకు మార్గనిర్దేశం

**- స్వయం ఉపాధికి స్పష్టమైన మార్గం చూపుతున్న రైజ్ కేంద్రం**
**- శిక్షణ నుంచి మార్కెటింగ్ వరకు సమగ్ర సహకారం**
**- సత్ఫలితాలిస్తున్న జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ నేతృత్వంలోని కార్యక్రమాలు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలోని రూరల్ ఇంక్యుబేషన్ స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ సెంటర్ (రైజ్) గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు మార్గదర్శిగా నిలుస్తోంది. స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలనుకునే మహిళలకు సరైన మార్గనిర్దేశంతో పాటు శిక్షణ, మార్కెటింగ్ సహకారం అందిస్తూ వారి ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా మార్చేందుకు రైజ్ కేంద్రం కీలక పాత్ర పోషిస్తోంది.పేపర్ క్రాఫ్ట్ విభాగంలో వినూత్న ఆలోచనలను అమలు చేస్తూ ఆర్థికంగా ఎదుగుతున్న ప్రాసాదంపాడు గ్రామానికి చెందిన ఎం.వరలక్ష్మి సోమవారం రైజ్ కేంద్రంలో 20 మంది ఔత్సాహిక స్వయం సహాయక సంఘ మహిళలకు శిక్షణ అందించారు. ఒకప్పుడు నెలకు రూ.5 వేల ఆదాయం మాత్రమే ఉండేదని, ప్రస్తుతం నెలకు సుమారు రూ.50 వేల టర్నోవర్ సాధిస్తున్నానని ఆమె వివరించారు.

తాను స్వయం ఉపాధితో నిలదొక్కుకోవడమే కాకుండా మరో పది మందికి ఉపాధి కల్పించగల స్థాయికి ఎదిగానన్నారు.ఆసక్తి ఉన్న మహిళలకు శిక్షణ ఇచ్చి ఇంటి నుంచే ఉపాధి పొందే అవకాశాన్ని కల్పించడమే తన లక్ష్యమని వరలక్ష్మి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గారు అందిస్తున్న ప్రోత్సాహం, మార్గనిర్దేశం వల్లే తన వ్యాపారం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. మహిళలు కష్టపడటంతో పాటు ఆసక్తి, నిబద్ధతతో ముందుకు వస్తే వ్యాపార రంగంలోనూ తప్పకుండా రాణించవచ్చని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏ.ఎన్.వి. నాంచారరావు తదితర అధికారులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే హాస్టళ్లలో విద్యార్థులకు అవస్థలు

**- 20 నెలల పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 18 ఘటనలు**
**- అస్వస్థతకు గురై విద్యార్థుల మరణాలు, ఆస్పత్రి పాలవ్వడాలు**
**- చంద్రబాబు క్రూర మనస్తత్వానికి ఈ దారుణాలే నిదర్శనం**
**- పచ్చి అబద్ధాలు, మోసాలతో సాగిన 20 నెలల కూటమి పాలన**
**- ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఏదీ అమలు కాలేదు**
**- కనీసం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందడం లేదు**
**- అయినా సెక్రటరీల సమావేశంలో సీఎం చంద్రబాబు గొప్పలు**
**- మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు**

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి:
కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 20 నెలల కాలంలో సంక్షేమ హాస్టళ్లలో జరిగిన 18 దారుణ ఘటనల్లో పలువురు విద్యార్థులు మరణించగా, వేల మంది విద్యార్థులు అస్వస్థతతో ఆస్పత్రుల పాలయ్యారని ఇవన్నీ విద్యార్థుల పట్ల చంద్రబాబు క్రూర మనస్తత్వానికి నిదర్శనమని వైయస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఏదీ అమలు చేయకుండా పచ్చి అబద్ధాలు, మోసాలతో 20 నెలలుగా చంద్రబాబు పాలన సాగిస్తున్నాడని మండిపడ్డారు. అయినా సెక్రటరీల సమావేశంలో మాత్రం ప్రజల జీవన ప్రమాణాలు పెంచేశానని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని అభిప్రాయపడ్డారు. ఆయన చెప్పేదే నిజమైతే కూటమి ప్రభుత్వం వచ్చాక రెండింతలైన విద్యుత్ చార్జీలు, పెరిగిన బస్ చార్జీలు, ఆకాశాన్నంటిన నిత్యవసర వస్తువుల ధరలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. ఐదేళ్లుగా పోరాడి నాటి సీఎం వైయస్ జగన్ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా కాపాడితే చంద్రబాబు సీఎం అయ్యాక ముక్కలుగా చేసి ప్రైవేటీకరిస్తూ ఉద్యోగులు, కార్మికుల జీవితాలను రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు దమ్ముంటే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని ప్రైవేటీకరించకుండా ప్రధానితో ప్రకటన చేయించాలని డిమాండ్ టీజేఆర్ సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న దారుణాలకు సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించాలన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే"ఎలాంటి బాధ్యత లేని కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా పోలవరం జిల్లా మారేడుపల్లి మండలం దేవరపల్లి గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్‌లో 89 మంది బాలురు అస్వస్థతకు గురయ్యారు.

జూన్ 11, 2024లో చంద్రబాబు సీఎం అయిన నాటి నుంచి రాష్ట్రంలో జరిగిన 18 ఘటనలు విద్యార్థుల పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న క్రూరమైన వైఖరికి నిదర్శనం. ఉడికీ ఉండకని ఇడ్లీ, నిల్వ ఉంచి చెట్నీ తినడం వల్ల 89 మంది ఆస్పత్రి పాలయ్యారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సుధారాణి ఈ దారుణ ఘటనలకు బాధ్యత వహించాలి. తనకు సంబంధం లేని శాఖల్లో వేలపెట్టి హడావుడి ప్రదర్శించే లోకేష్.. తాను ప్రాతినిథ్యం వహించే విద్యాశాఖనే సరిగా నిర్వహించలేకపోతున్నాడు. వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు గోరుముద్ద పేరుతో పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తే, కూటమి ప్రభుత్వం దాన్ని ఘోర ముద్దగా మార్చేసి చిన్నారుల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. వారం రోజులపాటు ఏడు రకాల ఆహారపదార్థాలతో కూడిన మెనూను తయారు చేసి నాణ్యమైన భోజనం అందించడం జరిగింది. గురుకుల సంక్షేమ పాఠశాలల్లో ఉంటూ చదువుకునే విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేశారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థుల సంక్షేమం, వసతి, ఆరోగ్యం కోసం వైయస్సార్సీపీ హయాంలో ఐదేళ్లలో 40 లక్షల 50 వేల మంది విద్యార్థులకు రూ. 7,245 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అంటే, సరాసరిన ఏడాదికి రూ.1400కోట్లకు పైగా ఖర్చు చేస్తే, అదే చంద్రబాబు గత పాలనలో 2014-19 మధ్య ఐదేళ్లలో చేసిన ఖర్చు కేవలం రూ. 450 కోట్లు మాత్రమే.

కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాలయాల పరిస్థితి ఎంత దారుణంగా తయారైందంటే హోంమంత్రి తినే భోజనంలోనే బొద్దింక కనిపించింది. పరిస్థితి ఇంత ఘోరంగా ఉంటే సెక్రటరీల సమావేశంలో సీఎం చంద్రబాబు మాత్రం 20 నెలల్లోనే ప్రజల జీవన ప్రమాణాలు పెంచేశానని సిగ్గులేకుండా గొప్పలు చెప్పుకుంటున్నాడు. ఈ 20 నెలల చంద్రబాబు పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. విద్యుత్ చార్జీలు రెండింతలయ్యాయి. బస్ చార్జీలతో ఇతర సేవలన్నీ ప్రియమైపోయాయి. కూటమి 20 నెలల పాలన గురించి బీజేపీ నాయకులే బాహాటంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దళితులు, మైనారిటీలు, బీసీలపై కక్ష పెంచుకుని హింసిస్తున్న చంద్రబాబు.. అన్ని వర్గాలకు సముచితమైన న్యాయం చేస్తున్నానని చెప్పడం హాస్యాస్పదం. వైయస్ జగన్ తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించి ఆదర్శవంతమైన పాలన అందించారు. కానీ చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్ పెద్ద మోసంగా మిగిలిపోయింది. 20 నెలల చంద్రబాబు పాలనలో అప్పులు తప్ప ఎక్కడా అభివృద్ధి ఆనవాళ్లు కనిపించడం లేదు. వైయస్సార్సీపీ హయాంలో ప్రైవేటుపరం కాకుండా అడ్డుపడిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను చంద్రబాబు సీఎం అయిన 20 నెలల్లోనే కేంద్రంతో కలిసి ముక్కలుగా చేసి ప్రైవేటీకరిస్తున్నాడు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అంగీకరించే ప్రసక్తే లేదని మోడీని నిలదీసే దమ్ము చంద్రబాబుకి, పవన్ కళ్యాణ్‌లకు లేదు. వైయస్సార్సీపీ హయాంలో వచ్చిన పరిశ్రమలకు శంకుస్థాపనలు చేయడం మినహా కొత్తగా తెచ్చిన పరిశ్రమలే లేవు. ఎప్పటికి పూర్తవుతుందో కూడా తెలియని అమరావతి రాజధాని పేరుతో ఇప్పటికీ ప్రజలను మభ్యపెడుతున్నాడు. రైతుల నుంచి భూములు సేకరించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. కనీసం అమరావతి రాజధానికి నేషనల్ హైవే నుంచి కనెక్టివిటీ కూడా లేదు. కానీ ఇప్పటికే రూ. 76వేల కోట్లు ఖర్చు చేసినట్టు చంద్రబాబు చెబుతున్నాడు. భూములిచ్చిన రైతులకు ప్లాట్లు ఇప్పటికీ ఇవ్వలేదు. రైతులు పండించిన పంటలకు కనీసం గిట్టుబాటు ధరలే ఇవ్వలేని చంద్రబాబు ఏఐ టెక్నాలజీ పేరుతో అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. 23 లక్షల ఉద్యోగాలిచ్చానని చెబుతున్న చంద్రబాబు.. వాటి లెక్కలు చెప్పాలి. చట్టాలను మార్చాలని చంద్రబాబు చెప్పడం కాదు.. ఈ చంద్రబాబునే మార్చాలని" సుధాకర్ బాబు డిమాండ్ చేశారు.

# యూనిట్ విద్యుత్ రూపాయిన్నరకే ఇవ్వాలి




**- ఆక్వా రైతులకు ఇచ్చిన హామీని తక్షణం నెరవేర్చాలి**
**- కూటమి ప్రభుత్వం వచ్చాక ఆక్వారంగంలో దళారులదే రాజ్యం**
**- సీడ్, ఫీడ్ ధరలు నిర్ణయించేది దళారులే..**
**- సోయా ధరలు పడిపోయినా తగ్గించిన ఫీడ్ ధర రూ.4లే**
**- అది కూడా మాజీ సీఎం వైయస్ జగన్ ఒత్తిడి మేరకే తగ్గింపు**
**- అమెరికా సుంకాల పేరుతో రొయ్యల రైతులతో దళారుల ఆటలు**
**- సుంకాలు 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించినా పెరగని రొయ్య ధర**
**- ప్రుభుత్వం తక్షణం స్పందించి ఆక్వా రైతులను ఆదుకోవాలి**
**- ఆక్వా రైతులకు వైయస్సార్సీపీ అండగా ఉంటుంది**
**- వడ్డి రఘురాం**

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆక్వా, నాన్ ఆక్వా జోన్ పరిధితో సంబంధం లేకుండా రైతులకు యూనిట్ రూపాయిన్నరకే కరెంట్ ఇవ్వాలని, నెలాఖరులోపు హామీని నెరవేర్చకపోతే వైయస్సార్సీపీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని వైయస్సార్సీపీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త, ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ బోర్డు మాజీ చైర్మన్ వడ్డి రఘురాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఆక్వారంగం పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని, 20 నెలలవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని చెప్పారు. దళారీల దోపిడీతో ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గతంలో సోయా రేట్లు పతనమైనప్పుడు ఫీడ్ ధరలు తగ్గించకపోతే వైయస్ జగన్ హెచ్చరికతో తగ్గించారని, కానీ ఇప్పుడు సోయా రేట్లు పెరిగితే మాత్రం ఎవర్నీ సంప్రదించకుండానే గతంలో తగ్గించిన రూ.4 ల ఫీడ్ ధర పెంచేశారని చెప్పారు. అమెరికా సుంకాల పేరుతో రొయ్యల ధరలు తగ్గిస్తే, ఇప్పుడు అమెరికా సుంకాలు 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించిన రొయ్యల ధరలు పెంచలేదని విమర్శించారు. నాడు వైయస్సార్సీపీ హయాంలో రైతులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటే నేడు కూటమి ప్రభుత్వంలో దళారుల రాజ్యమే నడుస్తోందని మండిపడ్డారు. లడ్డూ విషయంలో ఎవరూ మాట్లాడవద్దని సుప్రీంకోర్టు చెప్పినా అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరించి మరీ కూటమి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని వడ్డి రఘురాం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే"వైయస్సార్సీపీ హయాంలో ఆక్వారంగానికి మేలువైయస్సార్సీపీ హయాంలో రొయ్య ఫీడ్, సీడ్, ధరల హెచ్చుతగ్గులు, ఎగుమతులు.. వంటి ప్రతిదీ రైతుల ప్రభుత్వ భాగస్వామ్యంతో జరిగింది.

కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆక్వా రంగాన్ని దళారుల చేతుల్లో పెట్టేసి రైతులను పూర్తిగా గాలికొదిలేసింది. కల్తీ సీడ్ కారణంగా రైతులు నష్టపోతే గతంలో వైయస్ జగన్ నేతృత్వంలోని వైయస్సార్సీపీ ప్రభుత్వం దగ్గరుండి ఆదుకుంది. వైయస్సార్సీపీ హయాంలోనే 3.51 లక్షల ఎకరాలను ఆక్వా జోన్ పరిధిలోకి తీసుకొచ్చి పదెకరాలున్న రైతులకు కూడా రూపాయిన్నర సబ్సిడీతో యూనిట్ విద్యుత్ అందజేయడం జరిగింది. మొత్తం 64 వేల కనెక్షన్లు ఉంటే అందులో 50,800 కనెక్షన్లను ఆక్వాజోన్ పరిధిలోకి తెచ్చి, ఐదేళ్లలో సుమారు రూ. 3,640 కోట్ల మేర రైతులకు మేలు చేయడం జరిగింది. ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా ఐదేళ్లలో 22 సార్లు ఆక్వా రైతులతో మీటింగ్‌లు పెట్టి ఎప్పటికప్పుడు వారి ఇబ్బందులపై సమీక్షించడం జరిగింది. ఎగుమతుల మీద మాత్రమే ఆధారపడకుండా స్థానికంగా మార్కెట్ పెంచడం కోసం ఫిష్ ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 2014-19 మధ్య గత టీడీపీ హయాంలో స్థానిక వినియోగంతో పోల్చితే 2019-24 మధ్య వైయస్సార్సీపీ హయాంలో మెరైన్ ఫిష్ వినియోగం 40 నుంచి 50 వేల టన్నులకు తీసుకెళ్లాం. గతంలో 80-90 వేల ఎకరాలుగా ఉన్న ఆక్వాజోన్ పరిధిని 4.22 లక్షల ఎకరాలకు పెంచాం.

అమెరికా సుంకాలు తగ్గించినా కూటమి ప్రభుత్వ విధానాల కారణంగా ఆక్వా రంగం మీద ఆధారపడి జీవిస్తున్న 30 లక్షల మంది జీవితాలు రోడ్డున పడ్డాయి. ఎన్నికలప్పుడు ఆక్వాజోన్ నాన్ ఆక్వాజోన్ పరిధితో సంబంధం లేకుండా ఎన్ని ఎకరాలున్నా యూనిట్‌కి రూపాయిన్నరకే విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి 20 నెలలైనా పట్టించుకున్నపాపాన పోలేదు. రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుండటంతో కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని వేధిస్తున్నారు. రెండేళ్లవుతున్నా కూటమి ప్రభుత్వం రైతుకి రూపాయిన్నర విద్యుత్ సబ్సిడీయే ఇవ్వలేకపోయింది. ఆర్నెళ్ల క్రితం సోయా ధరలు భారీగా పడిపోయినా ప్రభుత్వం మాత్రం ఫీడ్ ధరలు తగ్గించలేదు. వైయస్ జగన్ గారు రైతుల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడంతో రూ.4 లు తగ్గించి చేతులు దులిపేసుకున్నారు. కేజీకి కనీసం రూ. 25 లు తగ్గించాల్సి ఉంటే కేవలం రూ. 4 లే తగ్గించారు. అమెరికా సుంకాలు పెంచిందనే కారణం చూపించి రొయ్యల ధరలు తగ్గించి గోడౌన్లలో స్టోర్ చేసుకుని తర్వాత ఎక్కువ ధరకు అమ్మేసుకున్నారు. ఇప్పుడు సోయా ధరలు పెరిగాయన్న కారణం చూపించి ఆ తగ్గించిన రూ.4 లు ఇప్పుడు మళ్లీ పెంచేశారు. అమెరికా ప్రస్తుతం సుంకాలు 18% తగ్గించినా ఆ మేరకు ధరలు పెంచకుండా రొయ్యలు సాగుచేసే రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఈ నెలాఖరులోపు ఆక్వా రైతులకు యూనిట్‌కి రూపాయిన్నర సబ్సిడీ ఇవ్వకపోతే వైయస్సార్సీపీ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. ఆక్వా రైతులకు వైయస్సార్సీపీ అండగా ఉంటుంది.

### సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించి లడ్డూపై దుష్ప్రచారం

లడ్డూలో కల్తీ జరిగింది అంటూ తిరుమల శ్రీవారి ప్రతిష్టకు భంగం కలిగించేలా రాష్ట్ర వ్యాప్తంగా వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి దేవుడితో కూటమి నాయకులు ఆటలాడుకుంటున్నారు. సిట్ దర్యాప్తులో జంతువుల కొవ్వు కలవలేదని స్పష్టంగా చెప్పినా తాము చేసిన ప్రచారమే నిజమని నమ్మించడానికి దేవుడిని రాజకీయాల్లోకి లాగుతున్నారు. లడ్డూ గురించి మాట్లాడొద్దని, దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తున్నారు.

జంతువుల కొవ్వు కలవలేదని సిట్ నివేదిక ఇచ్చినా రాజకీయ లబ్ధి కోసం తిరుమలపై దుష్ప్రచారం చేస్తున్న చంద్రబాబు.. తన కుటుంబానికే చెందిన హెరిటేజ్ ఫుడ్స్‌లో జరుగుతున్న అక్రమాల గురించి దాచి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. హెరిటేజ్ డెయిరీ సంస్థపై కేంద్ర సంస్థ ఎఫ్ఎస్ఎస్ఏఐ చర్యలు తీసుకుంది. హెరిటేజ్ విక్రయిస్తున్న పెరుగులో కనీసంగా ఉండాల్సిన మిల్క్ ఫ్యాట్ శాతం లేదని పరీక్షల్లో తేలింది. ఆహార భద్రత ప్రమాణాలను పాటించడంలేదని తేలింది. బోలేబాబా డెయిరీకి 2018లో చంద్రబాబు ప్రభుత్వం అనుమతులిచ్చి ఇప్పుడు ఆ నెపాన్ని వైయస్సార్సీపీ మీదకు నెట్టడం సిగ్గుచేటు. అంబటి రాంబాబు మీద దాడులు చేసిన కూటమి నాయకులు.. వైయస్ జగన్ గురించి మాట్లాడిన బూతులకు క్షమాపణలు చెప్పరా?"అని రఘురాం ప్రశ్నించారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 10, ఫిబ్రవరి 2026

## కూటమి ప్రభుత్వం అమృతవల్లి కుటుంబాన్ని ఆదుకుంటుంది

-జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి గడ్డమడుగుల రవికుమార్



ప్రజా భూమి ప్రతినిధి- జీలుగుమిల్లి

అమృతవల్లి కుటుంబాన్ని పరామర్శించిన గడ్డమానుగు రవికుమార్ అమృతవల్లి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలం తాటియాకుల గూడెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త అమృతవల్లి జగ్గారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం తాటియాకుల గూడెంలో పెదకార్యం కార్యక్రమం నిర్వహించారు. మృతుడి కుటుంబాన్ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవి కుమార్ పరామర్శించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో తాటి యాకుల గూడెం సర్పంచ్ వనమా రాంబాబు, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు రాయి సుబ్బారావు ,బిజెపి మండల అధ్యక్షు లు గుడ్ల రాంబాబు, జనసేన గ్రామ వార్డు మెంబర్ అమృతవల్లి రవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పల్లె నిద్రతో గ్రామ భద్రతపై పోలీసుల భరోసా




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం నూగొండపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ పోలీసు సిబ్బందితో కలిసి నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు, నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమైన ఎస్ఐ గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ విక్రయాలపై సమాచారం ఉంటే డయల్ 112కు తెలియజేయాలని కోరారు. ఇంటి దొంగతనాల నివారణకు సీసీ కెమెరాల అవసరం, సైబర్ నేరాలపై అప్రమత్తత, అత్యవసర పరిస్థితుల్లో 112 సేవల గురించి వివరించారు. పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పల్లె నిద్ర ద్వారా ప్రజల్లో భద్రతపై విశ్వాసం పెంచడమే లక్ష్యమని తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలపై 9440796444కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

- నిరుద్యోగ సమస్యల పరిష్కారానికై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలి.
- ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా కోకన్వీనర్ తోర్లపాటి రాజు.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు వాగ్దానం చేసిన విధంగా తక్షణం జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు పిజిఆర్ఎస్ లో ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తొర్లపాటి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి పెద్దలు ఎన్నికల సమయంలో రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీలను అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే భర్తీ చేస్తామని,ప్రతి సంవత్సరము జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగ యువతకు శిక్షణ,ప్రోత్సహకాలు ఇచ్చి పారిశ్రామికవేత్తలు గా మారుస్తామని, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000లు నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చి 19 నెలలు గడచినా కూడా ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.జాబ్ క్యాలెండర్ పై రానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించాలి,ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000ల నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. పెట్టుబడులు, తద్వారా నిరుద్యోగ యువతకు కలిగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఎన్నికల సమయంలో వాలంటీర్లకు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలని కోరేరు. ప్రకోరేరుఆధీనంలోని మద్యం దుకాణాలు మూసి వేయడం వలన గతంలో ఏపీ లేవరైజెస్లో పనిచేసి నేడు రోడ్డున పడిన నిరుద్యోగ యువతకు ప్రత్యామ్నయం చూపాలని,గత ప్రభుత్వంలో ఏపీ సివిల్ సప్లయిస్ నందు రేషన్ వాహనాలకు డ్రైవర్స్, హెల్పర్స్గా పనిచేసినటువంటి యువతకు న్యాయం చేయాలని,పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా కన్వీనింగ్ కమిటీ మెంబర్ కురెళ్ళ వరప్రసాద్,బొల్లవరపు శేఖర్ పాల్గొన్నారు.



## 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### వ్యవసాయ కార్మిక, రైతు, కౌలు రైతు సంఘాలు పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఈనెల 12న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక,రైతు,కౌలు రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం అన్నే భవనంలో ఆయా సంఘాల నాయకులు సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, నాయకులు రాజశేఖర్,మాధవ మాట్లాడారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులతో పాటు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు.



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి వి బి జి రామ్ జి పథకం తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందం వలన వ్యవసాయం, పాడి రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం తీసుకురావాలని కోరారు. రైతు, ప్రజా వ్యతిరేక కేంద్ర విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్టాలను రద్దు చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దుచేసి కార్మిక హక్కులను కాపాడాలని కోరారు.

## తంగెళ్ళమూడి జాతర ముగింపు కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

తంగెళ్ళ మూడి లో జాతర ముగింపు సందర్భంగా కోరల బండి ఊరేగింపు ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. జాతర ముగింపు కార్యక్రమం లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జాతర ఉత్సవము సాగేవిధంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ యొక్క ఆదేశాలపై ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్ కుమార్, ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, పోలీస్ సిబ్బంది డ్రోన్ కెమెరా ద్వారా పర్యవేక్షణ చేస్తూ భక్తజన సందోహానికి బందోబస్తు నిర్వహిస్తున్న ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం.

## మౌలిక సదుపాయాలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం

### ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

నగరంలో మౌళిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దానిలో భాగంగానే రహదారులు, అనుసంధాన వంతెనల నిర్మాణానికి, అభివృద్ధికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని, దాంతోపాటుగా వివిధ శాఖల అధికారులను సమన్వయపరుస్తూ, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఏలూరు రామకృష్ణాపురం మినీ బైపాస్ రోడ్డు నుండి వంగాయగూడెం రోడ్డుకు అనుసంధానంగా కృష్ణకాలువపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను కూటమి నాయకులతో కలిసి టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్వయంగా పరిశీలించారు. ఇప్పటికే పూర్తైన ఫిల్లర్లు,రివిట్మెంట్ వాల్ పనులను పరిశీలించారు.అధికారులను అడిగి బ్రిడ్జి నిర్మాణ పురోగతిపై పలు వివరాలను తెలుసుకున్నారు. ప్రధానంగా రోడ్డు వెడల్పు చేసేందుకు తలెత్తుతోన్న సమస్యలు తన దృష్టికి రావడంతో ఆ దిశగా ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు వెడల్పు చేసేందుకు పంపుల చెరువు నీటిగొట్టాలు రోడ్డుభాగంలో ఉండడంతో ప్రజలకు ఏ ఇబ్బందులు తలెత్తకుండా కార్పొరేషన్, ఆర్అండ్బి అధికారులు సమన్వయంతో పనిచేసిచ సమస్యను పరిష్కరించాలని అక్కడికక్కడే కీలక సూచనలు చేశారు. మరోపక్క వంతెన ఎత్తుకు అనుగుణంగా విద్యుత్ స్తంభాలను ఎత్తుకు పెంచాల్సిన అవసరం ఉందని, ఆ సమస్యను పరిష్కరించాలంటూ ట్రాన్స్కో ఈఈ కెఎం అంబేద్కర్ను ఆదేశించారు. ఇదేక్రమంలో శ్లాబ్ నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు జ్యూట్మిల్ వద్ద కాలుపై పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో దానిపక్కనే నూతన బ్రిడ్జి నిర్మాణానికి సత్వర చర్యలు చేపట్టామన్నారు. మార్చి నెలాఖరు నాటికి బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేసే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. అందుకు ఎక్కడా ఎటువంటి ఆటంకం కలగకూడదనే ఆలోచన తోనే వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వ యం కల్పిస్తూ, బ్రిడ్జి నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు మార్గం సుగమం చేస్తున్నట్లు వెల్లడించారు. కాలువ వదిలే నాటికి యుద్ధప్రా తిపదికన వంతెన నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు దాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు.



అలాగే స్థానికులకు ఇచ్చిన హామీ మేరకు రేవును నిర్మించేందుకు కూడా స్థలాన్ని గుర్తించామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఆర్టీసి విజయవాడ జోన్-2 రెడ్డి అప్పలనాయు డు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రం లో అమలు చేస్తోన్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ప్రజల్లోకి వెళ్ళకూడదనే దుర్బుద్ధితోనే వైసిపి నాయకులు దుష్ప్రచారాలకు పూనుకున్నారంటూ విమర్శిం చారు. కార్యక్రమంలో ఏపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూ టి మేయర్ కర్రి శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, పాము శామ్యూల్, ఆర్ ఎన్ ఆర్ నాగేశ్వర రావు,కప్ప ఉమామహేశ్వరరావు, వీరంకి త్రినాథ్, బెల్లపుకొండ కిషోర్, ఆర్ఎన్ఆర్ రాజేశ్వరరావు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### తిరుమల లడ్డూపై...

## కూటమి ప్రభుత్వ అసత్య ప్రచారంపై మండిపడ్డ చిర్ల జగ్గిరెడ్డి

- ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి బాత్రూంలో వాడే కెమికల్స్ తిరుమల లడ్డూలో కలిపారని నిర్ధారణ లేకుండా ఎలా చెప్తారు.
- కలియుగ దైవం వెంకటేశ్వరస్వామితో, హిందూ భక్తుల మనోభావాలతో ఆటలు ఆడుతున్న కూటమి ప్రభుత్వం తొందర్లోనే అనుభవిస్తారు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్ర లడ్డూ ప్రసాదంపై కూటమి ప్రభుత్వం కావాలనే చేస్తున్న అసత్య ప్రచారాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి కేంద్రబిందువైన తిరుమల లడ్డూ ప్రసాదంపై అబద్ధపు ఆరోపణలు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం స్వామివారి ప్రసాదాన్ని కూడా వదలకుండా అపవాదులు మోపడం కూటమి ప్రభుత్వ నీచ రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. తిరుమల లడ్డూ తయారీ పూర్తిగా సంప్రదాయాలు, శాస్త్రోక్త విధానాలు, అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో జరుగుతుందని, ఈ విషయం దేశంలోని ప్రజలందరికీ తెలుసునని జగ్గిరెడ్డి స్పష్టం చేశారు. అయినప్పటికీ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా



కావాలనే అసత్య ప్రచారం చేయడం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయడమేనని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఈ అసత్య ప్రచారాన్ని నిలిపివేసి, తిరుమల తిరుపతి దేవస్థానంపై, స్వామివారి ప్రసాదంపై ఉన్న అపార విశ్వాసాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. లేకపోతే తొందర్లోనే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి అబ్బయ్య చౌదరి పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు రూరల్ మండలంలో నూతనంగా నియమితులైన 15 మంది గ్రామ పార్టీ అధ్యక్షులకు పార్టీ కండువ వేసి శుభాకాంక్షలు తెలిపిన దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి. దెందులూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఏలూరు రూరల్ మండల స్థాయి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు గ్రామ, అనుబంధ విభాగాల కమిటీ నియామక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాటాడుతూ, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, గ్రామ కమిటీలు పార్టీకి వెన్నెముకలని, గ్రామ స్థాయి నుంచి బలమైన నిర్మాణం ఉండాలనే దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కొత్తగా నియమితులైన గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ మండల పార్టీ నాయకులు, గ్రామ అబ్జర్వర్లు, నూతనంగా ఎంపికైన గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ విభాగాల సభ్యులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాక్పై రాళ్లకు చెక్

### రైల్వే కొత్త సేఫ్టీ ప్లాన్.



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

రైలు ప్రమాదాల నివారణకు ఇండియన్ రైల్వేస్ సరికొత్త 'సేఫ్టీ మెకానిజం'ను తీసుకొచ్చింది. పట్టాలపై ఉండే రాళ్లు, చెత్తను తొలగించేందుకు ఇంజిన్ ముందు భాగంలో ప్రత్యేకమైన మెటల్ ప్లేట్ను అమర్చారు. రైలు వెళ్లేటప్పుడే ఇది ట్రాక్ను క్లీన్ చేస్తూ వెళ్తుంది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్మీడియాలో వైరలవుతున్నాయి. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా రైల్వే మౌలిక సదుపాయాలను ఆధునికీకరిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతతో పనిచేయాలి

### డి.ఆర్.ఓ.కె.మాధవి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం బాధ్యతగా అంకితభావంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మాధవి సూచించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల నుండి సుమారుగా 200 అర్జీలను డి.ఆర్.ఓ. సమగ్ర శిక్ష ఏపీసి జి. మమ్మీ, డి ఎల్ డి వో రాజేశ్వరరావులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేదిక ద్వారా ప్రజల నుంచి అందుతున్న ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను వేగంగా, సమర్థ వంతంగా పరిష్కరించాలని ఆమె అధికారులకు సూచించారు. రెవెన్యూ సేవలతో పాటు ఇళ్లస్థలాలు, ఇళ్ల మంజూరు, ఉపాధి, పెన్షన్ మంజూరు తదితరా లకు సంబంధించి అర్జీలు అందాయన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించ కుండా బాధ్యతాయుతంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి అర్జీని లోతుగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించి, తీసుకొన్న చర్యల వివరాలను అర్జీదారులకు సరైన విధంగా తెలియజేయాలని ఆదేశించారు. పీ.జీ.ఆర్.ఎస్. కార్యక్రమం లో సమర్థ వంతంగా పనిచేస్తూ కోనసీమ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయా లన్నారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలు, తాగు నీరు, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు



పెదపాడు ఎస్ఐ ఆర్. శ్రీను తమ పోలీస్ సిబ్బందితో కలిసి పెదపాడు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ల పట్ల జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అం శాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వలన కలిగేటటు వంటి దుష్పరి ణామాలను గురించి చిన్న వయసు లోనే వివాహాలు జరిగితే శారీరకంగా ఏర్పడే లక్షణాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియ చేస్తూ ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడితే 1098కి సమాచారాన్ని అందించాలని,ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వారు తక్షణమే 1930 హెల్ప్లైన్కు ఫిర్యాదు చేసినట్లయితే, పోలీస్ శాఖ వెంటనే సహాయ చర్యలు తీసుకుంటుందని ఎస్ఐ వివరించారు.

## తెలుగు నాటక అకాడమీ డైరెక్టర్ అన్నపూర్ణను కలిసిన రంగస్థల కళాకారులు.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ సాంబశివరావులను ద్రాక్షారామంలో గల స్వగృహంలో,ప్రముఖ రంగస్థల టీవీ సినీనటి ద్రాక్షారామ సరోజ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.ఈసందర్భంగా ద్రాక్షారామ నాటక కళా పరిషత్ అధ్యక్షుడు,హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, ప్రముఖ బుర్రకథ కళాకారులు వేమవరపు రాంబాబు తదితరులు అన్నపూర్ణను కలిసి పరిషత్ ల నిర్వహణకు ప్రభుత్వం నుండి తగిన ఆర్థిక సహకారం అందేలా కృషి చేయాలని ఆమెను కోరారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నంది నాటకోత్సవాలు నిర్వహించేలా కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా నాటక అకాడమీ డైరెక్టర్ అన్నపూర్ణ స్పందిస్తూ నాటక రంగస్థల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ నాటక కళాపరిషత్ సభ్యులు,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రామచంద్రపురం నియోజకవర్గానికి 11వ ర్యాంక్.

### ప్రజలు పార్టీ శ్రేణులు అభినందనలు.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో 11 వ ర్యాంక్ దక్కింది.ఈమేరకు రామచంద్రపురం పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం 175 నియోజకవర్గాలకు ర్యాంకులు కేటాయించిన నేపథ్యంలో, 108 కీలక ఇండికేటర్లను పరిగణలోకి తీసుకుని మార్కులు కేటాయించి ర్యాంకులు ప్రకటించింది. ఈ క్రమంలో రామచంద్రపురం నియోజకవర్గం 91 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్ సాధించింది.రామచంద్రపురం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమర్థవంతమైన పాలన, అభివృద్ధి దృష్టికోణానికి ఇది స్పష్టమైన నిదర్శనంగా పలువురు పేర్కొంటున్నారు. మొత్తం 175 నియోజకవర్గాల్లో ఏ ప్లస్ గ్రేడ్‌లో 21 నియోజకవర్గాలు, ఏ గ్రేడ్‌లో 153 నియోజకవర్గాలు, బి గ్రేడ్‌లో కేవలం ఒక నియోజకవర్గం మాత్రమే ఉండటం విశేషం.93 మార్కులతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిచింది. రామచంద్రపురం 11వ ర్యాంకు సాధించడం నియోజకవర్గ అభివృద్ధిలో జరిగిన గణనీయమైన ప్రగతికి అద్దం పడుతోంది. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్పందించిన మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఇది ప్రజల ఆశీర్వాదం, అధికారుల సమన్వయం, ప్రభుత్వ విధానాల సమర్థ అమలుకు వచ్చిన ఫలితం. భవిష్యత్తులో ఇంకా కష్టపడి పనిచేసి, రామచంద్రపురం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మరింత ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తాం అని తెలిపారు.

## మాజీ మంత్రి జోగి కుటుంబానికి వైసిపి నాయకుల పరామర్శ

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



అమలాపురం మాజీ మంత్రి జోగి రమేష్ ను ఆయన కుటుంబాన్ని సోమవారం ఇబ్రహీం పట్నం లోని ఆయన స్వగృహంలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ నాయకులు పరామర్శించారు. ఇంటిపై జరిగిన దాడుల సంఘటన వివరాలను జోగి రమేష్ తో నాయకులు చర్చించారు.సంక్షేమ పాలన అందించడం చేతకాని టిడిపి గుండాలు ఇటువంటి విధ్వంసాలకు పాల్పడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచి రోజులు వస్తాయని అధైర్య పడవద్దని వారు సూచించారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (సీఈసీ)సభ్యులు కుడుపూడి భారత్ భూషణ్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కుంచే రమణారావు రాష్ట్ర దృశ్య కళల అకాడమీ మాజీ చైర్మన్ కుడుపూడి సత్య శైలజ,మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు కుడుపూడి శాంతి భూషణ్,నేలపూడి సుగంధ కుమార్, ఎంపీ కుమార్,నేరేడుమిల్లి శ్రీనివాసరావు, పరమట రాజశేఖర్, పరమట రాజేష్ తదితరులు ఉన్నారు.

## ఆలమూరు తహసిల్దారును సస్పెండ్ చేయాలని బీఎస్పీ డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలం తహసిల్దార్ ను సస్పెండ్ చేయాలని బడుగు వానిలంక, పొట్లంక గ్రామాలకు చెందిన కొంతమంది ఎస్సీ రైతులు ఆందోళన చేపట్టారు.1976 లో అప్పటి ప్రభుత్వం 110 పట్టాలు ప్రభుత్వ భూమిని కొంతమంది పేదలకు మంజూరు చేసింది, నాటి నుండి నేటి వరకు కొంతమంది భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఇటీవల ఆలమూరు రెవెన్యూ అధికారి అయిన తహసిల్దార్ కొంతమంది దళారుల మాటలు విని తప్పుడు సర్వే చేయిస్తూ నిజమైనటువంటి లబ్ధిదారులను తప్పుదోవ పట్టిస్తూ కొత్తగా కొంతమందికి పట్టాలు ఇవ్వాలని రాజకీయ దురుద్దేశంతో తప్పుడు సర్వే చేయిస్తున్నారని.. రైతులు సోమవారం నాడు కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించారు. రైతులకు మద్దతుగా ఈ కార్యక్రమానికి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పట్నాల విజయకుమార్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అడ్వైజర్ శాఖ రాజారావు, కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షులు గుర్రపు కొత్తయ్య కార్యక్రమాన్ని నడిపించారు. అమలాపురం నియోజ కవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు వారికి సంఘీ భావంగా ( మద్దతుగా) వెళ్లి దళారులకు కొమ్ము కాస్తున్నారు తహసీల్దార్ ను సస్పెండ్ చేయాలని, కొంతమంది బినామీ పేర్లతో ఉన్న పట్టాలను రద్దు చేయాలని. నిజమైనటువంటి సాగుదారులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నక్క వెంకట రత్నం వేముళ్ళ సత్యవతి నక్క దీనమ్మ కె.రాఘవ ఆర్.విజయ్ గొల్లపల్లి ఆశీర్వాదం రాజ్ కుమార్ చంద్రశేఖర్ ఆసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలి


- రాష్ట్ర బడ్జెట్లో నిధులు 40 వేల కోట్లు నిధులు కేటాయించాలి
- దళిత గ్రామాలు అభివృద్ధి చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



తరతరాలుగా దోపిడీకి, కుల వివక్ష కు గురైన దళిత, ఆదివాసీలు సామాజికంగాను ఆర్థికంగాను అభివృద్ధి చెందడం కోసం రాజ్యాంగబద్ధంగా రావలసిన బడ్జెట్ దళిత, ఆదివాసీలకే ఖర్చు చేయాలనే నిబంధనతో 1980 లోనే కేంద్రప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్, ట్రైబల్ సబ్ ప్లాన్ ప్రారంభించింది! ఈ పథకాల ప్రకారం ఎస్సీ ఎస్టీ ల జనాభా ప్రతిప్రాదికపై సబ్ ప్లాన్ బడ్జెట్ లో వారికి వచ్చే నిధులను కచ్చితంగా వారికోసమే ఖర్చు చేయాలని ఆదేశాలిచ్చారు ఐతే అనేక దళిత ప్రజాసంఘాలు ఉద్యమ ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ ఎస్టీ ఉపప్రణాళికా చట్టం 2013 లో చేయడం జరిగింది. ఈ చట్టాన్ని 10 సంవత్సరాలు కాల పరిమితి తో తీసుకు వచ్చారు 2023 తో కాల పరిమితి ముగిసింది. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక చట్టం ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగింది కానీ బిల్లు రూపం కాలేదు ది. 11.2.2026 నుండి ఏపీ అసెంబ్లీ లో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి బడ్జెట్ సమావేశాలలో ఎస్సీ .ఎస్టీ .టిఎస్పి. క్రింద జనాభా ప్రతి పాదికన 40 వేల కోట్లు కేటాయించాలి!ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఎన్నో దళిత, ఆదివాసీ గ్రామాలు అభివృద్ధికి దూరంగా వున్నాయి 2001 సం లెక్కలు ప్రకారం ఎస్సీలు 16.1 ఎస్టీలు 7% శాతంగా నిర్ధారించారు ప్రస్తుతం ఎస్సీ లు 25% ఎస్టి లు 12% గా ఉన్నారని బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ .ఎస్టీ ఉపప్రణాళిక చట్టం బిల్లు ఆమోదించి శాశ్వత చట్టంగా తీసుకురావాలని దళిత, బహుజన మహిళా శక్తి జాతీయ కన్వీనర్ కొంకి రాజా మణి, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతి రావు డిమాండ్ చేసారు!ఈ చట్టం ప్రకారం బడ్జెట్ కేటాయించి దళిత, ఆదివాసీల అభివృద్ధి కి బాటలు వేయాలని కోరుతున్నాము, రద్దు చేసిన 27 దళిత సంక్షేమ పథకాలు పునరు ద్ధరించాలని డిమాండ్ చేసారు!కూటమి ప్రభుత్వం దళితుల ఓట్లతో నెగ్గి దళితుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు!వెంటనే దళిత, ఆదివాసీలకు బడ్జెట్ కేటాయించి దళిత, ఆదివాసీలకు మాత్రమే సదరు నిధులు ఖర్చు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసున్నాము!దీనిలో భాగంగా సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో వినతి పత్రం ఇవ్వడం జరిగింది!. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతి రావు,దళిత బహుజన మహిళా శక్తి జాతీయ కన్వీనర్ కొంకి రాజా మణి, ముత్తాబత్తుల శ్రీనివాస్ జనుపల్లి నాని,మానుపటి శ్రీదేవి, సాకా రాజారావు అంబటి విజయలక్ష్మి, బీర దుర్గ, అంబటి పద్మ, కత్తుల మంగాలక్ష్మి పి.మంగ, కే రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు!

## యువత అప్రమత్తం ఉండాలి : ఆగిరిపల్లి ఎస్ఐ



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు, నూజివీడు గ్రామీణ సీఐ కె. రామకృష్ణ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ సోమవారం ఆగిరిపల్లి జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, మహిళలు–మైనర్ బాలికల రక్షణ చట్టాలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలపై వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, అపరిచిత లింకులు తెరవకూడదని, ఓటీపీ ఎవరికీ ఇవ్వవద్దని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు లేదా 112కు సమాచారం ఇవ్వాలని, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. విద్యార్థులు జాగ్రత్తలు పాటించి కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు.

## అభివృద్ధి, సంక్షేమం కూటమి పాలనకు రెండు కళ్ళు

- పల్లెల్లో ఈ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత చరిత్రలో లేదు.
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ఆత్రేయపురం మండలంలో రూ.3 కోట్ల 72 లక్షల నిధులతో చేపట్టిన పనులకు, రూ.3 కోట్ల 24 లక్షలతో చేపట్టిన వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి, మొత్తం రూ. 6 కోట్ల 96 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, 59 లక్షల రూపాయలతో ప్రారంభోత్సవాలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు అన్నారు. ఆత్రేయపురం మండలంలో పలు గ్రామాల్లో రూ.3 కోట్ల 72 లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు రహదారులు, డ్రైయిన్ల నిర్మాణానికి, రూ.3 కోట్ల 24 లక్షలతో చేపట్టిన వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి, మొత్తం రూ.6 కోట్ల 96 లక్షల అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే బండారు శంకుస్థాపన నిర్వహించారు. ముందుగా మెర్లపాలెం గ్రామంలో ఎమ్జీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.27 లక్షలతో సీసీ రోడ్డులు, డ్రెయిన్లు నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు శంకుస్థాపన చేశారు. వాడపల్లిలో రూ.36 లక్షలతో నిర్మించనున్న వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. లొల్లలో రూ.36 లక్షలతో నిర్మించనున్న వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ, 20 లక్షలతో సీసీ రోడ్డులు, డ్రెయిన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఉచ్చిలిలో రూ.36 లక్షలతో నిర్మించనున్న వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి, ఎమ్జీఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.25 లక్షలతో చేపట్టిన సీసీ రహదారులు, డ్రెయిన్లు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. వెలిచేరులో రూ.36 లక్షలతో నిర్మించనున్న వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.1కోటితో నిర్మిస్తున్న బి.టి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పేరవరంలో ఎమ్జీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.25 లక్షలతో సిసి రోడ్డులు డ్రెయిన్లు నిర్మాణానికి, రూ.36 లక్షలతో నిర్మించనున్న వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. బొబ్బర్లంకలో ఎమ్జీఎన్ ఆర్ఈజీఎస్ నిధులు రూ.25లక్షలతో సిసి రోడ్డులు డ్రెయిన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వసంతవాడలో రూ.36 లక్షలతో నిర్మించనున్న వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. తాడిపూడిలో రూ.36 లక్షలతో నిర్మించనున్న వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి, ఎమ్జీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15లక్షలతో సిసి రోడ్డులు డ్రెయిన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నార్కెడ్ మిల్లిలో ఎమ్జీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.30 లక్షలతో సిసి రోడ్డులు డ్రెయిన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంకంపాలెం గ్రామంలో ఎమ్జీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.40లక్షలతో సిసి రోడ్డులు డ్రెయిన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ర్యాలీ గ్రామంలో రూ.72 లక్షలతో నిర్మించనున్న 2 వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి, ఎమ్జీఎన్ ఆర్ఈజీఎస్ నిధులు రూ. 65 లక్షలతో సిసి రోడ్డులు డ్రెయిన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వెలిచేరు గ్రామంలో 59 లక్షల రూపాయలతో నిర్మించిన సిసిరోడ్డు, డ్రైన్‌ను ప్రారంభించారు. ప్రతీ గ్రామంలోనూ మౌలిక సదుపాయాల కొరత లేకుండా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11 న విద్యుత్ వినియోగదారుతో నేరుగా పరిష్కార వేదిక

### –ద్రాక్షారామంలో సబ్ స్టేషన్ వద్ద వేదిక

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం



ఈనెల 11 వ తేది బుధవారం రామచంద్రపురం మండలం దాక్షారామ గ్రామంలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక 33/11 కే.వి సబ్ స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ వినియోగ దారుల పరిష్కార వేదికను ఏర్పాటు చేయనున్నట్లు రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే రత్నాల రావు తెలిపారు .ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికలో ప్రజలకి, రైతులకు, రైస్ మిల్లర్లకు,వ్యాపారస్తులకు విద్యుత్తు మీద ఎటువంటి సందేహాలు ఉన్న నేరుగా వచ్చి ఉన్నత అధికారులకు తెలియ జేయాలఅన్నారు ఈ కార్యక్రమానికి సి జి ఆర్ ఎఫ్ చైర్మన్ బి సత్యనారాయణ గహ, సాంకేతిక సభ్యులు సులేఖ రాణి, ఆర్థిక సభ్యులు ఎస్ సుబ్బారావు, స్వతంత్ర సభ్యులు ఎన్ మురళీకృష్ణ తదితరులు పాల్గొనున్నట్లు పేర్కొన్నారు.ఈవిద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 01: 30 గంటల వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు .విద్యుత్ వినియోగదారులు ఈ వేదికకు హాజరై సంబంధిత సమస్యలపై విన్నవించి పరిష్కారం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## గ్రామాల్లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు.

### పిహెచ్సిల్లో అభివృద్ధి కమిటీలు సమావేశం.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మండల పరిధిలో గల వెల్ల, ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగినది. వెల్ల, ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్,ఎంపిపి అంబటి భవాని అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు.అద్యక్షులు భవాని మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను గ్రామస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని, హాస్పటల్లో నార్మల్ డెలివరీలు జరిగేటట్లు ప్రోత్సహించాలన్నారు. వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమావేశంలో వీరబోయిన సూరిబాబు, పిల్లి అచల రాజేశ్వరి బాలసుబ్రమణ్యం, డాక్టర్లు వి. స్వాతి భవాని, వి. లక్ష్మీ ప్రసన్న , డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు , సూపర్వైజర్లు జి. రత్నం, డి. వైకుంఠ రావు, డి రాజేశ్వరి, ఆరోగ్య సిబ్బంది పాల్గొ న్నారు. ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమావేశంలో డాక్టర్ ఎం రత్నసుధ , డాక్టర్ టి సందీప్ నాయుడు, సూపర్వైజర్లు ఏ .శ్రీనివాస్, జీ. వరలక్ష్మి , జి. రాణి, టీ .ప్రశాంతి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా బాపూజీ

### –ఎన్నిక పట్ల పలువురు ఉద్యోగులు అభినందనలు





ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రెవిన్యూ శాఖ ఉద్యోగుల రాష్ట్రస్థాయి సమావేశంలో కోనసీమ జిల్లాకు చెందిన విఆర్వోల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల గౌరవ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు మద్దాల బాపూజీ ఏపీ రెవెన్యూ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర వైస్ చైర్మన్ గా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం విజయవాడ, ఫిలిమ్ ఛాంబర్లో జరిగిన సమావేశంలో ఈ రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారని తెలిపారు. వీఆర్ఏ, వీఆర్వో, గ్రామ సర్వేయర్లు, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, ఎఎస్ఒ, ఎంఎస్ ఒ డీ.టీ, తాసిల్దార్ లకు సంయుక్తంగా ఏ. పి. అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జాయింట్ ఫ్యాక్షన్ కమిటీ ఏర్పడిందని అంలాంటి ప్రతిష్టాత్మక మైన రాష్ట్ర జేఏసీ లో అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి రామచంద్రపురం పట్టణం విఆర్వో మద్దాల బాపూజీని రాష్ట్ర వైస్ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల పలువురు సంఘం నాయకులు, రెవెన్యూ ఉద్యోగులు హార్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బాపూజీ మాట్లాడుతూ రెవిన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని, ఉద్యోగుల ప్రయోజనాల కోసం రాజీ లేని పోరాటానికి వెనుకడుగు వేయని పేర్కొన్నారు.

## ఎంపీడీవో భార్గవి ఆకస్మిక తనిఖీలు

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలో ఎంపీడీవో భార్గవి శనివారం ఆకస్మికంగా పర్యటిం చారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో పన్నుల వసూళ్ల పరిస్థితి, ఉద్యోగుల హాజరు వివరాలు, ఫోన్ కాల్ స్పందన నివేదికలను పరిశీలించారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి చిన్నారుల హాజరు, వారికి అందిస్తున్న పోషకాహారం వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలోని క్రీడా మైదానాన్ని పరిశీలించి అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులకు సూచనలు చేశారు.ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హులైన వారికి సక్రమంగా చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీడీవో భార్గవి ఆదేశించారు.

## కంప్యూటర్ హార్డ్వేర్ కోర్సులో ఉచిత శిక్షణ.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

జిల్లాలోని నిరుద్యోగ యువతకు కంప్యూటర్ హార్డ్వేర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి. యల్.టి.సి సహాయ సంచాలకులు డీ.భూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాశ్ యోజన క్రింద ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్ మరియు పెరిఫెరల్స్ (కంప్యూటర్ హార్డ్వేర్) కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్ ఆ పైన ఉత్తీర్ణులైన వారు 15 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. ఈనెల 13వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు: 9493482414 నెంబర్ ను సంప్రదించగలరన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 10 ఫిబ్రవరి 2025


## మరో ఉద్యమ కార్యాచరణకు సిద్ధం ఫెర్రర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ!

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం నగరంలోని ఫెర్రర్ విగ్రహం వద్ద ఆర్ డి టి కి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ చేయాలని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వి.రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆదివారం కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఫెర్రర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ కడుపు కాలిన పేదవానికి కాసింత బువ్వ పెడుతున్న ఆర్డిటి కి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయించే బాధ్యత మాదని, చంద్రబాబు, లోకేష్ బాబు మొదలుకొని, తెలుగుదేశం పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మాట ఇచ్చి, ఉధృతంగా నడుస్తున్న ఉద్యమంపై నీళు చల్లారన్నారు. అయితే వీరికి చిత్తశుద్ధి ఉంటే, కేంద్ర ప్రభుత్వం తెలుగుదేశం మద్దతుతోనే కొనసాగుతున్న ఈ సమయంలో టిడిపికి చిత్తశుద్ధి ఉంటే ఇది గంటలోపు పరిష్కారమే అని అన్నారు. అయినా కాలేదంటే వీరి పని, ప్రయత్నాలు నాటకీయంగా, తూతూ మంత్రంగా సాగుతున్నాయని అర్థమవుతుందన్నారు. ఎందుకంటే మా దగ్గర డబ్బు ఉంది విద్య కైనా, వైద్యానికైనా ఎంతైనా ఖర్చు పెట్టుకోగలం, అత్యంత ఖరీదైన వీటిని ఉచితంగా అందిస్తున్న ఆర్డిటి లాంటి సంస్థలు ఉంటే మా కార్పొరేట్ ఆసుపత్రులు, కార్పొరేట్ విద్యాలయాలు మూతపడతాయని, పేదలు మా మాటలు వినరు అన్న స్వార్థపూరిత, పెత్తందారీ ఆలోచనలేనని అర్థమవుతుందన్నారు. అనంతపురం జిల్లాలో ఉద్యమం ఉధృతంగా నడుస్తున్న సమయంలో జిల్లా స్థానిక ప్రజా ప్రతినిధులు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయించే బాధ్యత మాది, దీనిని నెరవేర్చే వరకు నిద్రపోమని ఉత్తర ప్రగల్బాలు పలికి, పత్రికలలో ఫోటోలకు ఫోజులు ఇచ్చి, రగులుతున్న ఉద్యమాన్ని చల్లార్చి, నేడు కాలు కాలిన పిల్లుల్లాగా, నక్కినక్కి తిరుగుతున్నారు. ఇది సిగ్గుగా అనిపించలేదా? పేదల గోడు వినిపించలేదా? అధికారం శాశ్వతము కాదు, ఆర్డీటి శాశ్వతం అందుకే అనంతపురం పేద ప్రజలు మరొక్కసారి ఐక్యమై, కూటమి ప్రభుత్వం బూటకపు మాటలను ప్రజలలో ప్రచారం చేసి ఆర్డిటికి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ జరిగే వరకు రాజకీయ, కుల, మతాలకు అతీతంగా అన్ని పార్టీలను, ప్రజాసంఘాలను, బహుజన సంఘాలను ఒక వేదిక మీదికి తీసుకు వచ్చి అన్ని త్యాగాలకు సిద్ధమై ఉద్యమాన్ని, ఉధృతం చేయాలని ఆర్డిటి వ్యవస్థాపకులు, కీర్తిశేషులు స్వర్గీయ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ పోరాటానికి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక పూర్తి మద్దతు ఇస్తుంది. ఆర్డిటిని రక్షించు కుందాం, ఉద్యమ కార్యాచరణ ను రూపొందించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు సాకే హరి, తదితరులు పాల్గొన్నారు.




## ప్రముఖ న్యాయవాది, కమ్యూనిస్టు యోధుడు, కామ్రేడ్ రవూఫ్ వర్ధంతి

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



ప్రముఖ న్యాయవాది, కమ్యూనిస్టు యోధుడు, కామ్రేడ్ ఎస్.ఎ.రవూఫ్ 12వ వర్ధంతి సందర్భంగా సోమవారం కుటాగుళ్ల కదిరి ( జననం 18-06-1925, మరణం 09-02-2014 ఉమ్మడి అనంతపురం జిల్లా) వద్ద నిర్మించిన రవూఫ్ స్మారక స్థూపం విగ్రహానికి నివాళులర్పించి, తరువాత కదిరి బార్ అసోసియేషన్ ఆఫీసులో అతని చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలతో గౌరవించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రవూఫ్ త్యాగం, అభ్యుదయం, శాస్త్రీయ దృక్పథాన్ని గురించి వక్తలు మాట్లాడుతూ, తన జీవితమంతా సమ సమాజ స్థాపన కోసం, ధారపోశాడని, నిరాడంబరంగా బ్రతికి, చివరికి ఉండడానికి ఇల్లు కూడా లేకుండా బ్రతికిన పేదల పక్షపాతి, ఆదర్శప్రాయుడని అన్నారు. ఎంతోమంది పేద ప్రజలకు అండగా నిలబడడమే కాకుండా, పెత్తందారీ, కులమత పీడనలకు వ్యతిరేకంగా నిలబడిన ధన్యజీవి అని కొనియాడారు. కులాలుగా, మతాలుగా, ప్రాంతాలుగా చీలికలు అయిపోయిన నేటి సమాజంలో రవూఫ్ ఆశయాలు, అంకిత భావం, నేటి యువతకు ఎంతో అవసరమని అన్నారు. వారి విలువల కొనసాగింపే వారికి నిజమైన నివాళులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కె.వి.రమణ, మానవ హక్కుల సయ్యద్ భాష, శంకరప్ప, అలీ ఖాన్, బోయ రామన్న, ప్రముఖ న్యాయవాది నరసింహులు, సీనియర్ జర్నలిస్ట్ ప్రజాభూమి ప్రతినిధి డి. రాజా హెన్నూర్ తదితరులు పాల్గొన్నారు.



## పంట పొలాల్లో ప్లాట్లు వేస్తే కఠిన చర్యలు తప్పవు

### -అహుడా అనుమతులు ఉంటేనే నిర్మాణాలకు అనుమతి ఇస్తాం-డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనుమతులు లేకుండా పంట పొలాల్లో ప్లాట్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్ పేర్కొన్నారు. హిందూపురం రూరల్ మండల పరిధిలోని కొటిపి, కిరికెర తదితర పంచాయతీల పంట పొలాల్లో అనుమతులు లేకుండా ప్లాట్లు వేశారు. ఈ విషయంపై పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. దీనిపై అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి రామాంజినేయులు అక్రమంగా ప్లాట్లు వేసిన ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికీ నోటీసులు జారీ చేశారు. అక్కడ అందుబాటులో లేని వారికి వారు వేసిన ప్లాట్ల వద్దే నోటీసులు అతికించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్ మాట్లాడుతూ, అనుమతులు లేకుండా భూములను విభజించడం, విక్రయించడం, నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్యా నేరమన్నారు. హిందూపురం ప్రాంతం అహుడా పరిధిలో ఉందని, అహుడా అనుమతులు లేకుండా లే అవుట్ లు వేసి క్రయ క్రయాలు జరపరాదన్నారు. అనుమతులు లేని ప్లాట్ల కు పంచాయతీ తరపున ఎటువంటి అనుమతులు మంజూరు చేయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## 15న అభయ - నిస్వార్థ అర్హత పరీక్ష

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రతి ఏడాది పదవ తరగతి పూర్తి చేసుకున్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షల్లో శిక్షణ ఇవ్వడానికి నిర్వహించే అభయ నిస్వార్థ అర్హత పరీక్షను ఈ నెల 15వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు నుండి నాలుగు గంటల వరకు స్థానిక ఎంజీఎం ఉన్నత పాఠశాల కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 361 మంది విద్యార్థులు హిందూపురం కేంద్రంగా నమోదు చేసుకోవడం జరిగిందని, పరీక్షలో పాల్గొనే విద్యార్థులు 15వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంజీఎం పాఠశాలకు దరఖాస్తులో నమోదు చేసుకున్న ఫోన్ నెంబర్ కలిగిన ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ తో హాజరుకావాలని సూచించారు. ఈ అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు 60 రోజులపాటు ఏపీఆర్జేసీ, పాలిటెక్నిక్, ఆర్.డి.టి సెట్, అగ్రికల్చర్ సెట్ వంటి పోటీ పరీక్షలకు రెసిడెన్షియల్ పద్ధతిలో అనంతపురం నగర సమీపంలో గల అభయ క్యాంపస్ నందు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అభయ నిస్వార్థ ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి, సిద్ధగిరి శ్రీనివాస్, నాగరాజులు తెలియజేశారు.

## దుప్పట్లు పంపిణీ చేసిన రోటరీ క్లబ్


ప్రజాభూమి, హిందూపురం టౌన్

చలి తీవ్రతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున దుప్పట్లు పంపిణీ చేశారు. పేదలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో చలి తీవ్రతతో బాధపడుతున్న నిరాశ్రయుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దుప్పట్లు అందజేసినట్లు చెప్పారు. ఆసరాలేని రోడ్ల పక్కన, రైల్వేస్టేషన్ వద్ద, బస్టాండ్ వద్ద తలదాచుకుంటున్న నిరుపేదలకు సహాయం అందించడమే లక్ష్యంగా 84 మందికి దుప్పట్ల ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, నిరుపేదలకు సేవలు అందించేందుకు రోటరీ క్లబ్ ముందుంటుందన్నారు. నిరుపేదలకు సేవలు అందించడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, శ్రీ సత్య సాయి జిల్లా సహాయ గవర్నర్ నంబూరి సుమంత్, డాక్టర్ అఫ్తాబ్, వరదరాజులు, శ్రీనివాసులు, గిరిధర్, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.



## మంత్రులు, హెచ్ఓడీలు, సెక్రెటరీలతో కాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం మంత్రులు, హెచ్ఓడీలు, సెక్రెటరీలతో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రులు, కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, పాలసీల అమలు క్షేత్రస్థాయిలో ఎలా జరుగుతుందోననే అంశంపై ప్రత్యక్షంగా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. పైస్థాయిలో ఎన్ని నిర్ణయాలు తీసుకున్నా క్షేత్ర స్థాయిలో పాలసీలు అమలుకానప్పుడు ఫలితం ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. వారి వారి శాఖల పనితీరు ఎలా ఉందన్న అంశంపై పరిశీలించడానికి తరుచూ ఫీల్డ్ విజిట్స్ చేపట్టాలని సీఎం సూచించారు. వివిధ వర్గాల ప్రజలతో అధికారులు తరుచూ మాట్లాడుతూ ఉంటే చాలా సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదవ బ్లాకులో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ అంశాలపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలి. తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుంది. కీ-పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల విషయంలో జాగ్రత్తగా అంచనాలు వేయాలి. క్షేత్రస్థాయి నుంచి తీసుకునే సమాచారం ఒకటికి రెండుసార్లు పరిశీలన చేసుకోవాలి. పీ4 అనేది రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రత్యేక కార్యక్రమం. మార్గదర్శులు బంగారు మిత్రలను నియమించుకోవాలి వారి ద్వారా ఆయా పేద కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా 14 శాతం వడ్డీ చెల్లిస్తున్నాం. ఏపీ క్రెడిట్ రేటింగ్ పెంచుకుని వడ్డీ తగ్గించుకునేలా రుణాల రీషెడ్యూలు చేస్తున్నాం. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, జడ్పి సిఈఓ శివశంకర్, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, జిల్లా వ్యవసాయ అధికారి రవి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, హౌసింగ్ పిడి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డిఆర్డీఏ పిడి శైలజ, జిల్లా రిజిస్టర్ భార్గవ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి కుముద, డీఈవో ప్రసాద్ బాబు, జిల్లా టూరిజం అధికారి ప్రసాద్ బాబు, మెప్మా పిడి విశ్వజ్యోతి, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి వెంకటేశ్వర్లు, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మనాయక్, ఆయా శాఖల జిల్లా అధికారులు, డివిజన్ స్థాయిలో డివిజన్ స్థాయి అధికారులు, మండలాల్లో మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సంపూర్ణ అక్షరాస్యతే అక్షరాంధ్ర లక్ష్యం

ప్రజాభూమి, ఎన్ పి కుంట



సంపూర్ణ అక్షరాస్యతే అక్షరాంధ్ర లక్ష్యమని ఎంపీడీవో పార్థసారథి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అక్షరాంధ్ర" కార్యక్రమం ద్వారా మండలంలోని నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం ధనియాని చెరువు లోని వయోజన విద్యా కేంద్రమును ఎంపీడీవో ఈ ఓ ఆర్ డి సందర్శించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు వివిధ శాఖల ద్వారా వాలంటరీ టీచర్లను, అభ్యసకులను గుర్తించి, వారికి భోదనాభ్యసన ప్రక్రియను అందిస్తున్నట్లు వివరించారు. లబ్ధిదారులకు మొత్తం 100 గంటల పాటు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం (కూడికలు, తీసివేతలు)పై భోదన అభ్యసన ప్రక్రియ అందిస్తున్నట్లు తెలిపారు ఈ ప్రక్రియను ప్రభుత్వం గుర్తించిన వాలంటరీ టీచర్ల ద్వారా నిర్వహిస్తున్నామని, ఇందుకోసం అవసరమైన పాఠ్య పుస్తకాలు, వర్క్ షీట్లు అందజేయడంతో పాటు, వీడియో పాఠ్యాంశాల ద్వారా కూడా బోధన కొనసాగుతున్నట్లు తెలిపారు. భోదనాభ్యసన ప్రక్రియ అనంతరం లబ్ధిదారుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఫిబ్రవరి చివరి వారంలో ప్రీ-ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు, తెలిపారు వయసులో చదువు అవసరమా అనే సందేహాలు పక్కనపెట్టి, అక్షరాస్యత వల్ల భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు తల్లిదండ్రుల చదువు ద్వారా తమ పిల్లల యొక్క చదువు కూడా మెరుగు పడుతుందని, వ్యక్తిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకునే అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. అక్షరాస్యత రేటును గణనీయంగా పెంచేందుకు అధికారులు, వాలంటరీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు . అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 12న సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు బండి ఆనంద్ రాజు, జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం పట్టణంలోని మున్సిపల్ జెఏసి కార్యాలయం ముందు ఏఐటియుసి అధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు అమలు చేస్తూ చట్టం చేయడం దుర్మార్గమన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్లు రద్దు చేసే వరకూ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలిపారు. 78 సంవత్సరాల స్వాతంత్ర్య భారత్ లో ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను కార్పొరేట్లకు ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా మోడీ ప్రభుత్వం అప్పగిస్తోందని తెలిపారు. అందులో భాగంగానే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికి ప్రయత్ని స్తున్నారని విమర్శించారు. ఫిబ్రవరి 12వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. సమ్మె సందర్భంగా ఉదయం 10గంటలకు హిందూపురం పట్టణంలోని ఇందిరాపార్క్ నుండి చిన్న మార్కెట్ వరకు దేశవ్యాప్త సమ్మె సందర్భంగా కార్మిక మహా ప్రదర్శన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తె లిపారు. సమ్మె జయప్రదానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తాలూకా కార్యదర్శి మారుతిరెడ్డి, ఇంజనీరింగ్ విభాగం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంగాధర్, పట్టణ అధ్యక్షులు మారుతీ, ఉపాధ్యక్షులు మంజు, ఆటో యూనియన్ అధ్యక్షులు సమీవుల్లా, ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు చాంద్ బాషా, ఇమ్రాన్, గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రాజు. ఉపాధ్యక్షులు ఉమేన్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న అసెంబ్లీ సమావేశాలలో నిరుద్యోగ సమస్యపై చర్చించాలి

### ఎన్నికల హామీమేరకు తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి ...ఎఐవైఎఫ్

ప్రజా భూమి, ధర్మవరం




రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర సమితి రాష్ట్ర వ్యాప్త నిరసనలకు అలాగే జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వలని పిలుపులో భాగంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ధర్మవరం ఆర్డీవో ఇన్చార్జి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భముగా సత్యసాయి జిల్లాఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకల రాజా మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ సమావేశాలలో నిరుద్యోగ సమస్యపై చర్చించాలి అని, ఎన్నికల హామీమేరకు తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి అన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కూటమి పెద్దలు ఎన్నికల సమయంలో రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీలను అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే భర్తీ చేస్తాము అని, ప్రతి సంవత్సరము జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాము అని, నిరుద్యోగ యువతకు శిక్షణ , ప్రోత్సహకాలు ఇచ్చి పారిశ్రామికవేత్తలు గా మారుస్తాము అని గల్లీబోలి మాటలు మాట్లాడడం సరైన కాదని తెలిపారు. అలాగే నిరుద్యోగ యువతకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తాము అని హామీలు ఇచ్చిన అధికారంలోకి వచ్చి 19 నెలలు గడచినా ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. స్పష్టమైన కార్యాచరణకు పూనుకోకుండా కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని అఖిల భారత యువజన సమాఖ్యగా తీవ్రముగా ఖండిస్తున్నాము అని అన్నారు. ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ యువతకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇవ్వాలి ఎన్నికల సమయంలో వాలంటీర్లకు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలి వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ కార్యాచరణ ప్రకటించాకపోతే రాష్ట్ర వ్యాప్తముగా నిరుద్యోగ సమస్యపై పెద్ద ఎత్తున పోరాటానికి పూనుకుంటామని హెచ్చరించారు. తరువాత రాష్ట్రంలో వచ్చినటువంటి పెట్టుబడులు, తద్వారా నిరుద్యోగ యువతకు కలిగిన ఉద్యోగ ఉపాధి అవకాశాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 15న ఉమామహేశ్వర దేవాలయంలో శివరాత్రి పూజలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపుర పట్టణంలోని సూగూరు విద్యానగర్ మధ్యలో వెలసిల్లిన అతి పురాతన దేవాలయమైన బూదిగడ్డ ఉమామహేశ్వర దేవస్థానంలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈనెల 15వ తేదీన మహాశివరాత్రి ని పురస్కరించుకుని దేవాలయంలో కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆలయ అర్చక బృందం ప్రతినిధులు మహేష్, మోహన్ తెలిపారు. మహాశివరాత్రి పురస్కరించుకొని పరమేశ్వరునికి రుద్రాభిషేకం, యామ పూజలు, హోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ దేవాలయం పట్టణ ప్రజలకు తెలియకపోవడంతో దీనిని బహుళ ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. శివరాత్రి సందర్భంగా ఉదయం రుద్రాభిషేకం, మహా మంగళహారతి, కుబేర కుంకుమతో మొదటి యామ పూజ,చందనముతో రెండవ పూజ, లింగోద్భవ కాలంలో భస్మముతో మూడోయామ పూజ, గంగాజలంతో నాలుగవయామ పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విశేష పూజను భక్తులందరూ కూడా ఆలయానికి భక్తులు తరలివచ్చి శివ దర్శనం చేసుకోవాలన్నారు. భక్తాదులు తమ స్వహస్తాలతో మూలవిరాట్ కు క్షీరాభిషేకం చేసే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. భక్తులు తరలివచ్చి శివ దర్శనం చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# కల్తీ నెయ్యి విషయంలో జగన్ హిందువులకు క్షమాపణలు చెప్పాలి

## 235 కోట్ల స్వామివారి నిధులు దుర్వినియోగం - జగన్ చేసేవి పరామర్శ యాత్రలా? శవయాత్రలా?



ప్రజాభూమి,పులివెందుల

కల్తీ నెయ్యి విషయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హిందువులకు క్షమాపణలు చెప్పాలి అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కలియుగ దైవం వెంకటేశ్వ ర స్వామి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి రసాయన రసాయనాలు వాడారని చర్చ జరుగుతుందన్నారు. జగన్ నెయ్యి కల్తీ జరగలేదు అని మాట్లాడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సిట్ దర్యాప్తులో జంతువుల కొవ్వు, వివిధ రసాయనాలు కలిపారని షీట్ నివేదిక తెలిపిందన్నారు. ఈ నివేదికలో దాదాపు 40 మంది పాత్ర ఉన్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది అన్నారు. అలాగే ఎన్డిటి రిపోర్టులో కూడా కల్తీ జరిగినట్లు స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. కల్తీ నెయ్యి విషయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తప్పు ఒప్పుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు క్షమాపణలు తెలపాలన్నారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో సీఎం అయిన వెంటనే వెంకటేశ్వర స్వామికి ప్రమా దం పుట్టకొచ్చిందని, ఏడుకొండలు ఉన్న తిరుమల ను రెండు కొండలు అని గెజిట్లో నోటిఫికేషన్ ద్వారా ఇవ్వాలనుకున్నారన్నారు కానీ భక్తులు వ్యతిరేకిం చడంతో ఆ నిర్ణయాన్ని మార్చుకున్నారన్నారు. వైకాపా నాయకులు పాలకమండలి సభ్యులు, టిటిడి అధికారులు దాదాపు 235 కోట్ల రూపాయ లు ఆక్రమాలు జరిగాయని, దోపిడీ చేశారని చెప్పకుండా జగన్ అంగీకరించకుండా కల్తీ లేదని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. లడ్డులో నెయ్యి వాసన వచ్చేందుకు పదార్థాలను కలిపారని నివేదికలో వెల్లడైనట్లు ఆయన తెలిపారు. హిందూ మనోభావాలు దెబ్బ తీయాలని,హిందువులు సర్వనాశనం చేయాలని దుష్టమైన ఆలోచనలతో కల్తీ జరిపారన్నారు.వైఎస్ జగన్ ప్రభుత్వంలో దేవలాలు,రథం లు, దేవతా మూర్తుల విగ్రహాలను ధ్వంసం చేసిన, కేసులు అరెస్టులు చేయకుండా హిందువుల పట్ల ఎలా ప్రవర్తించాడో అర్థమవుతుందన్నారు. ప్రపంచవ్యా ప్తంగా కుల దైవంగా వెంకటేశ్వర స్వామిని మొక్కు తారని అలాంటి వెంకటేశ్వర స్వామిని లెక్కచేయని జగన్ రాష్ట్ర ప్రజలను చేస్తాడా అని ఆయన ప్రశ్నించారు. వై వి సుబ్బారెడ్డి వ్యక్తిగత కార్యదర్శి చిన్న అప్పన్న టీటీడీలో కాంట్రాక్టర్లను చేర్చి అవకతవకలకు పాల్పడ్డారన్నారు. 235 కోట్ల రూపాయలు ఎవరి జేబులోకి వెళ్లిందో, జగన్ కు ఎంత చేరిందో ? పాలకమండలి సభ్యులకు ఎంత చేరిందో? సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. అప్రూవల్ గా మారిన టీటీడీ ఉద్యోగి కల్తీ జరిగిన మాట వాస్తవమని, లంచంగా తీసుకున్న నగదును కోర్టు ముందు ఇవ్వడం జరిగిందన్నారు. వైయస్ జగన్ పరామర్శించడానికి యాత్రల,శవయాత్రల పరామర్శించడానికి వెళ్ళినప్పుడల్లా పార్టీ కార్యకర్తలనుపొట్టనపెట్టుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఏకులానికి అన్యాయం జరిగిన తెలుగుదేశం పార్టీ సహించదని, వైయస్ జగన్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణలను తెలియచేయాలని డిమాండ్ చేశారు.

**రాయలసీమరైతులకు అదనంగా ఒక ఎకరాకు అయిన నీరు అందించారా?**

రాయలసీమ రైతులకు జగన్ ప్రభుత్వంలో అదనంగా ఒక ఎకరాకు అయిన నీరు అందించారా అని భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కూటమి ప్రభుత్వం నిలిపివేసిందని ప్రాజెక్టు పూర్తి చేయాలని మూడు రోజుల క్రితం వైకాపాల నాయకులు ఎత్తిపోతల పథకం వద్ద మాట్లాడారని ఆయన తెలిపారు .అయితే జగన్ ప్రభుత్వంలో పనులు నిలబెట్టాలని తెలంగాణ టిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి 2021లో కోర్టు ద్వారా స్టే తీసుకొని వస్తే అప్పటి మీ మంత్రులు, లాయర్లు స్టే ఎత్తివేయ కుం డా ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. వివేకా నంద రెడ్డి కేసులో వాదించడానికి ఢిల్లీ నుంచి కోట్ల రూపాయలను వెచ్చించి లాయర్లు తీసుకొచ్చారని, స్టే ఎత్తివేతకు ఒక లాయర్ ను నియమించాలని మీకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనంతపురం కడప కుప్పం వరకు కాలువల ద్వారా నీరు తెప్పించామన్నారు. గాలేరు నది పూర్తి చేసేందుకు దాదాపు 1300 కోట్ల రూపాయలు టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వంలో రాయలసీమ రైతులకు అదనంగా ఒక ఎకరాకు నీరు కూడా అందివ్వలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమం డాక్టర్ ముంతాజ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది



ప్రజా భూమి తొండూరు :

ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గర్భిణీ స్త్రీలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా రక్తపోటు, మధుమేహం, హీమోగ్లోబిన్ వంటి ముఖ్యమైన పరీక్షలను చేశారు. అలాగే మహిళా వ్యాధి నిపుణుల సేవలను అందించి, అవసరమైన వారిని ఉన్నత స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేశారు. గర్భిణీల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ ఈ శిబిరం ద్వారా గర్భిణీలకు లభించే వైద్య సేవలు, ప్రభుత్వ పథకాల ద్వారా అందే ఆర్థిక ప్రయోజనాలు, ఉచిత వాహన సేవలు మరియు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్య విద్య కార్యక్రమాల ద్వారా తల్లులు తమ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో, శిశువు ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్పష్టమైన సమాచారం అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారి విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, సమాజ ఆరోగ్య అధికారి ప్రసన్న, స్టాఫ్ నర్స్ అనూష, ల్యాబ్ టెక్నీషియన్ కుమారి, ఫార్మసీ అధికారి మోహన్ మూర్తి, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొని సేవలందించారు. వారి సమిష్టి కృషి వల్ల ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

# నేడు ఒంగోలు జాతి బండలాగుడు పోటీలు

## బండలాగుడు పోటీలు చూసేందుకు తరలిరండి

## -దేవిరెడ్డి సంజీవరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) జన్మదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు జాతి బండలాగుడు పోటీలు మంగళవారం నిర్వహిస్తున్నట్లు లింగాల మండల టిడిపి ఇన్చార్జి దేవిరెడ్డి సంజీవరెడ్డి తెలిపారు. లింగాల మండలం దొండ్లవాగు గ్రామ సమీపంలోని డి ఎస్ ఆర్ వేర్ హౌస్ సమీపంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొదటి బహుమతి లక్ష రూపాయలు జొన్నగడ్డల ధనుంజయ నాయుడు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. రెండో బహుమతి 80,000 రూపాయ లు సొంత నిధులు ఇవ్వనున్నట్లు అయిన తెలిపా రు. మూడో బహుమతి 60,000 తుమ్మలూరు గంగాధర్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. నాలుగో బహుమతి 50 వేల రూపాయలు, ఐదో బహుమతి 40 వేల రూపాయలు, ఆరో బహుమతి 30 వేల రూపాయలు,ఏడో బహుమతి ఇరవై వేల రూపాయలు, ఎనిమిదో బహుమతి 15,000 రూపాయలు, తొమ్మిదవ బహుమతి పదివేల రూపాయలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి యాంకర్ గా నారాయణస్వామి రానున్నట్లు ఆయన తెలిపారు.ఈ ఎద్దుల పందా లు చూసేందుకు ప్రతి ఒక్కరూ తరళి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అధ్వానంగా రోడ్లు, డ్రైనేజీలు

- దుర్వాసనలు వెదజల్లుతున్న పట్టించుకోని అధికారులు
- రోగాలను బారిన పడితే కారకులు ఎవరు
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని రోటరీ పురంలో రోడ్లు డ్రైనేజీలు అద్వానంగా ఉన్నాయని పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన ప్పుడు యుద్ధ ప్రాతిపదికన ఈ ఏరియాలో రోడ్లు డ్రైనేజీలు వేస్తామని చెప్పడం జరిగిందని ఆయన పదవీకాలం ఐదు సంవత్సరాల అయిపోయినా కూడా ఇంతవరకు రోటరీ పురం ప్రజల సమస్యను పట్టించకపోకపోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన రోటరీ పురం లో రోడ్లు డ్రైనేజీ సమస్యల గురించి ప్రజల తో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ పురం లో రోడ్లు డ్రైనేజీలు అద్వానంగా ఉన్నాయని ఆయన అన్నారు. రోడ్లు తొగి అలానే వదిలేయడం చాలా దారుణమన్నారు. డ్రైనేజీలు లేక కాలువలలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయన్నారు. మురుగునీరు ఎక్కువ నిల్వ ఉండడంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయినప్పుడు వెంటనే పనులు పూర్తి చేస్తామని చెప్పి ఇంతవరకు డ్రైనేజీ రోడ్లు వేయక పోవడం దారుణమన్నారు.రోటరీపురం ప్రజల అనుభవిస్తున్న ఇబ్బందులను చూస్తే బాధ వేస్తుం దన్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసేందుకు కూడా సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షులు బోనాల కాదర్ వల్లి, పులివెందుల మండలాద్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా, నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అద్యక్షులు విజయ,బీసీ సెల్ అద్యక్షులు నాగరాజు,పట్టణం ఉపాద్యక్షులు చంద్రబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకు లు సాయి, ప్రమోద్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెడబల్లి సుష్మా నియామకం



ప్రజాభూమి, వేంపల్లె

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా (బిజెఎమ్ఎమ్) నూతన రాష్ట్ర కమిటీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెడబల్లి సుష్మాను నియమించారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్. మాధవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్ రెడ్డి, కడప జిల్లా బీజేపీ అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి లకీ ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వర్తిస్తూ భారతీయ జనతా పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడమే తన లక్ష్యమని పెడబల్లి సుష్మా తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వ విజయాలు, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

# ధర్మవరంలో ఘనంగా కార్మిక శాఖ అర్ధ శతాబ్ది ఉత్సవాలు





ప్రజాభూమి, ధర్మవరం

భారత ప్రభుత్వం ఫిబ్రవరి 9వ తేదీన 1976 సంవత్సరంలో వెట్టి చాకిరి నిర్మూలన చట్టం ఏర్పాటు చేయడం జరిగిందని ధర్మవరం కార్మిక శాఖ అధికారి నరేష్ కుమార్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ.. ఈ చట్టం వల్ల విద్యాభ్యాసము, అవగాహన తక్కువ ఉన్న సందర్భంలో లక్షల మంది బానిస బ్రతుకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కావడానికి దోహద పడిందని అని అన్నారు. అందులో భాగంగా నేటికీ 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ధర్మవరం కార్మిక శాఖ, వస్త్రం వ్యాపార సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి కార్మికులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారి నరేష్ కుమార్ తో పాటు ధర్మవరం వస్త్ర వ్యాపార సంఘ సభ్యులు కోటి వెంకటేష్, భాషా భాయ్, శేషాద్రి రెడ్డి, మురళి, వేమ, బొట్టు శీను, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లి--చాగలమర్రి రహదారి విస్తరణకు ఎప్పుడో మోక్షం?

**మాజీ రాజ్యసభ సభ్యుడు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా. నర్రెడ్డి తులసి రెడ్డి**



ప్రజా భూమి, కడప సిటీ :

వేంపల్లి--చాగలమర్రి రహదారి విస్తరణ పనులకు మోక్షం ఎప్పుడొస్తుందంటూ మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డా. నర్రెడ్డి తులసి రెడ్డి ప్రశ్నించారు. సోమవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేంపల్లి--వీరపునాయునిపల్లి--ఎర్రగుంట్ల--ప్రొద్దుటూరు--కొర్రపాడు--రాజుపాలెం మీదుగా చాగలమర్రి వరకు విస్తరించే ఈ రహదారి విస్తరణకు దాదాపు రెండేళ్ల క్రితమే అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. మొత్తం 79 కిలోమీటర్ల పొడవు గల ఈ రహదారి విస్తరణకు రూ.1,321 కోట్ల వ్యయంతో అంచనాలు సిద్ధం చేశారని చెప్పారు. టెండర్లు కూడా పూర్తై, ఎన్ఎస్పీఆర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు కాంట్రాక్ట్ దక్కిందని గుర్తు చేశారు. అయితే, రెండేళ్లు గడిచినా ఇప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడానికి ప్రధాన కారణం భూసేకరణ ప్రక్రియ పూర్తికాకపోవడమేనని విమర్శించారు. జిల్లా అధికార యంత్రాంగం, ముఖ్యంగా జాయింట్ కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భూసేకరణను త్వరితగతిన పూర్తి చేసి, రహదారి విస్తరణ పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**స్మార్ట్ మీటర్లతో మీటర్ రీడర్లకు ఉపాధి ప్రమాదం**

రాష్ట్రవ్యాప్తంగా మూడు డిస్కంల పరిధిలో దాదాపు నాలుగు వేల మంది కరెంటు మీటర్ రీడర్లు గత 15 ఏళ్లుగా నామమాత్రపు వేతనాలతో పనిచేస్తున్నారని తులసి రెడ్డి తెలిపారు. అదాని సంస్థ అమలు చేస్తున్న స్మార్ట్ మీటర్ల కారణంగా వీరంతా ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మీటర్ రీడర్ల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని పేర్కొంటూ, వారిని కొనసాగించడమో లేదా ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడమో చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డా.సుబ్రహ్మణ్యం, ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేశు, నాగరాజు, ఐచర్ రమణ, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని సత్కరించిన మండల టిడిపి నేతలు



ప్రజాభూమి, సిద్దవటం,

నూతన పదవి బాధ్యతలు చేపట్టిన మండల ఎస్సై పోకల హారిక ను సోమవారం మండల టిడిపి నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై పోకల హారిక మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంతత వాతావరణం ఉండేటట్లు సహకరించాలని ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తొలి మండల ఎస్సైగా బాధ్యతలు తీసుకొని శ్రీశైల దక్షిణ ముఖ ద్వారం గా పేరుగాంచిన సిద్ధవటంలో విధులు నిర్వహించడం శుభ పరిమాణమని తెలిపారు టిడిపి మండల అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్ క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని రాజా నాయుడు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, బాలకృష్ణ సుబ్బరాయుడు, జ్యోతి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉచితం ముసుగులో అక్రమ ఇసుక రవాణా



ప్రజాభూమి, సిద్దవటం:

రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ పనులకు పెన్నా పరివాహ ప్రాంతాల ప్రజలకు ఉచిత ఇసుక వెసులుబాటు చేసింది ఉచితం ముసుగులో ప్రభుత్వ ఖజానా గండి కొడుతూ నిత్యం ట్రాక్టర్ల ద్వారా కడపకు ఇసుక రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్న అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు సిద్ధవటం మండలంలోని ఉక్కాయ పల్లె పెన్నా నది నుండి నిత్యం కడపకు అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తూ ఒక్కో ట్రాక్టర్ 6 వేలు రూ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రతిరోజు 50 ట్రాక్టర్లకు పైగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తు దళారి వ్యవస్థ గా మారిపోయిందని మా పంట పొలాలు పరిసర ప్రాంతాల్లో ఇసుక గోతులు తీస్తూ ఇసుక తరలింపు చేస్తున్నారని భూగర్భ జలాలు అట్టడుగు తరలిపోతున్నాయని అధికారులు పంట పొలాలు దృష్టిలో పెట్టుకొని అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని రైతులు తెలిపారు అక్రమ ఇసుక రవాణా పై సిద్ధవటం మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు వివరణ కోరగా మాచుపల్లి పెన్నా నది నుండి అక్రమ ఇసుక రవాణా జరగకుండా రహదారి తొలగింపు చేపట్టామని ఉక్కాయ పల్లె పెన్నా నది నుండి అక్రమ ఇసుక రవాణా తరలింపు జరగకుండా జెసిబి యంత్రంతో రహదారి పూర్తిగా తొలగింపు చేపట్టి అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# రహదారి విస్తరణ చేపట్టాలని వాహన దారుల విన్నపం



ప్రజాభూమి, సిద్దవటం:

రహదారి విస్తరణ పనులు చేపట్టి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని రాయలసీమ ఆటో ట్రేడ్ యూనియన్ కడప జిల్లా అధ్యక్షుడు కొండయ్య పేర్కొన్నారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని ప్రధాన రహదారి విస్తరణ పనులు గత వైసిపి పాలనలో ఆగిపోయాయని రహదారి ఇరువైపులా గోతులు ఉన్నాయని రహదారి విస్తరణ చేపట్టాలని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొండయ్య మాట్లాడుతూ సిద్ధవటం పోలీస్ లైన్ వద్ద నుండి దిగుపేట పెట్రోల్ బంక్ వరకు రహదారి విస్తరణ చేపట్టాలని ఈ రహదారిన విజయవాడ నెల్లూరు, బద్వేల్, ఉదయగిరి కావలి తదితర పట్టణాలకు అతి తక్కువ కిలోమీటర్ల వ్యవధిలో గమ్యం చేరుకోవచ్చని ప్రధాన రహదారి ఇరుకుగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని రహదారికి ఇరువైపులా ఉన్న గృహాలు తొలగించి విస్తరణ పనులు చేపట్టాలని ఆటో అసోసియేషన్ కార్మికుల తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప కార్యదర్శి వెంకటసుబ్బయ్య, కార్మికులు పుల్లయ్య, ఐవారయ్య తదితరులు పాల్గొన్నారు

# ఓం శాంతి భవనంలో ముందస్తు శివరాత్రి వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక ప్రజాపిత బ్రహ్మా కుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో ఓం శాంతి భవనంలో ముందస్తు శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించామని ఓం శాంతి నిర్వాహకులు విజయ, త్రివేణి, సౌమ్య లు తెలిపారు. ఈ సందర్భంగా 90వ త్రిమూర్తి శివ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ కార్యక్రమంలో కైలాసగిరిపై శివ--పార్వతులు, బ్రహ్మా--సరస్వతి, విష్ణుమూర్తి--లక్ష్మీనారాయణుల రూపాలు భక్తులకు దర్శనమిచ్చాయి. వేడుకలను వేంపల్లె పంచాయతీ ఈఓ నాగభూషణం రెడ్డి, ఓం శాంతి భవన్ నిర్వాహకులు కలిసి దీప ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శివరాత్రి పండుగ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై దర్శించుకున్నారు.

## విదేశాల్లో వెల్డింగ్ ఉద్యోగ అవకాశాల పై అవగాహన సదస్సు

ప్రజాభూమి,పులివెందుల

స్థానిక న్యాక్ లో నిరుద్యోగులకు విదేశాల్లో వెల్డింగ్ ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహి స్తున్నట్లు నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ ఒక ప్రకటనలో తెలియజే శారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృది సంస్థ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సంయుక్తంగా రాయలసీమ ప్రాంతం లోని నిరుద్యోగ యువత కోసం, ఇతరదేశాల్లో వెల్డింగ్,నిర్మాణరంగం నందు ఉద్యోగ అవకాశాలు మీద అవగాహన సదస్సు ను ఈనెల 12వ తేదీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పులివెందుల లోని నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్స్ట్రక్షన్లో వెల్డింగ్, నిర్మాణరంగం నందు విదేశాల్లో శిక్షణ ఇచ్చే సాఫ్కో ఇండస్ట్రియల్ ట్రైనింగ్, అసెస్మెంట్ వారి ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి 10వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ చదివి 19 సం నుండి 45 సంవయస్సు గల అభ్యర్థులు హాజరు అయ్యి సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరుకున్నారు.ఇతర వివరాలకు నాక్ బిల్డింగ్, పులివెందుల నందు లేదా 9000517637, 9701271158 ను సంప్రదించాలని ఆయన కోరారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 10 ఫిబ్రవరి 2025

## చిన్నశేషవాహనంపై శ్రీ వేణు గోపాల కృష్ణుడి అలంకారంలో కల్యాణ శ్రీనివాసుడు

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి:

శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీనివాసుడు శ్రీ వేణు గోపాల కృష్ణుడి అలంకారంలో చిన్నశేష వాహనంపై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

రెండో రోజు ఉదయం శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు ఒక్కరే ఐదు తలలు గల చిన్నశేష వాహనాన్ని అధిష్టించారు. చిన్నశేష వాహనం శ్రీవారి వ్యక్తరూపమైన పాంచభౌతిక ప్రకృతికి సంకేతం. కనుక ఈ వాహనం పంచభూతాత్మకమైన విశ్వానికి, అందులో నివసించే జీవునికి వరాలిస్తుంది. విశ్వం కన్పించే శ్రీవారి ప్రకృతి. విష్ణువు ఈ ప్రకృతికి ఆధారమై దాన్ని నడిపించేశక్తి. స్వామి విశ్వాన్ని రక్షించేవాడు కనుక శేషునిపై తానొక్కడే విహరిస్తాడు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు దర్శనమివ్వనున్నారు. వాహనసేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, కంకణబట్టార్ బాలాజి రంగాచార్యులు,టెంపుల్ ఇన్స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీనివాసమంగాపురం బ్రహ్మోత్సవాల్లో ఆకట్టుకుంటున్న విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి:

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా టీటీడీ చేపట్టిన విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. శ్రీనివాసమంగాపురం పరిసర ప్రాంతాలు, జాతీయ రహదారులు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు భక్తులను మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. ఇవి బ్రహ్మోత్సవాల వైభవాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్తూ పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సవంగా మారుస్తున్నాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా చిన్న, మధ్య, పెద్ద పరిమాణాల్లో సుమారు 75కు పైగా అద్భుతమైన ఇల్యూమినేషన్ బోర్డులు ఏర్పాటు చేశారు. నాలుగు మాడ వీధులలో గరుత్మంతుడిపై మహావిష్ణువు, లక్ష్మీదేవి, ఆభరణాల వేంకటేశ్వర స్వామి, వినాయకుడు, లక్ష్మీ, గజవాహనం, ఆదిశేషుడిపై మహావిష్ణువు, దశావతారాలు, అష్టలక్ష్మీ తదితర రూపాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. అదేవిధంగా, శ్రీనివాసమంగాపురం--చెర్లోపల్లి పరిసర ప్రాంతాల్లో దశావతారాలు, అష్టలక్ష్మీలు, శ్రీవేంకటేశ్వర స్వామి, మహావిష్ణువు--లక్ష్మీదేవి, గజవాహనంపై లక్ష్మీదేవి, శంఖు--చక్రాలు, ఏనుగులు, కమలాలు, వారాహావతారం, తోరణాలు, చిన్న లక్ష్మీదేవి రూపాలు, అభయహస్తం, వజ్రకిరీటం, కటిహస్తం, నైన్ వాట్స్ తోరణాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. చెర్లోపల్లి--శ్రీనివాసమంగాపురం, చంద్రగిరి--కాలూరు మార్గాలు, జాతీయ రహదారుల వెంట ఎల్.ఈ.డి లైట్లతో డిజైన్ చేసిన ఆర్చ్‌లు ఏర్పాటు చేశారు. పుదిపట్ల జంక్షన్, శ్రీనివాసమంగాపురం--తిరుపతి పరిసరాలు, ఆలయ పుష్కరిణి, ఆలయం లోపల మరియు వెలుపల, నాలుగు మాడ వీధులు, కార్ పార్కింగ్ ప్రాంతం, శ్రీనివాసమంగాపురం--నరసింగాపురం జంక్షన్, చంద్రగిరి బస్టాండ్, శ్రీనివాసమంగాపురం రైల్వే గేట్ తదితర ప్రాంతాలు రాత్రి వేళల్లో రజతంలా మెరిసిపోతూ బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక శోభను అందిస్తున్నాయి. బ్రహ్మోత్సవాల నిర్వహణకు మూడు నెలల ముందుగానే టీటీడీ ఎలక్ట్రికల్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది విద్యుత్ అలంకరణల ఏర్పాట్లను చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. శ్రీనివాసమంగాపురం అంతటా విద్యుత్ కాంతుల వెలుగులు భక్తుల హృదయాలను ఆకట్టుకుంటున్నాయి.

**వైమరిపిస్తున్న పుష్పాలంకరణలు :** శ్రీనివాసమంగాపురం ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు అలంకరణకు దాదాపు 10 టన్నుల పుష్పాలను వినియోగించనున్నారు. ఇందులో సంప్రదాయ పుష్పాలతో పాటు విదేశీ జాతుల పుష్పాలు కూడా ఉన్నాయి. వాహన సేవల సందర్భంగా స్వామి, అమ్మవార్లను సువాసనభరితమైన పుష్పాలతో విశేషంగా అలంకరించనున్నారు. ఆలయం ముందు వివిధ రకాల పుష్పాలతో ఏర్పాటు చేసిన స్వాగత తోరణాలు, స్వామి మరియు అమ్మవార్ల రూపాలను ప్రతిబింబించే పుష్ప బోర్డులు భక్తులను ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణల సమ్మేళనంతో శ్రీనివాసమంగాపురం ఆలయ పరిసరాలు దివ్య కాంతులతో వెలిగిపోతున్నాయి.

## నేషనల్ షూటింగ్ బాల్ కి దూసుకెళ్ళిన ఆరె స్కూల్ విద్యార్థిని



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

5వ సౌత్ జోన్ షూటింగ్ బాల్ నేషనల్ ఛాంపియన్ షిప్ సీనియర్ ఉమెన్స్ జరిగినటువంటి ఎంపిక పోటీలలో తిరుపతి జిల్లా కే.వి.బి.పురం మండలం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆరె కి చెందినటువంటి కే. కావేరి, 9 వ తరగతి విద్యార్థి డిసెంబర్ 24,25 వ తేదీలలో మదనపల్లి లో జరిగినటువంటి స్టేట్ లెవెల్ గేమ్స్‌లో మంచి ఆట కనబరిచి ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీం కి



సెలెక్ట్ అయింది. జనవరి 7, 8వ తేదీలలో ఎస్వీ యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ తిరుపతి లో కే. కావేరి ఆంధ్రప్రదేశ్ టీమ్ తరపున చక్కని ఆట తీరు కనబరిచింది. తమిళనాడు, కర్ణాటక స్టేట్ టీంలను ఢీ కొట్టి రన్నర్స్‌గా నిలిచారు. కావేరి తల్లిదండ్రులు కే. బాలయ్య , కే. అంజలి , పాఠశాల హెచ్ ఎం రామినాయుడు , పి టి ఏ శివ ప్రసాద్ మరియు సహచర ఉపాధ్యాయులు సహకారంతో సబ్ జూనియర్స్ లో తిరుపతిలో జరిగిన డిస్ట్రిక్స్ లెవెల్ షూటింగ్ బాల్ నందు సెలెక్ట్ అయి ఈ నెల 14,15 వ తేదీలలో గుంటూరు లో జరగబోయే స్టేట్ లెవల్ టీమ్ కి ఆడుతుంది. ఆరె పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సహచర ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

## వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ విశ్వ మానవ అధికార పరిషత్


ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ గారి అధ్యక్షతన జరిగిన ఆంధ్ర రాష్ట్ర కడప నగరంలో రాష్ట్ర స్థాయి అవార్డు సెమినార్ కార్యక్రమానికి డాక్టర్ అడ్వకేట్ ఎంఆర్ అండ్ సాది గారికి స్వాగతం పలికిన తిరుపతి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ కలాం ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా తిరుపతి జిల్లాలో కూడా వరల్డ్ హ్యూమన్ రైట్స్ నిరుపేదలకు సంబంధాలకు చాలా న్యాయం జరిగేలా పనిచేస్తుందని తెలిపినారు మన శ్రీకాళహస్తి ఏరియాలో కూడా ఎవరికి ఏమి ఇబ్బంది అన్యాయం జరిగినా మాకు ఫిర్యాదు చేస్తే మేము స్పందించి అవతల ఎంతటి వారైనా సరే పేదలకు సంబంధంలకు న్యాయం కురిసేలా మేము పనిచేస్తామని తెలిపినారు ఈ గ్రామ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలాల నుండి టీం సభ్యులు పాల్గొని విజయవంతం చేసినందుకు టీం సభ్యులకు ధన్యవాదాలు తెలిపినారు

# శివయ్య సన్నిధిలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు..

**శివయ్య భక్తుడు.. కన్నప్పకు..మొదటి రోజు ప్రత్యేక పూజలు - జంగమయ్య తిరునాళ్లకు శ్రీకాళహస్తి ముస్తాబు**



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో పదవ తారీకు నుంచి 23వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. మహాశివరాత్రి రోజున అన్ని రకాల రాహు కేతు పూజలు స్పెషల్ ఎంట్రన్స్ 50 రూపాయలు టికెట్లు రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు పూర్తిగా అంతరాలయ దర్శనం రద్దు చేయడం జరిగిందని భక్తులు గమనించాలని ఆలయ ఈవో బాపిరెడ్డి పేర్కొన్నారు.

**శివయ్య శివయ్య నీకు వందనాలయ్యా** :శివయ్య సన్నిధానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రేపటి నుంచి 23వ తేదీ వరకు స్వామి అమ్మవార్లకు నిర్వహించే అభిషేకాలు రద్దు చేయడం జరిగింది అని పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు సకాలంలో దర్శనం ఏర్పాట్లు చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే సూచనల ప్రకారం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని. వివిధ శాఖల అధికారుల సమన్వయంతో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.



**సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక అతిధులు. ఏర్పాటులు**

బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు శివయ్య సన్నిధానంలో నిర్వహించే ఆలయ సమీపంలో సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం



జరిగిందని, ప్రతిరోజు ప్రత్యేక ఆహ్వానితులు విచ్చేస్తారని స్థానికులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా నిర్వహించే చిన్నారుల నృత్యాలు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు కార్యక్రమాలు సజావుగా సాగుతాయని బ్రహ్మోత్సవాలు విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శ్రీకాళహస్తి శాసనసభలు బజ్జల సుధీర్ రెడ్డి. ఆలయ ఈవో బాపిరెడ్డి..ధర్మకర్త మండల చైర్మన్ కొట్టి సాయి ప్రసాద్ తెలియజేశారు

# అఖిలభారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:



ఫిబ్రవరి 12వ తేదీ జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ కోరారు. సోమవారం స్థానిక భవన నిర్మాణ కార్మికులతో, ఆటో కార్మికులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. విశాఖ ఉక్కు తో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణను ఆపాల న్నారు. కనీస వేతనం 30 వేలు రూపాయలు చెల్లించాల న్నారు. అంగన్వాడీ, ఆశ,మధ్యాహ్న భోజన పథకం, జశ్వీ, ఆర్పి తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ముఠా, ఆటో, బిల్డింగ్,తోపుడుబండ్లు, గిగ్ వర్కర్స్ మొదలైన అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలన్నారు. రైతు పంటలకు గిట్టుబాటు ధర,కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకంలో మార్పులను రద్దు చేయాలి. పట్టణ ప్రాంతాల్లోనూ అమలు చేయాలి. 200 రోజులు పని కల్పించాలన్నారు. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈపీఎఫ్ కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్, టైం స్కేల్ తదితర ఉద్యోగులని రెగ్యులరైజ్ చేయాలన్నారు. పై డిమాండ్ల కొరకు ఈనెల 26వ తేదీ జరిగే అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు ఈ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేశాండీ అరుణాచలం, గ్రీన్ అంబాసిడర్ సంఘం మండల కార్యదర్శి మునస్వామి. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిఎం తిరుమల రెడ్డి, కెవిపిఎస్ సత్య వేడు మండల కార్యదర్శి విజయభాస్కర్. ఆటో సంఘం నాయకులు మూర్తి, వెంకటేశులు, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు రామస్వామి,ఎల్లయ్య,ఆనందయ్య,పాండురంగన్,అన్బలగన్, మహబూబ్ బాషా, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా రైతు సంఘం జిల్లా సమితి సమావేశం బెల్లం కొండ శ్రీనివాసుల అధ్యక్షతన శ్రీకాళహస్తి రైతుసంఘం ఆఫీసు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ఈ సమావేశం లో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ. రామానాయుడు మాట్లాడుతూ జిల్లా లో ప్రధాన పంట వరి బస్తా కు 2500 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి మండలం లో దిగుబడిని బట్టి మహిళా సంఘాల మరియు రైతు ఉత్పత్తి దారులు సంఘాల ద్వారా వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని అలాగే



రైతులకు నూర్పిడి కావాల్సిన టార్పాలిన్స్ మరియు గోనె సంచులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఉపాదక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ వెంకటగిరి ఏరియా లో వనసంరక్షణ సమితి ఆధ్వర్యం లో ఉన్న జామ్ ఆయిల్ తోట ల అమ్మకాలు మిగిలిన పుల్లల అమ్మకాలు సమితి అధ్యక్షుల ఆధ్వర్యం లో జరగాలనీ తెలియచేశారు. రైతు సంఘం గౌరవాధ్యక్షుడు జి. మునిరత్నం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని అలాగే సబ్సిడీ ద్వారా నవధాన్యాలు సప్లై చేసి రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని కోరారు. జిల్లాకార్యదర్శి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి నెల 22 వ



తేదీన నిమ్మ రైతుల సదస్సు ను వేంకటగిరి లో నిర్వించాలని అలాగే మార్చి నెల లోపు అన్ని నియోజక వర్గాల్లో 100 గ్రామాల లో రైతు సంఘం సభ్యత్వం చేర్పించి నియోజక వర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జనమాల గురవయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తి వేడం సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థాన భూములు కౌలు రైతులకు ఇవ్వాలి. అలాగే అక్కడ ఉన్న అనాదీన భూములను సాగుచేస్తున్న రైతులకు ఇవ్వాలి. ఈ సమావేశం లో కరణం పాల్గుణ, ధనంజయలు, గోవింద స్వామి, సర్పంచ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య భవిష్యత్తుపై ప్రభావం చూపే బిల్లుపై సమగ్ర చర్చ అవసరం : ఎంపీ

ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి



జాతీయ విద్యా విధానం అమలు కోసం తీసుకువచ్చిన వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు--2025పై తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి పార్లమెంట్‌లో కీలక ప్రశ్నలు లేవనెత్తారు. ఈ బిల్లు ద్వారా ప్రతిపాదించిన కొత్త నియంత్రణ వ్యవస్థ జాతీయ విద్యా విధానం లక్ష్యాలను ఎలా సాధిస్తుందో తెలుపాలని కోరారు. విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థలను ఈ వ్యవస్థలోకి తీసుకువచ్చే స్పష్టమైన ప్రణాళిక ఏమిటి, విద్యా సంస్థల స్వయం ప్రతిపత్తి తోపాటు విద్యాసంస్థల్లోని అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ప్రభుత్వ లేదా సంస్థాగత ఒత్తిళ్లు లేకుండా స్వతంత్రంగా బోధన, పరిశోధన, ఆలోచనల వ్యక్తీకరణ చేయగలిగే అకడమిక్ ఫ్రీడం కాపాడేందుకు, విద్యా ప్రమాణాలను రక్షించేందుకు ఎలాంటి భద్రతా హామీలు ఉన్నాయో వెల్లడించాలని ఎంపీ కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుకంట మజుందార్ ఇచ్చిన సమాధానంలో బిల్లు ఉద్దేశ్యాలను మాత్రమే ప్రస్తావించి, వాస్తవ అమలు విధానం, దశలవారీ కాలపట్టిక, స్పష్టమైన భద్రతా చర్యలపై ఎలాంటి వివరాలు తెలుపలేదు. వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ అనే కొత్త సంస్థ ద్వారా ఉన్నత విద్యా సంస్థలకుస్వయం పాలన కల్పిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, అది ఎలా అమలవు తుందో, అందులో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏమిటో, అకాడమిక్ ఫ్రీడం చట్టబద్ధ రక్షణ ఉంటుందా అనే కీలక అంశాలపై స్పష్టత లేదన్నారు. ప్రస్తుతం ఈ బిల్లు రెండు సభల సంయుక్త కమిటీకి పంపించబడిన నేపథ్యంలో, ఉన్నత విద్యా వ్యవస్థపై దీర్ఘకాల ప్రభావం చూపే ఈ చట్టంపై సమగ్ర చర్చ, పారదర్శకత, స్పష్టమైన హామీలు అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి, విద్యా నాణ్యత, అకడమిక్ ఫ్రీడంను కాపాడే విధంగా ఈ బిల్లులో తగిన సవరణలు చేయాల్సిన అవసరం ఉందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి స్పష్టం చేశారు.

# తాగునీటి కోసం అవస్థలు పడుతున్న ప్రజలు

- **హైస్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు**
- **మాదన పాలెం పంచాయతీ కార్యదర్శి పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి**

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:




సత్యవేడు మండలం లోని మాదనపాలెం గ్రామంలో గత 10 రోజులకు పైగా తాగునీటి కోసం స్థానిక ప్రజలు, విద్యార్థులు అవస్థలు పడుతున్న సకాలంలో తాగునీటి వసతిని సిపిఎం పార్టీ మాజీ జిల్లా కమిటీ సభ్యులు దేశాండి అరుణాచలం కల్పించాలన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో దేశాండి అరుణాచలం మాట్లాడుతూ10 రోజుల క్రితం పంచాయతీ నీటి సరఫరా చేసే మోటారు కాలిపోవడంతో మోటారుకు సకాలంలో మరమత్తులు చేపట్టాల్సిన పంచాయతీ కార్యదర్శి, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన స్థానిక ప్రజలు, హైస్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష వైఖరి వలన ప్రత్యామ్య మార్గాలు ఏర్పాటు చేయకుండా స్థానిక ప్రజలను విద్యార్థులను తాగునీటి కోసం ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శలు చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మాదన పాలెం పంచాయతీ కార్యదర్శి పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చొరవ తీసుకుని వెంటనే ప్రత్యామయ్య ఏర్పాటు ద్వారా నీటి సరఫరా కొనసాగించాలనీ డిమాండ్ చేశారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించకపోతే గ్రామ ప్రజలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు

# ప్రకృతి వ్యవసాయ సాగు విధానం, విస్తరణ పై రైతులు, మహిళాసంఘ సభ్యులతో చర్చ

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



ప్రకృతి వ్యవసాయ సాగు విధానం విస్తరణ, ప్రకృతి వ్యవసాయ సాగు విధానం లో ఎదురయ్యే సమస్యలు, రైతు సాధికార సంస్థ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు, కార్యకర్తల సమస్యలను తెలుసుకునేందుకు ప్రకృతి వ్యవసాయ శాఖ గుంటూరు ప్రధాన కార్యాలయం నుంచి హెచ్ఆర్ అండ్ జెండర్ ఆడిట్ విభాగం నుంచి కన్సల్టేషన్ జెండర్ అరుణ జట్టు సోమవారం తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలోని కుప్పంబాదూరు సందర్శించారు. కుప్పం బాదూరులోని కమ్యూనిటీ హాల్లో రైతులు మహిళా సంఘం సభ్యులతో పాటు రైతు సాధికార సంస్థ కార్యకర్తలతో వేరేవేరుగా చర్చించారు ఈ చర్చల్లో ప్రకృతి వ్యవసాయ సాగు విధానానికి రసాయనిక ఎరువుల వినియోగ సాగు గల తేడాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘ సభ్యులను



సంఘంలో సభ్యులుగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలపై ఆరా తీశారు. పెరటి తోటలు సాగు ద్వారా ఆర్థిక, ఆరోగ్య అభివృద్ధితోపాటు ప్రయోజనాలను చర్చించారు. కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, విస్తరణలో ముందుకెళ్లడానికి ఎదురవుతున్న ఆటంకాలపై ఆరా తీశారు. ఈ క్రమంలోనే ప్రకృతి వ్యవసాయ విధాన విస్తరణలో తీసుకోవలసిన తీసుకోవాల్సిన పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే రైతులను పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయ సాగు వైపు ప్రోత్సహించలేకపోవటానికి గల కారణాలను తోపాటు పూర్తి స్థాయిలో విస్తరణ చేయాలంటే ఏ విధంగా ముందుకు వెళ్లాలో అన్న అంశాలపై చర్చించారు. మార్కెటింగ్ పై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కాలానికి అనుకూలంగా ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలంటే ప్రకృతి వ్యవసాయ సాగుతోనే సాధ్యమవుతుందని తద్వారా మానవుని ఆరోగ్యమే కాకుండా భూమి ఆరోగ్యం కూడా చక్కగా ఉంటుందని చెప్పారు. రైతులను పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయ విధానవైపు ప్రోత్సహించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ గుంటూరు కార్యాలయం నుంచి శ్రీకర్, హైదరాబాద్ కార్యాలయం నుంచి ప్రశాంతి విశాఖపట్నం కార్యాలయం నుంచి హేమలత తిరుపతి జిల్లా అదనపు డిపిఎం పట్టాభిరెడ్డి, తిరుపతి జిల్లా హెచ్ఆర్ అండ్ జెండర్ గీతారాణి, మోడల్ మండల టీం లీడర్ విమల ఎస్ ఆర్ పి భానుమూర్తి రైతు సాధికార సంస్థ కార్యకర్తలు రైతులు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# చిగురువాడలో నూతన సీసీ రోడ్డుకు భూమి పూజ



## -ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

చంద్రగిరి నియోజకవర్గ తిరుపతి రూరల్ మండలం చిగురువాడ పంచాయతీలో నూతన సీసీ రోడ్లకు ఘనంగా భూమి పూజ చేశారు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధిని పట్టించుకోని గత వైసిపి ప్రభుత్వం .కూటమి ప్రభుత్వ రాకతో పంచాయితీలలో అభివృద్ధితో కూడిన పరిపాల కొనసాగుతుందన్నారు. పంచాయతీ నిధులు ద్వారా 5లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డుకు భూమిపూజ చేసి... పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి - చిత్తూరు:

చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని సోమవారం జిల్లా ఏ ఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ప్రజల నుండి 52 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో



ఆలస్యం లేకుండా, వాటిని సమర్థవంతంగా తీర్చాలంటూ, అడిషనల్ఎ స్పీ గారు అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు దారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చి, అడిషనల్ ఎస్పీని, చిత్తూరు సబ్-డివిషన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ని కలిసి తమ సమస్యలను వినిపించారు. ఫిర్యాదులకు స్పందిస్తూ, బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్, సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 52 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు చీటింగ్ -- 1, సైబర్ క్రైమ్ - 2, కుటుంభ తగాదాలు -- 5, వేదింపుల -- 4, భర్త వేదింపులు -1, భూ తగాదాలు -- 13, డబ్బు తగాదాలు -- 12, చిన్న తగాదాలు -- 3 ఆస్తి తగాదాలు -- 11. ఫిర్యాదులన్నింటిపై చట్టపరమైన విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా సమస్యలు పరిష్కరించాలంటూ స్పష్టం చేశారు.

# నకిలీ వెబ్ సైట్ ను నమ్మకండి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సంబంధించిన

## వెబ్ సైట్‌ను వాడండి: ఆలయ ఈవో బాపిరెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానము కు సంబందించి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ద్వారా నకిలీ వెబ్‌సైట్ ను సృష్టించి, భక్తులను మోసం చేస్తున్నట్లు దేవస్థానము దృష్టికి వచ్చినది. ఈ నేపథ్యంలో భక్తులందరూ అప్రమత్తంగా ఉండాలని దేవస్థానంకోరడమైనది. ఈ విషయమై భక్తులు అందరూ అధికారిక వెబ్‌సైట్ మాత్రమే వినియోగించుకొనవలసినదిగా తెలియచేయడమైనది. శ్రీస్వామి అమ్మవార్ల దర్శన టికెట్లు, ఆర్జిత సేవలు, రాహుకేతు పూజా టిక్కెట్స్, వసతి. విరాళాల కోసం కేవలం శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానము అధికారిక వెబ్ సైట్ ను మాత్రమే సందర్శించాలి. భక్తులకు తెలియచేయునది ఏమనగా సోషల్ మీడియా ప్రకటనలు లేదా దళారుల ద్వారా టికెట్లు బుక్ చేసుకోవద్దు. ఇలాంటి మోసగాళ్లకు నగదు చెల్లించి మోసపోవద్దని విజ్ఞప్తి. ఈ దేవస్థానముపై నకిలీ వెబ్‌సైట్లు సృష్టించే వారిపై ఇప్పటికే పలు కేసులు నమోదు చేయడం జరిగింది. భక్తులు తమ వ్యక్తిగత సమాచారాన్ని, బ్యాంకు వివరాలను అపరిచిత వెబ్‌సైట్లలో నమోదు చేయవద్దని ముఖ్యముగా కోరుతున్నాము. పై విషయమును మీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్యమాల ద్వారా యావన్మంది భక్త జనవాళికి తెలియజేసి శ్రీ స్వామి అమ్మవార్ల కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని తెలియజేయడమైనది.

# కమ్మ అంటే ఒక నమ్మకం,ఒక చేయూత, పదిమందికి ఆదర్శం



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

కమ్మవారు ద్రావిడ కులానికి చెందినవారు,పూర్వం వీరు యోధులు మరియు రాజులుగా ఉండేవారు గుండ్లకమ్మ,పేరికమ్మ(కృష్ణానది) నదుల మధ్య ప్రాంతం (కమ్మనాడు) వీరి మూలస్థానంగా పరిగణించబడుతుంది. చారిత్రకంగా వీరు బౌద్ధ మత ప్రచారంతో సంబంధం కలిగిన వారని, గంగానది పరివాహక ప్రాంతం నుండి కృష్ణా తీరానికి వలస వచ్చిన వారిగా కొందరు చరిత్రకారులు అభిప్రాయపడతారు. వ్యవసాయం మరియు భూమిపై ఆధిక్యతతో,ఈ కులం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది. వీరిని శూద్రులుగా వక్రీకరించినప్పటికీ, చారిత్రకంగా వీరు ఎప్పుడు వివక్షకు గురి కాలేదు, పైగా ఆధిపత్య కులంగా గుర్తింపు పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జనాభాలో సుమారు 5% శాతం మంది ఉన్న ఈ కులం ఆధునిక రాజకీయాల్లో, వ్యాపార రంగంలో (ముఖ్యంగా సినిమా,మీడియా, విద్య, వ్యవసాయం) అత్యంత ప్రభావవంతంగా ఉంది. కమ్మ సామాజిక వర్గం నుంచి బలమైన రాజకీయ నాయకులు , ముఖ్యమంత్రులు మరియు పారిశ్రామికవేత్తలు ఉద్భవించారు. సీందమంగళం,శ్రీ పెరంబదూరు ,తమిళనాడు లో జరుగు మహా కమ్మవారి సమావేశానికి తిరుపతి జిల్లా,కె.వి.బి పురం మండలం,ఎగువపుత్తూరు గ్రామం టిడిపి పార్టీ నాయకులు శోభిళ్ళ నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో దాదాపు 50 మంది సభ్యులు బయలుదేరారు.

# బీసీల సింహా గర్జనను జయప్రదం చేయండి

## బీసీవై పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కో- కన్వీనర్ హిమబిందు పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

విజయవాడ వేదికగా జరిగే బీసీల సింహగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీవై పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కో-కన్వీనర్ హిమబిందు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సోమవారం బీసీవై పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు. సింహ గర్జన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన హిమబిందు మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 79 ఏళ్ళు గడుస్తున్నా బీసీలు ఇప్పటికీ రాజ్యాధికారానికి ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలైన ఎస్సీ ఎస్టీలది అదే పరిస్థితని వాపోయారు. బడుగుల్లో ఐక్యత లేకపోవడం వల్లే అగ్రవర్ణాలు నానాటికీ అణచివేతకు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బడుగులు మేల్కొని రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. 'సింహ గర్జన-చలో విజయవాడ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. వంకా రమణయ్య, రామచంద్రయ్య, ఈశ్వర్, సునీల్, సురేష్, రఘు, గురవయ్య, బాలకృష్ణ, రామయ్య, మురగయ్య, చెంచయ్య, బత్తెయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 12న జరగనున్న సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ, సిఐటీయూ నేతలు పిలుపులి



ప్రజా భూమి ప్రతినిధి :రేణిగుంట

తిరుపతి జిల్లా రేణిగుంట పట్టణంలో కార్మిక గళం వినిపించింది. ఈ నెల 12న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను పురస్కరించుకుని, ఏఐటీయూసీ, సిఐటీయూ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రేణిగుంటలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పార్టీ జెండాలతో ప్రధాన వీధుల గుండా ఉత్సాహవంతంగా సాగింది. ఈ సందర్భంగా నేతలు వైయస్ మణి వి కార్తీక్ సెల్వరాజ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా నిప్పులు చెరిగారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకువస్తూ అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడాన్ని ఖండించారు. దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధానాలను నిరసిస్తూ, కార్మికుల హక్కుల రక్షణ కోసం అందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఏఐటీయూసీ:లి జిల్లా సహాయ కార్యదర్శి వై.ఎస్. మణి, నియోజకవర్గ అధ్యక్షులు వి. కార్తీక్, నాయకులు చంద్రకళ, సుబ్బరాజు, రమణ, గంగాధరం, పెంచలయ్య - లిసిఐటీయూ:లి నాయకులు సెల్వరాజ్, ఎఐటియుసి సెల్వ రజాక్, పార్టీ సీనియర్ కామ్రేడ్ మురళి, తరుణ్, భాను, హరి, శివగామి మణి చంద్రయ్య రవీంద్ర కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# తడ--శ్రీకాళహస్తి ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## ద్విచక్ర వాహనం లారీని ఢీకొని గ్రామ రెవెన్యూ అధికారి నితిన్ మృతి



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని తలారి వెట్టు బస్టాండ్ దగ్గర ఆదివారం రాత్రి 10.15 గంటల సమయంలో తడ--శ్రీకాళహస్తి ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వరదయ్యపాలెం మండలం రామిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన నితిన్ అనే యువకుడు సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. నితిన్ కాంబాకం గ్రామంలో గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. వివరాల ప్రకారం, బస్‌స్టాప్ వద్ద నిలిపి ఉంచిన లారీలో కొంతమంది రైతులు వరి బస్తాలను లోడ్ చేస్తున్నారు. అదే సమయంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న నితిన్, అదుపుతప్పి లారీని వెనుక వైపు ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో నితిన్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న బి. ఎన్ కండ్రిగ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారని తెలిపారు. నితిన్ మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడికి ఇద్దరు చిన్న పిల్లలు ఉండడంతో కుటుంబంలొ విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు కోరారు

# నిరంతర విద్యుత్ సరఫరాకు శ్రీకారం: బండారుపల్లి లో కొత్త బ్రేకర్ ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

తిరుపతి జిల్లాఏర్పేడు మండల పరిధిలోని బండారుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 11కెవి 24 గంటల త్రీ-ఫేజ్ బ్రేకర్ సోమవారం విజయవంతంగా ప్రారంభమైంది (చార్జ్ చేయబడింది). ఈ సౌకర్యం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రాంతాలకు నాణ్యమైన మరియు అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందనుంది. ఈ సందర్భంగా తిరుపతి ఎస్ఈ వి. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ బ్రేకర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కన్స్ట్రక్షన్ విభాగం ఈఈ పి. బాలాజీ, డీఈఈ వి. సతీష్, ఏఈఈ సి. రవిచంద్ర బాబు, ఆపరేషన్/రూరల్ ఈఈ చిన్నరెడ్డప్ప మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. నూతన బ్రేకర్ ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం

## -పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

### -ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుండి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ గుంటూరు రవి కుమార్, డీఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభన్ బాబు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రశంసలు

ప్రజాభూమిప్రతినిధి - నగరి

బాల్‌బాడ్మింటన్ క్రీడలో ప్రతిభ కనభరచి జూనియర్ స్థాయిలో జాతీయ జట్టుకు ఎంపికైన తేజేష్‌ను, సబ్‌జూనియర్ స్థాయిలో ప్రతిభ కనభరచిన లక్ష్మనారాయణ, రక్షణ్‌లను, కోచ్ గోపిని నగరి బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు సోమవారం సత్కరించారు. నగరి నుంచి జాతీయ స్థాయికి, అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ రవిబాబు, అధ్యక్షులు మోహన్ తెలిపారు. క్రీడాకారులను తీర్చిదిద్దడంలో కోచ్ ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు. ప్రతిభ చూపే క్రీడాకారులకు అసోసియేషన్ తరపున ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి నిజాం, మురుగన్, క్రీడాకారులు సిద్దిక్, ఇగ్జాజ్, జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు

## చంద్రబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి - కిలివేటి సంజీవయ్య

ప్రజాభూమి ప్రతినిధి: నాయుడు పేట పట్టణం



తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో కల్తీ జరిగిందంటూ అసత్య ఆరోపణలు చేసి, స్వామివారి ప్రతిష్టను అలాగే కోట్లాది మంది భక్తుల మనోభావాలను చంద్రబాబు నాయుడు తీవ్రంగా దెబ్బతీశారని సులూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విమర్శించారు. నాయుడుపేటలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవయ్య మాట్లాడుతూ, రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడినీ, భక్తుల విశ్వాసాలనూ వాడుకోవడం చంద్రబాబు దుర్మార్గపు ఆలోచనలకు నిదర్శనమన్నారు.. తిరుమల లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని దేశంలోనే ప్రతిష్టాత్మక సంస్థలైన ల్యాబ్‌లు స్పష్టంగా నిర్ధారించాయని తెలిపారు. అయినప్పటికీ, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చంద్రబాబు ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు. ఈ వ్యాఖ్యలతో ప్రజలతో పాటు కోట్లాది వెంకటేశ్వర స్వామి భక్తులు తీవ్రంగా చీదరించుకున్నారని అన్నారు. ప్రజల దృష్టిలో పూర్తిగా నమ్మకాన్ని కోల్పోయిన చంద్రబాబు, తన అబద్ధాలను నిజాలుగా చూపించేందుకు ఇంకా ఎన్ని కుట్రలు చేస్తున్నారో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇకనైనా వాస్తవాలను అంగీకరించి, ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కిలివేటి సంజీవయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎండీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, మండల కన్వీనర్లు ఒట్టూరు కిషోర్ యాదవ్, పదార్తి హరినాథ్ రెడ్డి, నాయకులు కటకం జయరామ్మయ్య, రత్న తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యండి సీఐటీయూ



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

పిచ్చాటూరు మండలం కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను, చట్టాలను కాలరాసే విధంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ సార్వత్రిక సమ్మె గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం కేంద్రంలో మోడీ తీసుకొచ్చిన లేబర్ కోడ్ లు కార్మికుల పాలిట మరణ శాసనంగా మారనున్నాయన్నారు. కార్మికులను కట్టు



బానిసలుగా చేసే లేబర్ కోడ్ ల రద్దుకు, పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రక్షించుకునేందుకు సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలనీ, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, విఒఎ, ఆర్‌పి తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, ముఠా, ఆటో బిల్డింగ్, తోపుడుబళ్ళు, గ్రిగ్ వర్కర్స్ లాంటి అసంఘటిత రంగ కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ, ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లుసీఐటీయూ నారాయణవనం మండలం నాయకులు ఆరు ముని శంకర్ వెంకటేశులు రమణ సుబ్బలక్ష్మి కమలమ అలివేలమ్మ కైలేస్సమ్మ ఎల్లమ్మ దేశమ్మ తదితరులు పాల్గొన్నారు

# బాల్ బాడ్మింటన్‌లో మెరిసిన నగరి తేజం

## జాతీయ బాల్‌బాడ్మింటన్ జట్టులో స్థానం

ప్రజాభూమిప్రతినిధి - నగరి

బాల్యం నుంచే ప్రతి ఒక్కరిలో సాధారణంగా ఏదో రంగంపై ఆశక్తి ఉంటుంది. దానిని సరైన సమయంలో గుర్తించి మంచి శిక్షణ ఇస్తే వారు ఏ గ్రామంలో జన్మించినా జాతీయ స్థాయికి ఎదుగుతారనడంలో అతిశయోక్తి లేదు. సరిగ్గా ఇదే నిరూపించుకున్నాడు నగరి పట్టణానికి చెందిన చంద్రమోహన్--మాలతి దంపతుల కుమారుడు తేజేష్. ఇతనికి బాల్ బ్యాడ్మింటన్ క్రీడపై ఉన్న ఆశక్తిని ప్రాథమిక స్థాయిలో గుర్తించిన వ్యాయామ ఉపాధ్యాయులు దానిని సానబెట్టడంతో జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోను రాష్ట్రం తరపున పాల్గొని రాష్ట్రాన్ని విజేతగా నిలపడంలో భాగస్వామి అయ్యాడు. చక్కని ఆటతీరును ప్రదర్శిస్తూ పతకాలు దక్కించుకున్నాడు. నిరంతర సాధన, శిక్షణ పొందితే క్రీడల్లో సాధించవచ్చని నిరూపిస్తున్నాడు. ప్రతిభ చూపి జాతీయ జట్టులో స్థానం పొందడంతో మార్చి నెలలో మలేషియా, థాయ్‌లాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ బాల్‌బ్యాడ్మింటన్ సీరిస్‌లో పాల్గొనున్నాడు.






**తేజ సాధించిన పతకాలు :** 2023 సెప్టెంబరులో బిలాయ్‌లో జరిగిన 42వ సబ్ జూనియర్ నేషనల్ బాల్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో మెరిట్ సాధించాడు. 2023 అక్టోబర్‌లో అనంతపూర్‌లో జరిగిన 9వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో మెరిట్ సాధించాడు. 2024 సెప్టెంబర్‌లో అన్నవరంలో జరిగిన 9వ సబ్‌జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో మెరిట్ సాధించాడు. 2024 అక్టోబర్‌లో రోతక్ జరిగిన 42వ సబ్‌జూనియర్ నేషనల్ బాల్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో మెరిట్ సాధించాడు. 2024 అక్టోబర్‌లో రోతక్ జరిగిన 42వ సబ్‌జూనియర్ నేషనల్ మిక్స్‌డ్ డబుల్స్ బాల్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో మెరిట్ సాధించాడు. స్టార్ ఆఫ్ **ఇండియాగా గుర్తింపు పొందాడు.**

’ 2024 అక్టోబర్‌లో విశాఖపట్నం జరిగిన 9వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో మెరిట్ సాధించాడు

’ 2024 నవంబర్‌లో రాజమండ్రిలో జరిగిన 68వ ఎస్‌జీఎఫ్ సబ్‌జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో మెరిట్ సాధించాడు

’ 2025 సెప్టెంబర్‌లో అనంతపురంలో జరిగిన 10వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో మెరిట్ సాధించాడు

’ 2026 జనవరిలో తమిళనాడు ఈరోడ్ ఎక్సెల్ కళాశాలలో జరిగిన 42వ సబ్ జూనియర్ నేషనల్ బాల్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో మెరిట్ సాధించి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. మార్చి నెలలో మలేషియా, థాయ్‌లాండ్‌లో నిర్వహించే అంతర్జాతీయ టెస్ట్ సీరిస్‌కు పాల్గొనున్నాడు.

**అందరి సహకారంతోనే సాధ్యం :** వీధిలో బ్యాట్ పట్టుకుని ఆడుతున్న నన్ను గుర్తించి వ్యాయామ ఉపాధ్యాయులు గోపి బాల్ బాడ్మింటన్‌లో తర్ఫీదు ఇచ్చారు. ఆటలోని మెళకువలు నేర్పారు. ప్రతి టోర్నమెంట్‌కు తీసుకెళ్లి పాల్గొనేలా చేశారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారి ఆటతీరును ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం వచ్చింది. నగరి బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ రవిబాబు, అధ్యక్షులు మోహన్, కార్యదర్శి నిజాం శిక్షణలో ఎంతో ప్రోత్సాహం అందించారు. మాజీ మంత్రి ఆర్కేరోజా టీం సభ్యులందరికీ ఆర్థికంగా సహకారం అందించడంతో తొలిసారి విజయనగరంలో జరిగిన అంతరాష్ట్ర పోటీల్లో పాల్గొన్నాం. నేను రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాను. అప్పటి నుంచి నిరంతర సాధన చేస్తూ పోటీల్లో పాల్గొంటున్నాను. అంతర్జాతీయ పోటీల్లోను రాణించాలన్నదే నా ఆశయం.

-- తేజ, నగరి.

# గంజాయి అక్రమ వ్యాపారం, రవాణా కేసులలో క్రిమినల్ అరెస్ట్

### -9 గంజాయి, 3 గేమింగ్ యాక్టు కింద కేసులు కలవు.

### -ముద్దాయిపై త్వరలోనే పీడీ యాక్ట్ కూడా నమోదు

ప్రజాభూమి ప్రతినిధి - చిత్తూరు:



చిత్తూరు జిల్లా నందు యువత గంజాయి మత్తుకు బానిసలు కాకుండా, గంజాయి విక్రయాలను నివారించాలని చిత్తూరు జిల్లా ఎస్.పి. శ్రీ తుషార్ దూడి, ఆదే శాల మేరకు చిత్తూరు జిల్లా నందు గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమంలో చిత్తూరు డీఎస్పీ శ్రీ టి.సాయినాథ్ గారి ఆధ్వర్యంలో గంజాయి అక్రమ వ్యాపారం, రవాణా కేసులలో అరెస్ట్ కాకుండా తప్పించుకు తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ గురించి సమాచారం అందడం జరిగినది. పూతలపట్టు ఇన్స్పెక్టర్ గోపి వివరాల మేరక 9 వ తేదీ సోమవారం ఉదయము 12 గంటలకు, పూతలపట్టు మండలం, వడ్డిపల్లి క్రాస్, చిత్తూర్ - పీలేర్ హైవే రోడ్డు నందు ముద్దాయిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. సదరు ముద్దాయి మోహన్ బాబు అను వ్యక్తి వైజాగ్ నుండి అక్రమంగా గంజాయిని తీసుకొని వచ్చి అమ్ముతూ తన కుటుంబాన్ని కూడా ఈ వృత్తిలోనికి దింపి అక్రమంగా డబ్బు సంపాదించడమే ధ్యేయంగా ఇతడు యొక్క కార్యకలాపాలు చేస్తూ ఉన్నాడన్నారు. గతములో ఇతడు పలుమార్లు అరెస్టు అయి జైలకు కూడా వెళ్ళినాడన్నారు. ఈ వ్యక్తి మరలా నేరము చేయకుండా ఉండుటకు సదరు వ్యక్తిపై త్వరలోనే పీడీ యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. చిత్తూర్ జిల్లా, బండపల్లి గ్రామం, తండ్రి పేరు లేట్ త్యాగరాజులు టప్పాల మోహన్ బాబు, వయస్సు 55 సం.లు, గతంలో ఈ ముద్దాయి పై పూతలపట్టు, జి డి నెల్లూర్, యాదమర్రి, తుని (తూర్పు గోదావరి జిల్లా), గూడెం (అల్లూరి సీతారామరాజు జిల్లా) పోలీస్ స్టేషన్ల పరిదిలో 9 గంజాయి మరియు 3 గేమింగ్ యాక్టు కేసులు వుండి జైలుకు కూడా వెళ్లడం జరిగినది. ఇతనిపై పూతలపట్టు పోలీస్ స్టేషన్ లో సస్పెక్ట్ షీట్ కూడా వుందన్నారు. సదురు ముద్దాయిని పట్టుకొనుటలో ప్రతిభ కనబరిచిన పూతలపట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోపి, వారి సిబ్బందిని చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి, ఎస్ డి పి ఓ చిత్తూరు శ్రీనాథ్ అభినందించి, రివార్డులను ప్రకటించారు.

# ప్రజా సమస్యలు తీర్చడానికే... మీ ముందుకు వస్తున్నా: ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి ప్రతినిధి, పాకాల



పాకాల మండలం సామిరెడ్డి పల్లి పంచాయతీ, తోటపల్లి గ్రామంలో మురుగు కాలువలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలియడంతో స్పందిం





చిన ఎమ్మెల్యే 12 లక్షల జడ్పీ నిధులతో మురుగు కాలువల నిర్మాణం పనులు చేపట్టిన కూటమి ప్రభుత్వం. సమస్య తెలిసిన రోజుల వ్యవధిలోనే మురుగు కాలువలు వేసి పరిష్కరిం చాము. గ్రామంలో మురుగు కాలువలు ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు.

# ఫీజు రియంబర్స్మెంట్ పై అసెంబ్లీలో మాట్లాడండి: ఎస్ఎఫ్ఐ ..!

**పెండింగ్ లోఉన్న రూ.7000 కోట్లు ఫీజు బకాయిలు విడుదల చేయాలి..**




ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

రాష్ట్రం లో పెండింగ్ లో గత 7 క్వాటర్స్ బకాయిలు 7000 వేల కోట్ల రూపాయలు ఇవ్వకుండా విద్యార్థుల చదువులు సక్రమంగా కొనసాగడం లేదని ఈ అంశం పై బడ్జెట్ సమావేశాలలో మాట్లాడాలని సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులుకి వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు భగత్ రవి, జిల్లా అధ్యక్షురాలు పి. పవిత్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ ఆలస్యం కావడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,ఫీజులు చెల్లించలేక చదువులు మానేసే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 7వేల కోట్లకు పైగా ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్నటువంటి విద్యార్థులు లక్షల్లో ఉన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ ,పోస్ట్ గ్రాడ్యుయేషన్ వంటి కోర్సులు చేస్తున్న విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో ఉన్నారు . గత రెండు సంవత్సరాలుగా 7000 కోట్ల రూపాయలు బకాయిలు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థులు పరీక్షా సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థల తో పాటు ప్రభుత్వ కళాశాలలో కూడా ఉంది. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మొత్తాన్ని విడుదల చేయాలని ఎటువంటి షరతులు లేకుండా అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే ని కోరారు . ఈ విషయం వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఫీజు రియంబర్స్మెంట్ మీద చర్చించి బకాయిలు విడుదల అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటలక్ష్మి, రవీంద్ర, శ్రీనివాసులు తిరుపతి సిటీ కమిటీ సభ్యులు అజయ్,మార్కండేయులు , మారుతి తదితరులు పాల్గొన్నారు.

# వజ్ర సంకల్పంతో ముందుకు వెళ్ళాలి

## -వజ్రం కిషోర్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి, టిడిపి

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కులాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ అలజడులు సృష్టించాలని చూస్తున్న వైసీపీ కుటిల రాజకీయ ఎత్తుగడలకు ఎప్పటికప్పుడు అడ్డుకట్ట వేస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు వజ్ర సంకల్పంతో ముందుకు వెళ్ళాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ పిలుపునిచ్చారు. కొంతమంది జగన్ రెడ్డి లాంటి వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కులం, మతం, ప్రాంతాన్ని వాడుతూ మనమధ్య విభజన తెచ్చి తమ పబ్బం గడుపుకోవాలనుకునే కుతంత్రాలను ప్రజలకు తెలియ పరచి వైసిపి యొక్క అరాచక సంస్కృతిని కూకటి వేళ్ళతో పెకలించి సమూలంగా నాశనం చేయడానికి ప్రతీ ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త సైనికుడిలా క్రమశిక్షణతో పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసినప్పుడు సూచించారని కిషోర్ తెలిపారు. వైసిపి సైకో మూకలు చేస్తున్న తప్పులను, పాపాలను కులాలకు ఆపాదించాలనుకుంటే, దానిని ఏ కులమూ ఒప్పుకోదని, స్వర్గీయ ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు కాపులకు మేలు చేసింది తెలుగుదేశం పార్టీయే అని, తెలుగుదేశం పార్టీ నిరంతరం కాపుల అభ్యున్నతి కోసం కృషి చేస్తోందని, ఇది ఒక నినాదం మాత్రమే కాదు, ఒక చరిత్ర అనే విషయాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. జగన్ రెడ్డి కానీ, అతని సైకో మూకలు గాని ఎన్ని రకాలుగా కుట్రలు చేసినా కాపులని, టీడీపీ నుంచి దూరం చేయలేరని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందూ భక్తులంతా పరమ పవిత్రంగా భావించే తిరుమల ప్రసాదం లడ్డూల్లో కల్తీ నెయ్యి కలపడమే మహా పాపం, మళ్లీ ఆ పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకు అసత్య ప్రచారంతో ప్రజల దృష్టి మరల్చడానికి అంబటి, జోగి లాంటి వ్యక్తుల చేత జగన్ వీధి నాటకాలు వేయిస్తున్నాడని, దీనిని ప్రజలు నమ్మరని తెలిపారు. బూతులు మాట్లాడుతూ, రౌడీయిజం చేస్తూ, మేము అనుకున్నదే ప్రజలు వినాలి, చూడాలి అంటే, చూస్తూ ఊరుకునే వాళ్ళు ఎవరూ లేరని.... ఇక్కడ ఉన్నది చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం అని, తోక జాడించే ఆకు రౌడీలను అధః పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు.

# నేడు నాయుడు పేట లో జాబ్ మేళా

## ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ

ప్రజాభూమి ప్రతినిధి నాయుడు పేట




ఇూా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సహకారంతో సూళ్లూరుపేట నియోజకవర్గం లోని నాయుడు పేట గవర్నమెంట్ డిగ్రీ కాలశాల లో మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సూళ్లూరుపేట నియోజకవర్గం సభ్యులు డాక్టర్ నెలవల విజయ శ్రీ తెలిపారు.ఈ జాబ్ మేళా లో మొత్తం 14కంపెనీ లు పాల్గొని 700కి పైగా ఉద్యోగా లు భర్తీ చేస్తారని తెలియచేసారు.పరిసర ప్రాంతాలలోని నిరుద్యోగులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఆమె కోరారు. విద్యారహతులు 10వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్స్ వరకు ఉత్తీర్ణలు అయినా వారు అర్హులని నిర్వాహకులు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ రాస్తారోకో

## నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యంపై జనాగ్రహం

ప్రజాభూమిప్రతినిధి - నగరి



జాతీయ రహదారి ఏర్పాటులో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలంటూ కనంమిట్ట గ్రామస్థులు రోడ్డెక్కారు. సోమవారం రోడ్డుపై బైటాయించి టిప్పర్లను ఆపివేశారు. జాతీయ రహదారి అధికారులు తాగునీటి పైపులను పగల గొట్టి వారం రోజులు అవుతున్నా స్పందిచక పోవడం, దమ్ము ఎగసి పడుతుందని చెబుతున్నా పెడచెవిన పెట్టిడం, రోడ్డు గోతుల మయం అవుతోందని చెబుతున్నా పట్టించుకోక పోవడంతో గ్రామస్థులు ఆగ్రహానికి లోనయ్యారు. జాతీయ రహదారి అధికారుల కార్యాలయం సమీపం ఉన్న క్వారీ నుంచి రోడ్డు పనులకు కంకర తీసుకెళ్తున్న టిప్పర్లను, లోడింగ్ కోసం రోడ్డు నుంచి క్వారీవైపు వెళుతున్న టిప్పర్లు ముందుకు వెళ్లే వీలులేకుండా రోడ్డుపై బైటాయించారు. దీంతో సుదూరం వరకు టిప్పర్లు ఆగిపోయాయి. అధికారులు వచ్చి నచ్చజెప్పినా యువకులు, మహిళలు ససేమిరా అంటూ భీష్మించు కూర్చోవడంతో సుమారు గంటకు పైగా వాహనాలు రోడ్డుపైనే ఆగిపోయాయి. ఈ సందర్భంగా నిరసన కారులు మాట్లాడుతూ ఎన్నిసార్లు సమస్యలపై మొత్తుకుంటున్నా అది అధికారుల చెవికెక్కడం లేదన్నారు. వారి పనితీరు నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా మారిందన్నారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామంటూ గ్రామ పెద్దల సాక్షిగా అధికారులు హామీ ఇవ్వడంతో గ్రామస్థులు నిరసన విరమించారు.

# పుస్తకాలు దానం చెయ్యండి

## -- జ్ఞాన దీపాలు వెలిగిద్దాం ..!

### తొండవాడ లో గ్రామ యువత వినూత్న ప్రదర్శన..

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:



తొండవాడ గ్రామంలోనూతనముగా ఏర్పాటు చేయబోయే గ్రామ లైబ్రరీ కోసంగ్రామ ప్రజలు వారి ఇంట్లో ఉపయోగంలో లేని చదవదగిన పుస్తకాలనుదానం చేయాలని గ్రామ యువత ర్యాలీ నిర్వహిస్తూగ్రామ ప్రజలను కోరారు. ఈ పుస్తకాల పోటీ పరీక్షల పుస్తకాలు,పిల్లల కథా పుస్త కాలు, సాధారణ జ్ఞానం, చరిత్ర, సాహిత్యం, నైతిక విలువలు తెలిపే పుస్తకాలుఎన్నో జీవితాలకు మార్గదర్శకం అవుతుంది. రేపటి తరానికి జ్ఞానాన్ని అందిద్దాం.తొండవాడను చదువులో ముందుకు నడిపిద్దాం అని నినదించారు.దీనికి ప్రతిస్పందనగా గ్రామ ప్రజలు మేము సైతం అంటూ ముందుకు వచ్చి తమ వంతు గా సుమారు 100 పుస్తకాలు అందించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ యువతని ఆశీర్వదించారు.

# చందన అలంకరణలో శ్రీకాలభైరవ స్వామి

ప్రజాభూమిప్రతినిధి - నగరి



కాళభైరవ అష్ఠమిని పురస్కరించుకొని పట్టణ పరిధిలో ప్రసిద్ధి చెందిన కామాక్షి సమేత కరకంఠేశ్వర ఆలయంలోని కాలభైరవ స్వామి సన్నిధిలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పాలు, పెరుగు, చందనము, పంచామృతం, పన్నీరుతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకానంతరము స్వామివారికి చందన అలంకారం చేసి ప్రత్యేక పుష్పాలతోను, వడమాలతోను అలంకరించారు. అలంకరణలు భక్తులను అమితంగా ఆకట్టుకుంది. ఈ పూజలు ప్రత్యేకం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజల అనంతరము విచ్చేసిన భక్తులందరికీ స్వామివారికి నిర్వాహకులు ప్రసాదములను, అలంకరించిన వడలను పంపిణీ చేశారు.

# బండ్ల గణేష్ కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి ప్రతినిధి ,తిరుపతి



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ప్రేమతో సంకల్ప యాత్రను తలపెట్టిన బండ్ల గణేష్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్న అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ చేపట్టిన హైదరాబాదు నుండి తిరుమలకు సంకల్పయాత్ర (పాద



యాత్ర ) చంద్రగిరి నియోజకవర్గానికి చేరుకోవడంతో ఆయనకు కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి ఘనంగా సత్కరించి చంద్రగిరి నియోజకవర్గంలోకి స్వాగతం పలికారు. బండ్ల గణేష్ తో పాటుగా ఎమ్మెల్యే పులివర్తి నాని పాదయాత్రలో పాదం కలిపి మంగళం నుండి అలిపిరి వరకు భాగస్వామ్యమైయ్యారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రజాభూమి

జనరల్ 11

మంగళవారం 10 ఫిబ్రవరి 2025

# డబ్బుకు లోకం దాసోహం

- కబ్జాదారుల కబంధ హస్తాలలో ప్రభుత్వ స్థలాలు
- కాసులిస్తే చాలు ప్రభుత్వ భూములకైన పత్రాలు పుట్టాల్సిందే
- ప్రభుత్వ భూములు అమాంతంగా మింగేస్తుంటే అధికారులకు కనిపించట్లేదా..?









ప్రజాభూమి ప్రతినిధి,సూళ్లూరుపేట:

పారిశ్రామిక వాడలకు దీటుగా అభివృద్ధి చెందుతున్న దిశలో ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు మావే అంటూ పాగా వేసేస్తున్న కబ్జాదారులు కొత్తగా వెలుగు చూసిన కథనమే దీనికి సాక్ష్యం.సాయి నగర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని ఒక ఘనుడు కాజేసి దానికి పత్రాలు పుట్టించిన వైనం చూస్తుంటే స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. సాయి నగర్ దినదిన అభివృద్ధి చెందడంతో అక్కడి వారికి అంగన్వాడి స్కూలు లేని కారణంగా 2017లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు విన్నవించుకున్నారు. ఆ స్థలాన్ని అంగన్వాడి స్కూల్ కి కేటాయిస్తే స్కూల్ కట్టుకోవడానికి అనువైన స్థలమని అక్కడ చుట్టుపక్క ప్రజలు ఆనాటి ప్రభుత్వాన్ని కోరారు, ఆ స్థలాన్ని ప్రభుత్వం అధికారులు పరిశీలిస్తామని గాలికి వదిలేసింది, ఇంతింతై ఓటుడంతై అన్నట్టుగా భూకబ్జాదారులు రెచ్చిపోయి 2017 నుంచి 2024 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోలేని కబ్జాదారుడు 2025లో అవలీలగా దాని రిజిస్ట్రేషన్ చేసుకుని దానిపై మున్సిపాలిటీ కూడా పన్ను కట్టేసి అంగన్వాడి భవనానికి ప్రజలు అడిగిన స్థలాన్ని నాదంటే.... నాదని... వంతులు వేసుకు మరి కబ్జా చేస్తున్నారు కొందరు ప్రబుద్ధులు. అధికారులకు ప్రభుత్వ స్థలాలగురించి పట్టించుకునే తీరికే లేదా అంటూ పట్టణ ప్రజలు వాపోతున్నారు. సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలలో భూములకు విలువ పెరగడంతో కబ్జాదారుల కళ్ళు ప్రభుత్వ భూములు ఖాళీ ఉంటే చాలు మావే నంటు రెచ్చిపోతున్నారు. పారిశ్రామిక వాడలకు దీటుగా దినదినాభివృద్ధి చెందుతున్న సూళ్లూరుపేటమున్సిపాలిటీ లోని ఏ స్థలమైన మాదే అంటూ రెచ్చిపోవడం భూ బకాసురులు అలవాటు చేసుకున్నారు. సూళ్లూరుపేట లోనిఎన్నో ప్రాంతాలు సాయి నగర్ మధ్యలో ఉన్న ఆరు సెంట్లు ప్రభుత్వ భూమి సుమారు 70 లక్షల నుంచి కోటి రూపాయలు విలువగల ఈ స్థలానికి సంబంధించి అధికారుల అనుమతి లేకుండా స్వాధీన పరుచుకుని నకిలీ పత్రాలనుసృష్టించిన కొందరు ప్రబుద్ధులు కబ్జా చేసిచదునుచేస్తున్నా సంబంధించిన అధికారులు కబ్జా రాయుళ్ల కొమ్ము కాస్తూ కబ్జాని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు మహదానందంగా తిలకిస్తున్నారని ప్రభుత్వ స్థలాలను రక్షించాల్సిన అధికారులే కబ్జాదారులకు రక్షణ కల్పిస్తున్నారంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఆ ప్రాంత ప్రజలు ఆ స్థలానికి సంబంధించి అర్జీలు అధికారులకు అందజేసిన ప్రయోజనం కనిపించలేదని మున్సిపల్ అధికారులు ఆ స్థలం ప్రభుత్వ స్థలం అని బోర్డు పెట్టిన గాని కబ్జాదారుడు బోర్డు పీకేసి దర్జాగా స్వాధీనం చేసుకోవడానికి సిద్ధం అయ్యినట్లు అక్కడ పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు కళ్ళు తెరచి ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూములను కబ్జాదారుల కబంధహస్తాల నుంచి కాపాడి రాబోవు తరాల కు మిగల్చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. దీనిపై స్థానిక తహశీల్దార్ ను వివరణ కోరగా ప్రభుత్వ స్థలాన్ని ఎవరు ఆక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలోనే ఆ స్థలాన్ని పరిశీలించి స్థలం ఆక్రమణకు గురై నట్లు గుర్తిస్తే సంబందిత ఆక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# గంగమ్మ జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

### జాతరలో బాణాసంచాలు పేలుడు పదార్థాలు మద్యము దుకాణాలు నిషేధం



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

లక్కిరెడ్డిపల్లి అనంతపురం గంగమ్మ జాతరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్, హెచ్ కృష్ణంరాజు నాయక్ పేర్కొన్నారు. సోమవారం గంగమ్మ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కార్యాలయం గంగమ్మ జాతర ఏర్పాట్లు పై దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జాతర సమయంలో నాలుగు ప్రదేశాలలో ఆర్టీసీ బస్సులు వాహనా ల పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాట్లు చేయనున్నట్లు కడప వైపు నుండి వచ్చు వాహనాలు యనమల వారి పల్లి దగ్గర పులివెందుల రాయచోటి నుండి ప్రతి వాహనాలు వడ్డేపల్లి దగ్గర లక్కిరెడ్డిపల్లి టౌన్ ఎమ్మార్వో కార్యాలయం మీదుగా వచ్చు వాహనాలు అనంతపురం హరిజనవాడ దగ్గర పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయనున్నారు చాందిని బండ్లు ఏర్పాటు చేయువారు పోలీసు వారి అనుమతి తీసుకోవాలని జాతరలో అసలే నృత్యాలు నిషేధం బాణాసంచాలు,పేలుడు పదార్థాలు నిషేధమని చాందిని బండ్లు వారు ఐదు నిమిషాలకు మించి నిలుపుదల చేయరాదని చాందిని పండ్లు ఏర్పాటు చేయవారు పది అడుగుల ఎత్తుకు మించి చాందిని బండ్లు కట్టరాదని ట్రాక్టర్కు ఇన్సూరెన్స్ తప్పనిసరి డ్రైవర్ లైసెన్స్ ఉండి మద్యం సేవించి వాహనాలు నడుపు రాదని అన్నారు జాతర సమయంలో దుకాణదారులకు గేటు పూర్తిగా ఉచితమని ఎవరైనా గేటు రుసుము వసూలు చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు దుకాణాలు ఏర్పాటు చేయువారు రోడ్డు పైకి రాకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహన అధికారి శ్రీనివాసులు ఉత్సవ కమిటీ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు పూజారులు ఆదిమూలం రామచంద్ర ఆదిమూలం రెడ్డి శేఖర్ మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా సోడి వెంకటేశ్వర్లు నియామకం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ జాతర దేవస్థానం ఆలయ చైర్మన్ గా సోడి వెంకటేశ్వర్లు ప్రభుత్వం నియమించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు తెలిపారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడ యోజన శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు గంగమ్మ జాతర రాయలసీమ ప్రాంతంలోని ప్రసిద్ధిగాంచిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కర్ణాటక ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చే దర్శనం చేసుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారని ఇంతటి ప్రాముఖ్యత కలిగిన దేవస్థానముకు నాపై నమ్మకం ఉంచి నన్ను చైర్మన్ గా నియమించినందుకు సాయ శక్తుల కృషి చేస్తా నని అన్నారు

## ఏపీ ఎన్జిజివో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా వై. ప్రసాద్ యాదవ్



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

ఆదివారం నిర్వహించిన ఏపీ ఎన్జిజివో విజయవాడ ఎన్ జి వో భవన్ నందు రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యా సాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ కార్యవర్గం లో ఉమ్మడి కడప జిల్లా నుండి నాల్గొసారి రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ ను ఎన్నుకున్నారు గతం లో లక్కిరెడ్డిపల్లి ఎన్ జి వో అధ్యక్షులుగా 25 సంవత్సరాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 9 సంవత్సరాలు ఉద్యోగుల సంక్షేమం కోసం పని చేసారు. ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ తిరిగి నన్ను నల్గొవ సారి రాష్ట్ర కార్యవర్గం లో అవకాశం కల్పించిన కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ కి, ప్రధాన కార్యదర్శి డివి రమణకి, ఉమ్మడి కడపజిల్లా అధ్యక్షులు బి శ్రీ నివాసులు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియ జేశారు, కడప, అన్నమయ్య జిల్లాల నుండి నన్ను రాష్ట్ర కార్యవర్గం అవకాశం కు ప్రపోజ్ చేసిన కడప అధ్యక్షులు బి. శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు యం వేణుగోపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శులు నిత్య పూజయ్య, వాసన్, జిల్లా, తాలూకా కార్యవర్గ సభ్యులుకు, ఉద్యగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.రాష్ట్ర, అధ్యక్షులు,విద్యా సాగర్ ప్రధాన కార్యదర్శుల రమణ ఇప్పటికే ప్రభుత్వం నుండి 15 వేల కోట్లు, డి ఏ బకాయిలు ఇపించారాని తెలియ జేస్తూ ఇంకా ఉద్యోగుల కు రావాల్సిన డిమాండ్స్ సాధనలో, సమస్యలు పరిస్కారం లో నా వంతు కృషి చేస్తానని తెలియ జేశారు. కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు కార్యవర్గం ఆధ్వర్యంలో విజయవాడలో ఘనశీ గా గజమాలతో సన్మానించారు.

## నియోజకవర్గ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

### కేవిబి పురంలో ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన

### జడ్పీ హైస్కూల్ లో మధ్యాహ్న భోజనం తనిఖీ







ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

సత్యవేడు నియోజకవర్గం సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. సోమవారం కేవీబి పురం మండలంలో ఎమ్మెల్యే పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొదటగా మండలంలోని పాతపాలెం గ్రామానికి ఎమ్మెల్యే చేరుకొని పల్లె పండుగ 2.0 ద్వారా రూ.6.00 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డు పనులకు శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రమైన కేవీబి పురంకు జడ్పీ హైస్కూల్ కు ఎమ్మెల్యే చేరుకొని రూ.10లక్షలతో నిర్మిస్తున్న పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోంచేసి, ప్రతి రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచించారు. తదుపరి ఉపాధి హామీ పథకం లోని పల్లె పండుగ 2.0 ద్వారా రూ.10.00 లక్షలతో తహశీల్దారు కార్యాలయం వరకు నిర్మిస్తున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డు కు ఎమ్మెల్యే ఆదిమూలం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలన్ను ధృఢ సంకల్పంతో 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, ప్రజలు కూడా తనను రెండు సార్లు ఆశీర్వదించి ఎమ్మెల్యే గెలిపించారని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## హంస వాహనముపై సరస్వతి అలంకరణలో శ్రీ కళ్యాణ వెంకన్న!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీనివాస మంగాపురం లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజు సోమవారం రాత్రి స్వామివారు హంస వాహనంపైజ్ఞాన ప్రదాయిని సరస్వతీదేవిరూపంలో వీణపాణి గా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి అలంకరణ లో అన్నమయ్య కళా బృందాలు, కోలాటాలు, భజనలు నడుమ రాత్రి వేళలో ఈ వాహన సేవ అత్యంత వైభవంగా నాలుగు మాడ వీధులలోఊరేగుతూభక్తులను కటాక్షించారు.

## చిన్నారుల విజయం ఆనందం వ్యక్తం చేసిన పాఠశాల



ప్రజాభూమి, సిద్దవటం:

ఈనెల 8వ తేదీన తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో టైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు ఈ పోటీలకు ముఖ్య అతిథిగా పిఠాపురం మాజీ శాసన సభ్యులు వర్మ విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలకు కడప జిల్లా సిద్ధవటం నుండి శ్రీ భారతి హై స్కూల్ చిన్నారులు సబ్ జూనియర్ కేటగిరీలో 20-25 కేజీల విభాగంలో కే. ఈశ్వర్ రెడ్డి మరియు 25-30 కేజీల విభాగంలో కె. సుశాంత్ బంగారు పతకం సాధించారు, వారి విజయం పట్ల స్కూల్ యాజమాన్యం ప్రధానోపాధ్యాయురాలు ముక్కర నిర్మలాదేవి టైక్వాండో శిక్షకులు తిరుపతి ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు ఈ చిన్నారుల విజయం మరెందరో శ్రీ భారతి హై స్కూల్ చిన్నారులకు ఆదర్శంగా నిలుస్తుందని రాబోయే జాతీయస్థాయి క్రీడలలో కూడా మంచి పథకం సాధించి కోచ్ ఆంజనేయులుకు శ్రీ భారతి హై స్కూల్ యాజమాన్యానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని శ్రీ భారతీ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ముక్కర నిర్మలాదేవి ఆకాంక్షించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### -అబ్దుల్ కాలనీ సమస్యలపై చైర్మన్ స్పందన

### -పరిష్కారానికి హామీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు అబ్దుల్ కాలనీ వాసులు, ఎన్జీవో కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై చైర్మన్ ను కలిసి వివరించారు. వీధి దీపాలు పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, రహదారుల దుస్థితి, కాలువలు మూసుకుపోవడం, తాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇందుకు స్పందించిన ఆయన వెంటనే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిస్థితిపై సమాచారం తీసుకున్నారు. సమస్యల తీవ్రతను గుర్తించిన ఆయన మంగళవారం స్వయంగా అబ్దుల్ కాలనీలో పర్యటించి పరిస్థితిని పరిశీలించి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలో ఎన్. జి. ఓ. కాలనీ ప్రజలు రహదారులు, కాలువలు, వీధిదీపాల సమస్యలపై ఏకరవు పెట్టారు. త్వరలోనే పార్కు అభివృద్ధితో పాటు రహదారులు, మురికి కాలువలు, వీధి దీపాలు పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈఈ వాణి, కౌన్సిలర్ అయూబ్, పట్టణ ప్రధాన కార్యదర్శి దుర్గా నవీన్, ఆయా కాలనీలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 121వ సోమవారం అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో 121వ సోమవార అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పుట్లూరు మండలం, ఎంపీడీవో కార్యాలయం సమీపంలో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో 121వ సోమవార అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ అభివృద్ధి కోసం నిర్వహించబడింది. ఇలాగే ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుందు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో దాతలు ఆర్. ఓబులేశ్ మరియు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఎక్స్ కో-కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం చేయండి -అభిమానులు , నాయకులు తరలిరండి

### పిలుపునిచ్చిన విజయ్ కుమార్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల టిడిపి ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరానికి అభిమాను లు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కడప పార్లమెం టు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటెక్ రవి పుట్టినరోజు వేడుకలలో భాగంగా కేక్ కటింగ్ కార్యక్రమం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీటెక్ రవి హాజరుకానున్న నేపథ్యంలో బీటెక్ రవి అనుచరు లు, శ్రేయోభిలాషులు ప్రజలు ,టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని విజయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

## శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ చిన్నపిల్లలకు స్టేషనరీ వితరణ





ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

శ్రీ సత్య సాయి బాబా వందల జన్మదిన కానుకగా సంస్థల వారు ఆంధ్రప్రదేశ్ లోనే 108 గిరిజన గ్రామాలను దత్తత తీసుకున్నారు. అందులో ఒక గ్రామము శ్రీకాళహస్తి శ్రీ సత్య సాయి బాబా సేవ సమితి వారు వేదాం చిన్న మిట్ట కండ్రిగ గిరిజన గ్రామాన్ని దత్తత తీసుకోవడం అందరికీ తెలిసిందే . ఈరోజు ఆ గ్రామంలోని మహిళలకు కొత్త చీరలు, స్కూల్ విద్యార్థులకు స్టేషనరీ, బిస్కెట్లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పాండురంగయ్య, చంగయ్య, లలితమ్మ, పూర్ణిమ , మంజుల... మొదలైన వారు పాల్గొన్నారు

## ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఫుడ్ ఫోర్టిఫికేషన్ పై శిక్షణ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి :రేణిగుంట

రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రేణిగుంట సెక్టార్లో అంగన్వాడీ హెల్పర్స్కు టార్గెటెడ్ ఫుడ్ ఫార్టిఫికేషన్ (ఫుడ్ ఫోర్టిఫికేషన్) పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోర్టిఫైడ్ రైస్, ఫోర్టిఫైడ్ ఆయిల్, అయోడైజ్డ్ ఉప్పు, ఫోర్టిఫైడ్ పాలు, గోధుమ పిండి వంటి ఫోర్టిఫైడ్ ఆహార పదార్థాల వినియోగం, వాటి లాభాలు, ప్లస్ ఫ్ లోగో గుర్తింపు, అలాగే పిల్లలు, గర్భిణీ మహిళలు, బాలింతలకు ఫోర్టిఫైడ్ ఆహారం అందించడం వల్ల కలిగే పోషక ప్రయోజనాలపై వివరించారు. రక్తహీనత వంటి పోషక లోపాల నివారణలో ఫోర్టిఫైడ్ ఫుడ్స్ ప్రాముఖ్యతను వివరంగా తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ. కే కృష్ణవేణి. సూపర్వైజర్ హైమావతి అనంతలక్ష్మి . ప్రోగ్రామ్ అసోసియేట్ వరలక్ష్మి , జె. రామకృష్ణ , పాల్గొని అంగన్వాడీ సిబ్బందికి మార్గనిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా అంగన్వాడీ సిబ్బంది ఫుడ్ ఫోర్టిఫికేషన్ పై సమగ్ర అవగాహన పొందినట్లు తెలియజేశారు.

# విద్యుత్ ఛార్జీల భారం పడనివ్వం... ప్రజలకే ట్రూ డౌన్ ఫలితాలు

**ఆర్టీసీలో 1,000 ఈవీ బస్సుల కొనుగోలు**

**కీలక శాఖల్లో నిబంధనలు సరళతరంపై దృష్టి పెట్టండి**

**పన్నుల వసూళ్లు తగ్గకూడదు... వ్యాపారులను వేధించకూడదు**

**కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి**

**మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:
ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూస్తా మని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారు. ట్రూ డౌన్ ఫలితాలు ప్రజలకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యుత్ కొనుగోలు భారాన్ని కూడా తగ్గించుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయంలో ఏఐ సాంకేతికత, విద్యుత్, విత్తన నిర్వహణ, డ్రోన్లు, యాంత్రీకరణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో మంత్రులు, కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరు, ప్రభుత్వ పాలసీలు, పథకాల అమలుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... ''వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్, మెరుగైన ధరలు లభించేందుకు ఉన్న అవకాశాలపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ఉండాలి. గ్లోబల్ మార్కెట్ ఉండే పంటలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. రాయలసీమను ఉద్యాన రంగంలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేటు పెట్టుబడులపైనా దృష్టి పెట్టాలి. ప్రస్తుతం రాయలసీమ నుంచే 220 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోంది... త్వరలోనే 400 మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని చేరుకుంటాం. ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకూ 4 లేన్ రైల్వే లైన్ వస్తోంది... స్పీడ్ ట్రైన్ ప్రాజెక్టు కూడా త్వరలోనే సాకారమవుతుంది. నెట్ జీరో ఎమిషన్ కాన్సెప్టుతో విద్యుత్ ఉత్పాదన జరగాలి. పీఎం కుసుమ్, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులు వేగంగా చేపట్టాలి. రూ.3.90కే విద్యుత్ కొనుగోలు ధర తగ్గేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆర్టీసీలో కనీసం వెయ్యి బస్సులను ఈవీగా మార్చాల్సిన అవసరం ఉంది. కుప్పంలో ఇటీవల ఓ 5 వేల పైచిలుకు ఇ-సైకిళ్లు పంపిణీ చేశాం... ఈ తరహా విధానాల వల్ల వేగంగా ట్రాన్సిషన్ జరుగుతుంది. గతంలో ఏపీలో నీరు, విద్యుత్ విషయంలో లోటు ఉండేది. ఇప్పుడు మిగులు పరిస్థితులు నెలకొంటున్నాయి. ఒక మీటరు వరకు భూగర్భ జలాలను పెంచటం ద్వారా దాదాపు రూ.4 వేల కోట్ల రూపాయలు ఆదా అవుతుంది." అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### నిబంధనలు తగ్గాలి... పాలన సులభం కావాలి

"చిన్న రైస్ మిల్లు పెట్టడానికి 30కు పైగా అనుమతులు కావాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితి పోవాలి. చిన్నపాటి వ్యాపారం ప్రారంభించడానికి 30 చోట్లకు తిరగడం కష్టసాధ్యమైన అంశం. మరోవైపు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నాం... వివిధ కీలక శాఖల్లో నిబంధనలను సరళతరం చేయాలి. అగ్నిమాపక, పురపాలక, అటవీ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇలా వేర్వేరు శాఖల్లో నిబంధనలను మరింత సడలించాలి. నిర్దేశిత కాలపరిమితి ముగిసిన తర్వాత చట్టాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. సంస్కరణల్లో ముందుండాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి ఎలాంటి ఆటంకమూ రాకూడదు. శాండ్, మైన్ తదితర అంశాల్లో నిబంధనలు సులభంగా ఉండాలి... సింగిల్ విండో విధానం అనుసరించాలి. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ కూడా రానీయకుండా ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల అధికారుల నుంచి ఇబ్బందులు వస్తున్నాయనే ఫిర్యాదులు ఇంకా వస్తున్నాయి. రాజధాని ప్రాంతంలో నిర్మాణాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా మెటిరీయల్ సరఫరాకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సేవలను అందుబాటులోకి తేవాలి.

వీటి గురించి చాలా కాలంగా మాట్లాడుతున్నాం... దేవదాయం వంటి శాఖలు ఇంకా గాడిలో పడాల్సి ఉంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగ కుండా పనులు పూర్తి చేసుకోగలిగేలా చేయడమే సుపరిపాలన. ఆ దిశగా అందరూ కృషి చేయా లి.. అందరూ భాగస్వాములు కావాలి." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### కేంద్ర నిధులు మురిగిపోతే అధికారులనే బాధ్యులుగా చేస్తాం

"ప్రొడెక్ట్ పర్ఫెక్షన్‌పై దృష్టి పెట్టాలి... నాణ్యమైన ఉత్పత్తులు వస్తేనే ఎక్కువ మార్కెట్ సాధ్యం అవుతుంది. స్వయం సహాయ సంఘాలకు కూడా స్వయం అనే పేరిట బ్రాండ్ రూపొందించాం. ఈ బ్రాండ్ ద్వారా వారు తయారు చేసిన ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అందుబాటులోకి వస్తుంది. అరకు కాఫీ తరహాలోనే కోకో పంటకు కూడా మంచి బ్రాండింగ్ రావాలి.

ఉత్పత్తుల నాణ్యతతో పాటు బ్రాండ్ ఇమేజ్ ఉండేలా చూడాల్సిన అవసరం ఉంది. నగర ప్రాంతాల్లో ఎస్టీపీల నిర్మాణం కోసం అవసరమైన మేరకు భూసేకరణ చేపట్టాలి... దీనికి అవసరమైన నిధులను పీసీబీ సమకూరుస్తుంది. రూ.300 కోట్ల వ్యయంతో ఎస్టీపీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో లెగసీ వేస్ట్‌ను వేగంగా క్లియర్ చేయాలి. 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యంగా ప్రణాళికలు చేయాలి.

ఉగాది నుంచి పాఠశాలల్లో గ్రీన్ కవర్ కోసం దేశీయ వృక్ష జాతుల పెంపకంపై కార్యాచరణ రూపొందించాలి. గ్రీన్ కవర్ పెంచే విషయంలో విద్యార్థులను భాగస్వాములను చేయటం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. తీర ప్రాంతంలో కోత నివారణకు ఉప ముఖ్యమంత్రి చేపట్టిన ప్రాజెక్టు అభినందనీయం. తీర ప్రాంతంలో ఆర్కిడ్స్ సాగు ద్వారా రైతులకు ఆదాయం, కోత నివారణ సాధ్యం అవుతుంది. పన్నులను పూర్తి స్థాయిలో వసూళ్లు చేయాలి... అలాగని వ్యాపారులను వేధించి వసూలు చేయవద్దు... రాష్ట్ర ఖజానాకు నష్టం రాకూడదు. రిజిస్ట్రేషన్ విభాగంలో ఈ ఏడాది రూ.9,103 కోట్లతో 27 శాతం మేర వృద్ధి నమోదైంది. ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, పురపాలక శాఖ ఇలా విభాగాలు అన్నీ సమర్థంగా పని చేయాలి. అటవీ శాఖ దగ్గర ఉన్న ఎర్ర చందనం విక్రయించి ఆదాయం ఆర్జించాల్సిన అవసరం ఉంది. ఎర్ర చందనం విక్రయం ద్వారా కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేశాం.

ప్రభుత్వ శాఖలన్నీ కేంద్ర పథకాల ద్వారా వచ్చిన నిధుల్ని తక్షణం ఖర్చు చేయాలి. అన్ క్లెయిమ్డ్ డిపాజిట్ల విషయంలో జిల్లా కలెక్టర్లు తక్షణం కేవైసీ చేపట్టాలి. 1,04,727 పీడీ ఖాతాల్లో ఉన్న అన్ క్లెయిమ్డ్ డిపాజిట్ల విలువ రూ.148 కోట్లుగా ఉన్నాయి... వీటిని జిల్లా కలెక్టర్లు వినియోగించుకోవచ్చు. 1,04,727 పీడీ ఖాతాలకు కేవైసీ సమర్పించాల్సి ఉండగా... రూ.34 కోట్ల అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లకు చెందిన కేవలం 7,742 ఖాతాలకు మాత్రమే జిల్లా కలెక్టర్లు కేవైసీ చేయించారు. సంస్కరణల ప్రాతిపదికన సాస్కీ కింద ప్రాజెక్టుల నిధులు త్వరితగతిన వచ్చేలా చూడాలి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రాష్ట్రానికి రూ.26,021 కోట్లు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశాం." అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా సమావేశానికి హాజరయ్యారు.



# ఆర్థిక సూచికల్లో ప్రగతికి నిరంతర కృషి

**- జీడీడీపీ, జీవీఏ, పీసీఐలో లక్ష్యాల సాధనకు అడుగులు**

**- 17 ప్రధాన రంగాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**- 555 కేపీఐల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు ప్రణాళికలు**

**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ)తో పాటు స్థూల విలువ జోడింపు, తలసరి ఆదాయం వంటి ప్రధానమైన ఆర్థిక సూచికల్లో జిల్లాను ఎప్పుడూ ముందంజలో నిలిపేందుకు అధికార యంత్రాంగం కృషిచేస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.రాష్ట్ర సచివాలయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల మూడో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సమావేశంలో 2025-26 భారత ఆర్థిక సర్వేలోని ముఖ్యాంశాలతో పాటు రాష్ట్ర ఆర్థిక సూచికలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడంతో పాటు జిల్లాల సూచికలనూ వివరించారు. జిల్లాలు తద్వారా రాష్ట్రం ప్రగతి పథంలో పయనించేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై గౌరవ సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలన.. మూడు అంశాల్లో పురోగతికి సూచనలు చేశారు. నైపుణ్యాభివృద్ధి, డేటా లేక్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త, శాంతిభద్రతలు తదితరాలపై సమావేశంలో చర్చించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ తొలి ముందస్తు అంచనాల ప్రకారం రూ. 1,05,173 కోట్ల జీడీడీపీతో ఎన్‌టీఆర్ జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తికి జిల్లా 5.97 శాతం వాటా అందిస్తోందని.. అదేవిధంగా రూ. 3,91,390 తలసరి ఆదాయంతో జిల్లా మూడో స్థానంలో ఉందన్నారు. ఇదే విధంగా వ్యవసాయ, అనుబంధ రంగాలతో పాటు పారిశ్రామిక, సేవారంగాల్లో అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.555 కేపీఐలపై ప్రత్యేక దృష్టి:స్వర్ణాంధ్ర @ 2047లో భాగంగా జిల్లా, నియోజకవర్గానికి దార్శనిక ప్రణాళికలు ఉన్నాయని.. ఈ ప్రణాళికలను సమర్థవంతంగా అమలుచేస్తూ లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఈ సందర్భంగా సూచించారు. అభివృద్ధికి మరింత అవకాశమున్న పశుసంవర్ధక రంగం, తయారీ రంగం, ఫిషింగ్ అండ్ ఆక్వాకల్చర్, సర్వీసులు, ఉద్యాన తదితర 17 రంగాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని పేర్కొన్నారు.

555 కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై నిరంతరం పర్యవేక్షించడం జరుగుతోందని, లక్ష్యాలకు అనుగుణంగా ఈ సూచికల్లో వృద్ధి నమోదుకు కృషిచేయాలని స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా మంచి ఫలితాల సాధనలో కీలక భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విజయవాడ కూడా ఉన్నందున ఇక్కడ సర్వీస్ సెక్టార్ అభివృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నామని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. డ్రగ్స్‌పై దండయాత్ర నినాదంతో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా నిరంతరం అప్రమత్తతతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో వినూత్నంగా తీసుకుంటున్న చర్యల వల్ల వివిధ రకాల నేరాలు గణనీయంగా తగ్గుముఖం పడుతున్నాయన్నారు.సమావేశంలో సీపీవో వై.శ్రీలత, పీజీఆర్ఎస్ సమన్వయ అధికారి జి.జ్యోతి, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి యువనేత రమేష్ ఆధ్వర్యంలో ముందస్తు జన్మదిన వేడుకలు

**- మహిళలు, చిన్నారుల మధ్య కేక్ కటింగ్**

**- నియోజకవర్గం ప్రజల అభ్యున్నతే బిటెక్ రవి లక్ష్యం**



ప్రజాభూమి, వేంపల్లె
తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) ముందస్తు జన్మదిన వేడుకలను ఆ పార్టీ బీసీ విభాగం యువనేత డక్కా రమేష్ ఘనంగా నిర్వహించారు. సోమవారం శ్రీరామనగర్ ప్రాంతంలో మహిళలు, చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పేదల కళ్ళల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. ఏపి సీఎం చంద్రబాబు నాయుడు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగుతుందన్నారు. అలాగే పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల అభ్యున్నతికి ఇంచార్జి బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా నాయకుడైన బిటెక్ రవి జన్మదిన వేడుకలను ప్రజల మధ్య ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.



# రాష్ట్ర ప్రభుత్వ ర్యాంకింగ్స్‌లో కాకినాడ సిటీకి మూడో స్థానం

**ఎమ్మెల్యే వనమాడి కొండబాబు హర్షం**

**అభినందనలు తెలియజేసిన నగరపాలక సంస్థ అధికారులు**

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నియోజక వర్గాల ర్యాంకింగ్స్‌లో కాకినాడ సిటీ నియోజకవర్గం మూడో స్థానంలో నిలవడం పై కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు హర్షం సోమవారం వ్యక్తం చేశారు. కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ సత్యనారాయణ మరియు అధికారులు శాసనసభ్యులు వనమాడి కొండబాబు స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఈ విజయంలో బాధ్యత గల భాగస్వాములైన అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ సూచికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో కాకినాడ సిటీ నియోజకవర్గం మూడో స్థానంలో నిలవడం గర్వకారణంమని, ఇది ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమని, ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించడంలో అధికారులు చూపిన నిబద్ధత అభినందనీయమని, భవిష్యత్తులో కాకినాడ సిటీని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఇదే ఉత్సాహంతో పని చేయడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో అభివృద్ధి, ప్రజాసేవల విషయంలో కాకినాడ సిటీ మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మల్లిబాబు, అడిషనల్ కమిషనర్ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ పృధ్వి చరణ్, ఎమ్మార్వో జితేంద్ర, నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శివయ్యకు పట్టు వస్త్రములు చెన్నై వ్యాపారవేత దొరై నాగరాజన్ కుటుంబ సభ్యులు వితరణ

ప్రజాభూమి ప్రతినిధి, శ్రీకాళహస్తి టౌన్ :
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు పదో తేదీ నుంచి 23వ తేదీ వరకు జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలను చెన్నై వాస్తవ్యులు వ్యాపారవేత్త అయిన సయ్య దొరై నాగరాజన్ అనే భక్తుడు శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలను వాళ్ల మేనేజర్ పి నాగేంద్రరావు భక్తుడు దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి బాపిరెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపర్డెంట్ నాగభూషణం యాదవ్ దేవస్థానం అభిషేక గురుకుల్ రాజేష్ గురుకుల్ సురేష్ గురుకుల్ నిరంజన్ గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

**- శ్రీ లీల, తేజ సజ్జా, తమన్ రాక తో సందడే సందడి**

ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం
పుత్తూరు సిద్ధార్థ ఇంజనీర్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా 12వ రోజు ఆదివారం మెయిన్ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా న్యూఢిల్లీ ఏఐసిటిఈ సీఈఓ బుద్ధ చంద్రశేఖర్, అనంతపురం జేఎన్టీయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ సుదర్శన్ రావు పాల్గొన్నారు. బుద్ధ చంద్రశేఖర్ మాట్లాడుతూ పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్ జరుపుకోవడం సంతోషకరమని విద్యార్థులు కళాశాలలోని మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతపురం జేఎన్టీయూ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ సుబ్బారావు మాట్లాడుతూ సిద్ధార్థ



విద్యార్థులు అమరావతిలో జరిగిన క్యాంటీమ్ వ్యాలీలో రన్నర్ అఫ్ నిలిచి 30 వేల రూపాయలతో పాటు షీల్డ్ అందుకుని జేఎన్టీయూ యూనివర్సిటీ కి మంచి పేరు తీసుకువచ్చిన సిద్ధార్థ విద్యార్థులకు కళాశాల యజమాన్యానికి అభినందనలు తెలిపారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ పుత్తూరు సిద్ధార్థ కళాశాల విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిశోధన రంగాలలో రాణిస్తూ రాష్ట్ర జాతి స్థాయిలో గుర్తింపు తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.

### శ్రీ లీల తేజ సజ్జా తమన్ సిద్ధార్థ కళాశాలలో సందడే సందడి

పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా హీరోయిన్ శ్రీ లీల, హీరో తేజ సజ్జ, సంగీత దర్శకుడు తమన్, డాన్స్ మాస్టర్ నటరాజ్ డ్యాన్సులతో, తమన్ తన బృందంతో సంగీత కచేరితో మూడు గంటల పాటు విద్యార్థులను ప్రసంగాలతో ఆకట్టుకున్నా రు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అశోక రాజు, వైస్ చైర్మన్ ఇందిరా వేణి ప్రిన్సిపాల్ మధు,జనార్ధన్ రాజు అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# కృష్ణ కాలువపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దానిలో భాగంగానే రహదారులు, అనుసంధాన వంతెనల నిర్మాణానికి, అభివృద్ధికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని, దాంతోపాటుగా వివిధ శాఖల అధికారులను సమన్వయపరుస్తూ, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఏలూరు రామకృష్ణాపురం మినీబైపాస్ రోడ్డు నుండి వంగాయగూడెం రోడ్డుకు అనుసంధానంగా కృష్ణకాలువపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను కూటమి నాయకులతో కలిసి టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు తో కలిసి స్వయంగా పరిశీలించారు. ఇప్పటికే పూర్తైన ఫిల్లర్లు, రివిట్‌మెంట్ వాల్ పనులను పరిశీలించారు. అధికారులను అడిగి బ్రిడ్జి నిర్మాణ పురోగతిపై పలు వివరాలను తెలుసుకున్నారు. ప్రధానంగా రోడ్డు వెడల్పు చేసేందుకు తలెత్తుతోన్న సమస్యలు తన దృష్టికి రావడంతో ఆ దిశగా ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు వెడల్పు చేసేందుకు పంపుల చెరువు నీటిగొట్టాలు రోడ్డుభాగంలో ఉండడంతో ప్రజలకు ఏ ఇబ్బందులు తలెత్తకుండా కార్పొరేషన్, ఆర్అండ్‌బి అధికారులు సమన్వయంతో పనిచేసిచ సమస్యను పరిష్కరించాలని అక్కడికక్కడే కీలక సూచనలు చేశారు. మరో పక్క వంతెన ఎత్తుకు అనుగుణంగా విద్యుత్ స్తంభాలను ఎత్తుకు పెంచాల్సిన అవసరం ఉందని, ఆ సమస్యను పరిష్కరించాలంటూ ట్రాన్స్‌కో ఈఈ కెఎం అంబేద్కర్‌ను ఆదేశించారు. ఇదేక్రమంలో శ్లాబ్ నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీని నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

**జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు.**



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు పాటు ట్రైనీ ఐపిఎస్ జయాశర్మ, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ సిసి డిప్యూటీ కలెక్టరు యల్.దేవకీదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, సర్వే సహాయక సంచాలకులు అన్సారీ లు కలసి జిల్లాలో వివిధ ప్రాంతాలు నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు మాట్లాడుతూ పిజిఆర్ యస్, రెవిన్యూ క్లినిక్ లలో ప్రజలు సమర్పించిన అర్జీలుపై అధికారులు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. ఏ శాఖకు వచ్చిన అర్జీలు ఆయా శాఖ వారు మాత్రమే పరిష్కారం చూపాలని, వేరే శాఖకు పంపి నట్లయితే కాలయాపనలు జరిగి సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. వచ్చిన అర్జీలు నిర్ణీత సమయంలోగా నాణ్యమైన పరిష్కారం చూపినప్పుడే అర్జీదారులు సంతృప్తి చెందుతారని అన్నారు. భూ సమస్యలు రెవిన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.

ఈ రోజు వచ్చిన అర్జీలలో కొన్ని పిర్యాదులు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన మేకల రాజబాబు సర్వే నెంబరు 513/3బి నా భూమిని కమర్షియల్ భూమిగా మార్చవలసిందిగా కోరియున్నారు, ముదినేపల్లి మండలం ముదినేపల్లి - అంబేద్కర్ నగర్ నివాసి సావా నాగ జగన్ బాబురావు ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి గ్రామ పంచాయతీలో తీర్మానం జరిగిందని, భూమిని కేటాయించాలని కోరారు, దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామానికి చెందిన చౌటుపల్లి విక్రమ కిషోర్ టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించవలసిందిగా కోరియున్నారు, వేలేరుపాడు మండలం రేపాకగొమ్ము చెందిన గుమ్మల్ల పుల్లయ్య పోలవరం ముంపు ప్రాంతానికి నాకు రావాల్సిన నష్టపరిహారం బ్యాంకులో జమ చేశామని అధికారులు చెప్పారు కాని నాకు జమ కాలేదని, జమ చేయించవలసిందిగా కోరారు, ఏలూరు 26వ డివిజన్- శనివారంపేటకు చెందిన బత్తిన గణేష్ వెంకట సుబ్బారావు గతంలో ఒక ప్రైవేటు సంస్థలో పనిచేసాను నాకు 61 సంవత్సరాలు నిండాయి పని చేయలేకపోతున్నాను. నాకు రావలసిన పిఎఫ్ ఇతర సదుపాయాలు మంజూరు చేయించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణమునకు మాజీ ఏఎంసీ చైర్మన్ గాంధీ భగవాన్ రాజు విరాళం అంద జేత



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ది ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణమునకు మాజీ ఏఎంసీ చైర్మన్, కాస్మో కల్చలర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షుడు గొట్టుముక్కల శ్గాంధీ భగవాన్ రాజు ఒక లక్ష 50 వేల రూపాయలను నగదును పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులకు సోమవారం అందజేశారు. తన సొంత డబ్బులు 50 వేల రూపాయలు కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ తరపున లక్ష రూపాయలను కలిపి లక్ష యాభై వేల రూపాయలు విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో పెయింటర్స్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ బొంతు వెంకట తిరుమలరావు గౌరవ అధ్యక్షులు కోరుకొండ సుబ్బారావు అధ్యక్షులు నీలం రవి శక్రటరీ అధికారి పవన్ కుమార్ కోశాధికారి బొప్పె దుర్గప్రసాద్ షన్ముఖరావు, ఆర్గనైజింగ్ శక్రటరీ చలపాటి నాగేంద్ర ప్రసాద్ వైస్ ప్రెశిడెంట్ పిల్లా శేషు సీనియర్ సభ్యులు పొన్నా సాయికృష్ణ కార్యవర్గ సభ్యులు పట్నాల బాలశ్రీను. తదితరులు ఉన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్ అందజేత



ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు

మండల కేంద్రంలో హెచ్.పీ గ్యాస్ కార్యాలయం నందు ప్రధానమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పేద మహిళలకు ఉచితంగా అందిస్తున్నటువంటి ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్ అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కుచ్చర్లపాటి అప్పలరాజు మరియు ఏలూరు జిల్లా బిజెపి కార్మిక సెల్ కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మాచార్యులు మాట్లాడుతూ ఈ గ్యాస్ కనెక్షన్లు కేంద్ర ప్రభుత్వం నుండి నరేంద్ర మోడీ ద్వారా అందించబడుతున్నామని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. మండలం లో అర్హులైన ప్రతి మహిళ సోదరిమణులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందాలని కోరారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొలిశెట్టి నాగేశ్వరరావు జనసేన పార్టీ కుక్కునూరు మండల అధ్యక్షులు మొలిసెట్టి యుగంధర్ ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ బీజేపీ కుక్కునూరు మండల కార్యదర్శి మణికంఠ మరియు కూటమి నాయకులు, హెచ్.పీ గ్యాస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పన్నులే పల్లె ప్రగతికి బలం



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి అసిస్టెంట్ ఎంపీడీవో ఆనందబాబు సోమవారం పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లతో కలిసి అడవినెక్కలం గ్రామం, పోతవరప్పాడులోని అమేయ పాలిమర్స్, ఎన్ఆర్ఐ కళాశాల వద్ద హౌస్ టాక్స్ వసూలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి పన్నుల పాత్ర కీలకమని తెలిపారు. మండల ప్రజలందరూ తమ హౌస్ టాక్స్‌లను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పన్నుల ద్వారా వచ్చే నిధులతో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి పనులు మరింత మెరుగుపడతాయని వివరించారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలవ్వాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

# ఎత్తిపోతల పథకం అధికారుల స్వాధీనం : ఏ.పి.ఎస్.ఐ.డి.సి ఈ.ఈ.





ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం నిర్వహణ కమిటీ రద్దయిందని, నిర్వాహక అధ్యక్షులు కైగాల రాంబాబు బదులు ఇకపై తమ శాఖ సిబ్బందే నిర్వహన సాగిస్తారని ఏ.పి.ఎస్ ఐ.డి.సి ఈ.ఈ. దుర్గ గురవయ్య పేర్కొన్నారు. ఈ మేరకు 41 జి.ఓ ప్రకారం ఈ నెల 3 న ప్రత్యేకధికారిగా చార్జీ చేపట్టామని, రికార్డులు కొరకు నిర్వాహక కమిటీ అధ్యక్షులు కైగాల రాంబాబుకు నోటీస్ జారీ చేసినా ఆయన హాజరు కానందున తాళ్లపూడి తహసిల్దార్, తాళ్లపూడి ఎస్సై లు సమక్షంలో కార్యాలయ తాళాలను తొలగించి రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు ఈ.ఈ.గురవయ్య తెలిపారు. మళ్ళీ కమిటీ ఏర్పడే వరకు తమ అధీనం లోనే నిర్వహణ సాగిస్తామని ఈ.ఈ. తెలిపారు. తహసీల్ధార్ లక్ష్మి లావణ్య, ఎస్సై టి రామకృష్ణ, ఏ.పి.ఎస్. ఐ.డి.సి సి ఏ.ఈ సురేంద్ర, బల్లిపాడు టీడీపీ నాయకులు కాకర్ల శ్రీను, ఉప్పులూరి రమేష, మద్దుకురి శంకరం పలువురు రైతులు పాల్గొన్నారు.

**వస్తానన్నా బలవంతంగా తాళాలు తీసేశారు : అధ్యక్షులు కైగాల**

వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం అధ్యక్షునిగా గత రెండు దశాబ్దాల పైగా విశేషంగా సేవలందించిన వ్యక్తిగా తనకు కనీస గౌరవం ఇవ్వకుండా అధ్యక్ష పదవి కోసం టీడీపీ వర్గీయులు ప్రతిపక్షం కంటే హీనంగా వ్యవహరించటం పట్ల అధ్యక్షునిగా కొనసాగిన కైగాల రాంబాబు పేర్కొన్నారు. టీడీపీ నాయకులు ఆదేశాల మేరకు కోర్ట్‌లో 41 జి.ఓ కు వ్యతిరేకంగా కోర్టులో వేసిన స్టే ను ఎత్తి వేసానని, అలాగే రికార్డులను తను సోమవారం అప్పగించేందుకు వస్తానని చెప్పినా తాళాలు పగులు కొట్టి రికార్డలు స్వాధీనం చేసుకోవటం చూస్తే, తాను అధికార పార్టీ మనిషినా, లేక ప్రతిపక్షంలో ఉన్నానా తెలియటం లేదని కైగాల రాంబాబు పేర్కొన్నారు. రాజమండ్రి జాగృతి ఆస్పత్రికి వైద్యసేవలకు వెళ్లి వచ్చేంత వరకు కూడా అధికారులు తన పదవి కోసం ప్రయత్నం చేసే నాయకులు అగలేదని అన్నారు. వేగేశ్వరపురం ఎత్తి పోతల పథకం చుట్టూ రాజకీయం నడుస్తోందని వెల్లడవుతోంది. ఇది ఎక్కడికి దారి తీస్తుందో, గతంలో నీరు రావటం లేదని చెబుతున్నా పట్టించుకోని అధికారులు ఇప్పుడు రైతులకు స్కీమ్ సేవలు, సాగు నీరు అందుతాయో లేదోనని అప్పుడే రైతులు తర్జన భర్జన పడుతున్నారు.

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా పోస్టర్ విడుదల



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్.బి.ఐ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన పోస్టర్లను స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత ఎంతో కీలకమని, సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలు, పొదుపు అలవాట్లు మరియు ఆర్థిక మోసాల నుంచి రక్షణపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ వారోత్సవాలలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై బ్యాంకర్లు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, సర్వే శాఖ ఏడి అన్సారీ, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి- కుకునూరు

సోమవారం నాడు మండల కేంద్రమైన కుకునూరులో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకుల సమావేశం ప్రజాపంద పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ రాష్ట్రాలకు రైతులకు నష్టం చేసే భారతదేశ అమెరికా ఒప్పందాన్ని అఖిలభారత ఐక్య రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకుంది అని అన్నారు. అమెరికా నుండి మొక్కజొన్న పత్తి సోయాబీన్ తదితర పంటలు దిగుమవుతాయి అని తెలిపారు. అమెరికాలో వ్యవసాయ రంగానికి అక్కడ ప్రభుత్వం 50% సబ్సిడీ ఇస్తుందని మనదేశంలో వ్యవసాయ రంగానికి భారత ప్రభుత్వం మూడు శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తుందని అన్నారు. మన దేశ వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులతో పోలిస్తే అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు చాలా కారు చౌకగా ఉత్పత్తి అయి వ్యవసాయ అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఈ ఒప్పందంతో మన దేశంలో విచ్చలవిడిగా దిగుమతులు అవుతాయని తెలిపారు మన రైతాంగం పండించిన పంటలు అమ్ముకునే దారి లేక తొమ్మిది కోట్ల మంది రైతులు దివాలా తీస్తారని రానున్న ఐదేళ్ల కాలంలో అమెరికాతో భారతదేశం 500 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు అవుతాయని తెలిపారు రష్యాలో సమురు కొనుగోళ్లపై భారతదేశ విధానాలను అమెరికా నిర్దేశిస్తుందని మోడీ అధికారంలో రాకముందల 2.93 శాతం ఉన్న సుంకం 18 శాతానికి ఒప్పందం చేసుకుందని భారతదేశంలోని ఎగుమతి వస్తువులకు ఒక శాతం పొన్న మాత్రమే విధించడం వలన భారతదేశ ప్రజలపై లక్షల కోట్ల రూపాయలు భారం పడుతుందని దీని వలన వార్షిక వాణిజ్య లోటు పెరుగుతుందని అమెరికా భారత్ ఒప్పందాలను వ్యతిరేకించాలని కోరారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు సిరికొండ రామారావు గంటల ముత్యాలరావు జిల్లా నాయకులు కట్టం వీరాస్వామి పాల్గొన్నారు.

# శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా సప్త ప్రదక్షిణాలు

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు



పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం సాయంత్రం ఐదు గంటల 30 ని లకు ఏడు మారేడు దళములతో ఏడు సప్త ప్రదక్షిణాలలో పాల్గొన్న భక్తుల సంఖ్య సుమారు 250 మంది శ్రీ స్వామివారిని దర్శించి భక్తిశ్రద్ధలతో పూజించినారు. తదుపరి ఏడు గంటలకు శ్రీ స్వామివారి దూబ సేవ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు శ్రీ స్వామివారి పంచ హారతులు సేవ జరిగింది . ఈ కార్యక్రమం లో కార్య నిర్వహణనాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు. పై కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మీసాలు రామచంద్రరావు మరియు ధర్మకర్తలు పాల్గొన్నారు.

# అంధకారంలో వలస గిరిజనుల జీవితాలు




ప్రజా భూమి ప్రతినిధి- కుకునూరు

ఆదివాసీలో బ్రతుకులు ఎక్కడ ఉన్నా మారడం లేదని ఓవైపు అన్నలు పోరాటం మరో వైపు పోలీసుల కవాతులతో అన్యం పుణ్యం ఎరగని ఆదివాసీలు నలిగిపోతున్నారని కరవమంటే కప్పక్ కోపం వదలమంటే పాము కోసం అన్న చందంగా గిరిజన జీవితం మారిందని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనిజ పేర్కొన్నారు .గిన్నెల గూడెం గుంపులో శాఖ కార్యదర్శి ఎక్కువ సోమరాజు అధ్యక్షతన సోమవారం జనరల్ బాడీ సమావేశం జరిగింది జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పాల్గొని మాట్లాడారు చతిస్గడ్ ఒరిస్సా రాష్ట్రాల్లో ఉపాధి కరువై పొట్టకూటికోసం కుక్కునూరు వేలేర్పాడు మండలాలకు 30 ఏళ్ల క్రితం వలస వచ్చిన ఆదివాసీలకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. నేటి హైటెక్ యుగం ఎంతో అభివృద్ధి చెంది కొత్త పుంతలు తొక్కుతున్న వలస ఆదివాసి ల జీవితాలు మాత్రం అంధకారంలో మగ్గుతున్నాయని అన్నారు సౌకర్యం లేక ఆడబిడ్డలు నాన్న అవస్థలు పడుతున్నారని గ్రామాలకు కాలుబాటులే శరణ్యం అని తెలిపారు అంగన్వాడి కేంద్రాలు లేక పిల్లల పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని విద్య కూడా అందక వారి బౌతవృత పై అంధకారం నెలకొందని వారు పేర్కొన్నారు. వచ్చే ప్రత్యేక నిధులు సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వెనకబడిన ప్రాంతాలను ప్రభుత్వాలు గుర్తించి రోడ్లో తాగు నీరు వైద్యం విద్య అందించాలని డిమాండ్ చేశారు కాగా వలస ఆదివాసులకు కుల ధ్రువీకరణ పత్రాలు లేక విద్యావంతులు ఉద్యోగాలు కోల్పోతున్నారని అన్నారు ప్రభుత్వం ఆలోచించి కుక్కునూరు మండలాల్లో ఉంటున్న ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని లేని యెడల సిపిఐ పోరాటం ఉధృతం చేస్తుందని వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సిపిఐ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాగ జిన్నెల గూడెం గుంపులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎకో భీమమ్మ ,మడకం ఇరమీ, మడకం జోగయ్య కుటుంబాలను పరామర్శించారు మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు .రోడ్డు ప్రమాదానికి గురై బాధపడుతున్న పార్టీ కార్యకర్త కోడూరు భీమయ్యను పరామర్శించి మెరుగైన వైద్యం ఏర్పాటుకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల కార్యదర్శి కొన్ని లక్ష్మయ్య ఏలూరు జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు వరక శ్యామల జిల్లా సమితి సభ్యులు ఎం వెంకటాచారి సహాయ కార్యదర్శి కే బాబురావు గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం ధారయ్య గిరిజన సంఘ నాయకులు పాపారావు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభూమి

జనరల్ 14

మంగళవారం 10, ఫిబ్రవరి 2026


## ఎర్రవరం లో మహిళలకు ఉచిత ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసిన ఎంపీపీ గొల్లపల్లి



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాలు మేరకు ఈ రోజు ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 పథకం ద్వారా మహిళమణులకు ఉచితంగా ఎల్ పి జి గ్యాస్ కనెక్షన్లు ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి చేతులు మీదుగా ఇవ్వడం జరిగింది.ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి మాట్లాడుతూ మహిళలకు కట్టెలు పొయ్యి నుండి విముక్తి కలిగించి, మహిళలు ఆరోగ్యము కాపాడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని చెప్పడం జరిగింది.అలాగే పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్ బస్సా ప్రసాద్ మైరాల కనకారావు గంగిరెడ్ల మణికంఠ ఆకుల నాని బండారు సూరిబాబు , సెక్రటరీ గోవిందు, స్వర్ణ పంచాయతీ సిబ్బంది, భారత్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, మహిళామణులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్‌తోనే ప్రాణ రక్షణ ఎస్సై క్రాంతి కుమార్ హెచ్చరిక

### -జీలుగుమిల్లిలో హెల్మెట్లపై స్పెషల్ డ్రైవ్



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఎస్సై క్రాంతి కుమార్ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లపై అవగాహన కల్పించారు.ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు.హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడే ప్రధాన రక్షణ కవచమని ఎస్సై స్పష్టం చేశారు.మండలంలో ద్విచక్ర వాహన ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.సుమారు 50 మంది వాహనదారులకు అక్కడికక్కడే హెల్మెట్లు కొనుగోలు చేయించి ధరింపజేశారు.హెల్మెట్ లేకుండా రోడ్డుపైకి రావద్దని వాహనదారులను హెచ్చరించారు.రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ఆయన తెలిపారు.ప్రతిరోజూ హెల్మెట్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఎస్సై వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైలారులకు పూజా మందిరం బహుకరణ



ప్రజా భూమి ప్రతినిధి-తాళ్లపూడి

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత చరిత్రని ఇంటింటా, ఊరూరా తిరిగి ఆర్య వైశ్య కుటుంబాల వారి కి ప్రచారం చేసే కార్యక్రమాన్ని ఆర్య వైశ్యులలో మైలారులు అనే వర్గం నిర్వహిస్తుంటారు. వారి వెంట వాసవి మాత విగ్రహం కలిగిన పూజా మందిరాన్ని కూడా తెచ్చుకుంటారు. ఏటా మాదిరిగానే తాళ్లపూడి వచ్చిన మైలారులు పూజా మందిరం కొత్తగా చేయించుకోవాలన్న ఆలోచన చేయగా తాళ్లపూడి పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు యాండపల్లి శేఖర్ వాసవి మాత పూజా మందిరాన్ని కొత్తగా తయారుచేయించి బహుకరించారు.

## ఉత్తమ పనితీరుకు ఎంపీడీవోకు ప్రశంసాపత్రం



ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

పంచాయత్ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి కార్యకలాపాలపై, పంచాయతీ కమీషనర్, (పిఆర్ అండ్ ఆర్డి) ద్వారా విశాఖపట్నంలో అల్లూరి సీతారామ రాజు ఒ పోలవరం జిల్లాలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏజెన్సీ ప్రాంతంలో ఉత్తమ పనితీరు కనబరిచిన జాబితాలో విఆర్ పురం ఎంపీడీవో ఇమ్మానియేల్ కు పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందించారు. ఈ మేరకు ఎంపీడీవో ఇమ్మానియేల్ ను టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, టీడీపీ రంపచోడవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దు తదితరులు సోమవారం శాలువాకప్పి, పూలమొక్కను అందించి ప్రశంసించారు. పంచాయతీరాజ్ కమిషనర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం ను ఎంపీడీవో అందుకోవటం చాలా సంతోషంగా ఉందని, పలువురు మండల అధికారులు, మండల కూటమి నాయకులు సిపిఎం, వైసీపీ, సీపీఐ పార్టీల నాయకులు ఆయనను అభినందించారు. ఇదేవిధంగా ముందు ముందు ఏజెన్సీ ప్రాంతంలోనీ ప్రజలకు ఆయన ఉత్తమ సేవలను అందించి ఉన్నత అధికారుల చేతుల మీదుగా మరిన్ని ప్రశంసాపత్రాలు అందుకోవాలని కోరారు.

## మా ఊరి తంగేడు పూలులో కామవరపుకోట చరిత్ర నిక్షిప్తం

### రచయిత్రి అనూరాధ







ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట

కామవరపుకోట చరిత్రను తెలియజేస్తూ రాసిన మా ఊరి తంగేడు పూలు పుస్తకం ఖ్యాతిని తెచ్చి పెట్టిందని ప్రముఖ రచయిత్రి కొంకేపూడి అనురాధ సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో మా ఊరి తంగేడు పూలు రచనకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డును సాధించటం గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు. తాను రచించిన రచన ద్వారా గుర్తింపురావడం తాను పుట్టిన ఊరు చరిత్ర రాసేందుకు సహకరించిన గ్రామస్తులకు, ప్రోత్సహించిన తన భర్త ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. విజయనగరంలో రచయిత్రి అనూరాధ ఇంటి వద్ద కామవరపుకోటకు చెందిన సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ చైర్మన్ వీరమల్ల మధు కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంపుటిని అందజేశారు. అనురాధ మా ఊరి తంగేడు పూలు పుస్తక రచనతో పాటు పండగ పాటలు వేడుక పాటలు, పెళ్లి పాటలు, మహతి వచన కవితా సంపుటి, నిత్యమల్లె కథాసంపుటి, కావిలిపాటి జయలక్ష్మి మోనోగ్రఫీ, శాకాంబరీ ప్రసాద వంటలు, సన్నాన పత్రాలు వంటి పలు పుస్తకాలు రచించినట్లు తెలిపారు. ఈ రచనల లో మహతి రచనకు గ్రంథాలయాల అనుమతి లభించటం, మహతి పుస్తకాన్ని పోరంకి నాగరాజు, నిత్యమల్లె పుస్తకాన్ని ఇనుగంటి జానకి హిందీలోకి అనువదించటం ఆత్మ తృప్తిని కలిగించిందన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు మన విలువలు సంస్కార విద్య, నామ రామాయణం గోష్టి గానం, శతాధిక విద్యార్థులతో గళార్చన కార్యక్రమాన్ని సైతం చేయటంతో పాటు విశాఖపట్నం రేడియో ద్వారా తన ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాంప్రదాయ వాణి వినిపించడం జరుగుతుందన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా, రచనల ద్వారా చైతన్య పరచటం తన ధ్యేయమని అనురాధ మనసులో మాట చెప్పారు.

## పెద్ద శంకర్ల పూడి లో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం, పెద శంకర్లపూడి గ్రామంలో 66 లక్షల రూపాయల ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమరాది వెంకటరావు, వరుపుల రామకృష్ణ, ఇళ్ళ అప్పారావు, మంతిన శ్రీను, తటవర్తి సుబ్బారావు, జువ్విన తిరుపతి రావు, దలే నవీన్, దలే సత్యానందం, దలే పెదకాపు తదితరులు పాల్గొన్నారు.

## కామయ్యపాలెంలో సందడి చేసిన లేగ దూడల అందాల పోటీలు

### పాడి పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

కామయ్యపాలెంలో సోమవారం పశుసంవర్ధక శాఖ మరియు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లేగ దూడల అందాల పోటీలు మరియు ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా డాక్టర్ సాయిబుచ్చారు నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించేలా జరిగిన ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.దూడల అందాల పోటీల్లో మొత్తం 35 దూడలు పాల్గొనగా, అందులో 6 దేశవాలి దూడలు, 24 పేయ్య దూడలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచినాయి ఉత్తమ జాతి పశువుల పెంపకానికి ప్రోత్సాహం ఇవ్వడం మరియు రైతుల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని జీలుగుమిల్లి పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సాయి బుచ్చా రావు తెలిపారు. ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరానికి సుమారు 150 పశువులను రైతులు తీసుకువచ్చి వైద్య సేవలు పొందారు. పశువుల ఆరోగ్య పరీక్షలు, వ్యాధి నివారణ సూచనలు, అవసరమైన చికిత్సలు అందించడంతో పాటు శాస్త్రీయ పశుపోషణపై నిపుణులు రైతులకు మార్గదర్శనం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండారు అనిల్ కుమార్ , పానుగంటి శ్రీనివాస్, మండపాటి సూర్యచంద్రరావు హాజరయ్యారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ డి.ఎం. నాయక్ , జీలుగుమిల్లి పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సాయి బుచ్చా రావు , మండల ఇన్‌చార్జి పశువైద్యాధికారి డా. శ్రీపాద సాయిరాం, వి సత్యనారాయణ, వి వో రత్న కుమార్ ఎల్.ఎస్.ఏలు కె. రాజు, ఎన్. రాజు, పశువైద్య సహాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దూడల పోటీల ఫలితాల్లో కొత్తపల్లి వెంకన్న బాబు దూడ మొదటి బహుమతి సాధించగా, షేక్ మీరావలి దూడ రెండవ బహుమతి, బండారు మంగరాజు దూడ మూడవ బహుమతి అందుకుంది. పుంగనూరు జాతి పశువులను ఆదర్శంగా పెంచుతున్న నేరం ధర్మ సత్యనారాయణ కి ప్రత్యేక బహుమతి ప్రదానం చేశారు.

ముఖ్య అతిథులు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ తరహా కార్యక్రమాలు పశుసంపద అభివృద్ధికి దోహదపడటమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు తెలిపారు.

## వైకాపా విజయానికి కలిసి కృషి చేద్దాం: తోట రామకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ప్రతి సచివాలయంకి వైకాపా చెందిన నాయకులతో పార్టీ కోసం పనిచేసే వారి కి క్రింది స్థాయి నుండి అందరికి అవకాశం కల్పించే విధంగా ఒక గ్రామ కమిటీ ఏర్పాటు చేయాలన్న పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వైకాపా నాయకులు తోట రామకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు పెద్దేవం గ్రామ కమిటీ సమావేశాన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకటరావు ఆధ్వర్యంలో రైతు, యువజన, మహిళా, సోషల్ మీడియా, ఎస్సీ, బీసీ అనుబంధ విభాగ కమిటీలు వేసుకుని అందరూ కలిసి పార్టీ విజయానికి కృషి చెయ్యాలన్నారు. ప్రతి కార్యకర్తకు జగనన్న చేతుల మీదగా ఐడి కార్డ్ ఇవ్వడం జరుగుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల కోసం అందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. రేపు రానున్నది కార్యకర్తల ప్రభుత్వమని, మరల మరోక్కసారి రాష్ట్ర ముఖ్య మంత్రి గా జగన్మోహన్ రెడ్డి ని గెలిపించు కోవాలని తోట కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి నాగేశ్వరరావు, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## 4 అడుగుల సొరకాయలు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

సేంద్రియ కూరగాయలు, ఆకు కూరలు తినడం వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుందని దున్న అబ్బులు తెలిపారు. కొవ్వూరు మండలంలో పసివేదల గ్రామంలో దున్న అబ్బులు తన పెరటిలో ఈ సంవత్సరం సొర కాయ పంట వేశారు. ఆ పెరటిలో సొరకాయలు సుమారు 4 అడుగులు పైనే ఉన్నాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన కూరగాయలు తినడం వల్ల అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చును తెలిపారు. తన పెరట్లో కాసిన సొరకాయలు ఈ సంవత్సరం చాలా ఎక్కువగా కాసాయని పేర్కొన్నారు. తన పెరట్లో కాసిన సొరకాయలను చూసి ప్రజలు అబ్బురుపరుస్తూ ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజల్లో బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనను పెంపొందించడమే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం ప్రధాన లక్ష్యం

### కలెక్టర్ కీర్తి చేకూరి



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్.బి.ఐ ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా, ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియచేశారు. కలెక్టరేట్ లో ఆర్ బి ఐ ద్వారా రూపొందించిన పోస్టర్లను ఎస్పీ, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి కలెక్టర్ కీర్తి చేకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ , ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలంటే ఆర్థిక అక్షరాస్యత ఎంతో కీలకమన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలలో జాగ్రత్తలు, పొదుపు అలవాట్లు అలవర్చు కోవడంతో పాటు ఆర్థిక మోసాల నుంచి రక్షణపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా రూపొందించిన అవగాహన వారోత్సవం సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు, డిజిటల్ లావాదేవీల భద్రత వంటి అంశాలపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని వివరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిశోర్, ఆర్ఎంసీ కమిషనర్ రాహుల్ మీనా, డీఆర్ఓ టి.సీతారాం మూర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్న విద్యార్థులకు వీసీ అభినందనలు



ప్రజా భూమి ప్రతినిధి-రాజానగరం

దేశ రాజధానిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కవాతు చేసి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ వంటి ప్రముఖుల మన్ననలు పొందిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులు ఎం. హరిప్రియ, కె.వినయ్ లను వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అభినందించారు. సోమవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీలో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ ని కలిసిన విద్యార్థులు గణతంత్ర దినోత్సవ వేడుకల విశేషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు హరిప్రియ, వినయ్ లను వీసీ శాలువాతో సన్మానించి అభినందించి వివరాలు తెలియజేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. విభాగం తరపున విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలైన రాజమహేంద్రవరం ఆదిత్య డిగ్రీ కాలేజ్ నుండి ఎం హరిప్రియ, రావులపాలెం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నుండి కె వినయ్ లు రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ కు ఎంపికై చక్కని ప్రతిభ కనపరిచారని అన్నారు. తొలి దశలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ప్రీ రిపబ్లిక్ డే క్యాంపు సెలక్షన్స్ నిర్వహించి దాని లో ప్రతిభావంతులైన ఆరుగురు విద్యార్థులను గుజరాత్ లోని హేమచంద్రచార్య యూనివర్సిటీలో పది రోజుల ప్రీ రిపబ్లిక్ డే క్యాంపుకు ఎంపిక చేశారని చెప్పారు. గుజరాత్ క్యాంపులో ప్రతిభ కనబరచిన హరిప్రియ, వినయ్ లు న్యూఢిల్లీలో నెలరోజుల రిపబ్లిక్ రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపులో పాల్గొన్నారని చెప్పారు. వివిధ దశలలో జరిగిన క్యాంప్ లలో ప్రతిభ కనపరచడంతో పాటు జనవరి 26న న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో చక్కని కవాతు చేశారని చెప్పారు. దేశ రాజధానిలో, దేశ ప్రముఖుల మధ్య ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఖ్యాతిని పెంచారని, వారి ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే ఎక్కువ ఎన్.ఎస్.ఎస్. యూనిట్లుతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం సేవా దృక్పథంతో పని చేస్తుందని గుర్తు చేశారు. విద్యార్థులంతా ఇటువంటి వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఎన్.ఎస్.ఎస్. సేవా మరియు గౌరవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.పి.వెంకటేశ్వరరావు, డీన్ ఎగ్జామినేషన్స్ ఆచార్య డి. కళ్యాణి విద్యార్థులను అభినందించారు.